Registered No. 1118

విడివత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 22-1-41 బుధవారము MADRAS, WEDNESDAY JANUARY 22, 1941 { No. 286

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

మద్రాసు పీపిల్సుపార్కు, జు ఆలాజికల్ గార్డెన్సు నందు ది 1941 సం॥ ఫిబ్రవరి 1 వ తేదీనుంచి 12 మాసములవరకు ఫీజులు పెట్టుటకుగాను, మద్రాసు కార్పొరేషన్ కమీషనరుచే రిప్పన్ భవనంలో 30-1-1941 వ. తేదీన సాయంత్రం 2 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. వరతులు ఇతర వివరములు, మద్రాసు కార్పొరేషన్ హెల్తు ఆఫీసరు వద్దనుంచి గాని లేక జూ ఆలాజికల్ గార్డెన్సు సూపరింటెండెంటు వద్దనుంచిగాని తెలిసికొనవచ్చును.

రిప్పన్ భవనములు
మద్రాసు, 21-1-41 } ఓ. పుల్లారెడ్డి, కమీషనర్.

ట్రేడు మార్కు

ప్రస్తుతము బ్రిటిష్ ఇండియాలో వుపయోగములో యున్న ట్రేడు మార్కులన్నిటికిని వెంటనే పేటెంట్ చేయవలసినదిగా క్రొత్తగా 1940 వ సం॥ ట్రేడుమార్కుల చట్టము వ్రాయబడినది. లోగడ యేచట్టము ప్రకారము రిజిష్టరు చేసిన ట్రేడు మార్కులయినను చెల్లవు. ట్రేడు మార్కులన్నియు క్రొత్త ఆక్టుప్రకారం తిరిగి రిజిష్టరుచేసికొనవలయును

ట్రేడ్ మార్కుల డిపాజిట్‌కు 1941 సం॥ మార్చి 31 ఆఖరు తేదీగా నిర్ణయింపబడినది. యీక్రింది చిరునామాకు వ్రాసిన వివరములు ఉచితముగా తెలుపబడును.

The Globe Trading Company,
Patent and Trade Marks Agents
Bezwada.

అత్యద్భుతమైన 2 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
17-1-41 శుక్రవారం మొదల్లు

ఫేమస్ ఫిల్ము వారి క్రొత్త తెలుగు టాకీ

ధర్మపత్ని
DHARMA PATNI
(IN TELUGU)

మిస్ శాంతకుమారి, రాజు, భానుమతి, మిస్టర్ హనుమంతరావు, కుటుంబరావు, వగైరా.

గులాబీ
కోల్డ్ క్రీం

ముఖవర్చస్సు, అందము హెచ్చించుటకు సాధనమైనది.

ట్యూబులలోకూడా దొరకును.

BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY
మద్రాసు ఏజంట్లు:—
యస్. దేశాయి గౌండర్ & కో,
41 బందరువీధి.

చాహా అండ్ కో, పి. టి. మద్రాసు.

1941 సం॥ క్యాలెండరు – ఉచితము

శాండల్, వేప్, రోజ్ ఒక్కొక్క సబ్బుబిళ్ల కలిగిన
కేరళ కాంబినేషన్ సోపుల ప్యాకెట్ కొనువారికి
శ్రేష్ఠమయిన రవివర్మ
"మోహిని" చిత్రము కలిగిన 1941 సం॥ క్యాలండరు
ఉచితముగా ఇవ్వబడును.
మీ దగ్గరవర్తకులను అడిగి తీసికొనుడు. ఈ ఆఫరు కొద్దిదినములవరకు మాత్రమే.
KERALA SOAP INSTITUTE, CALICUT.

ఆర్. సి. ఏ. మెషిన్ అమ్మకము

బాగా పనిచేయుచున్న ఒక ఆర్. సి. ఏ. (ప్లాండర్డు) టాకీ మెషిన్ పూర్తి పరికరములతో అమ్మకమునకు సిద్ధముగా నున్నది. వివరములు దిగువ అడ్రెసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

పో. బా. 212, మద్రాసు.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ది బాంబే మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు

గత 69 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

1939 అత్యధిక అభివృద్ధిగాంచిన మరొక సంవత్సరం
ఉద్దేశించిన వ్యాపారము రు. 2,58,25,000
చెల్లించిన వ్యాపారము రు. 2,07,15,000

హెడ్ ఆఫీసు:
బాంబేమ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈ దిగువ అడ్రెసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
11, లింగి శెట్టి వీధి, మదరాసు.

రూ. 1/8 కు 4 గడియారములు 2975 ఫాన్సీబహుమతులు



మా మనోహరమగు ఒట్టోరోజు డబ్బీలు 8 గాని. లేక 8 తామరమిందు డబ్బీలను గాని రూ 1/8 ఖరీదుకలవి ఒకేతడవకొనువారికి ఉచితముగా రెండు డమ్మీ రైల్వేటైము టేబుగడియారములు, బెల్టుతో ఒకబంగారపుగిల్టు డమ్మీ చేతిగడియారము, ఒక గిలెట్టు సేఫ్టీ రేజరు, ఒక షేవింగుబ్రష్టు, ఒక షేవింగుసబ్బు, ఒక ప్యాకెట్టుపౌడరు, ఒకదువ్వెన, ఒక అద్దము, ఒక సెట్టు రోల్డుగోల్డుగుండీలు, ఒక చేతిరుమాలు, 14 క్యారట్ల పాళీగల ఒక ఫౌంటెన్ కలము, ఒక రోల్డుగోల్డురింగు, 555 అడుగులు కొంతినిచ్చు ఒక టార్చిలైటుగాని. లేక శ్రేష్ఠమయిన 5 సం॥ గ్యారంటీగల జర్మన్ బి సైంపీసు ఇవ్వబడును. తపాలా ప్యాకింగు ఖర్చులకు అణాలు 10/- అధికము.

THE NATIONAL WATCH CO., Post Box No.12210, Calcutta (A.P.)

ఆంధ్రపత్రిక బెజవాడ

ROYAL INDIAN NAVY
రాయల్ ఇండియన్ నేవీ

రాయల్ ఇండియన్ నేవీయొక్క నావికులు మరియు స్టోకరు బ్రాంచీలలో ఖాళీలు కలవు. దరఖాస్తులు బ్రిటిషుపౌరులు మాత్రమే పంపవలయును.

యోగ్యతలు.

వయస్సు 17½ సం॥ నుండి 24 సం॥ లకు మధ్య నుండవలెను.

విద్యార్హతలు దరఖాస్తుదారులు, పర్సంటేజస్, యావరేజస్ మరియు ఏరియాలు మొదలైన స్వల్పప్రశ్నలకు జవాబులూ వ్రాయుటయేకాక, ఇంగ్లీషు, చదువుటకు మాట్లాడుటకు లేక ఉర్దూలోగాని రోమన్ అక్షరములలోగాని వ్రాసిన హిందూస్తాని చదువుటకు వ్రాయుటకు తెలిసియుండవలెను.

చేరుట ఎన్‌రోల్‌మెంటు కాలపరిమితి 10 సంవత్సరములు, అయిదు సంవత్సరములు లేక ఇంకొ తక్కువకాలము యాక్టివ్ సర్వీసులోను, మిగతాకాలము రాయల్ ఇండియన్ ఫ్లీట్ రిజర్వులోను పనిచేయవలయును. ఈకాలము పూర్తిఅయిన తదనంతరము, అన్నివిధముల వచ్చినచోను, ఖాళీలు వున్నచోను ఎన్‌రోల్‌మెంటు కాలపరిమితి ఎక్కువ చేయబడును.

తీసివేయుట వారిపర్విసు అవసరములేకపోయిన ఎప్పుడైనను ఉద్యోగమునుండి వాలించుకొనబడుదురు.

జీతము నియమములప్రకారము అభ్యర్థులు తగియున్న నెలకు రూ. 20/- మొదలు రూ. 85/- వరకు జీతమివ్వబడుదురు. ఇతర ప్రదేశములకు వెళ్లుట, బత్తా, యెక్‌స్ట్రా డ్యూటీపే, మెస్సింగు అలవెన్సు వగైరా ప్రత్యేక సందర్భములందు కేటింగులకు వారంటు ఆఫీసరులకు అధికముగా నెల 1-కి రు 2/- లు మొదలు రు 40/- ల వరకు యివ్వబడును. ఎన్నుకొనబడినవారు వారంటు రాంకువరకు ప్రమోషను పొందుటకు అవకాశములకలదు. నెలకు రు 130/-లు మొదలు రు 270/-లు వరకు జీతము యివ్వబడును. దీనికితోడు, కొన్నిశాఖలలో ప్రత్యేకముగా ఉత్తీర్ణులైనచో నావికులకు నెల 1-కి రు 14/-ల వంతునయినను, స్టోకరులకు రు 4/-ల వంతునయినను నాన్-సబ్‌స్టాంటివు పేయివ్వబడును.

బత్తెములు ధారాళమైన మాంసాహారము ఇవ్వబడును.

దుస్తులు మొదటి ఇచ్చిన యూనిఫారం దుస్తులు, ఉచితము. పైగా వాడుకునేందుకు దుస్తులకు మూడుమాసములకు రూ 10/- ఇవ్వబడును

శెలవు రెండు సం॥ ముల తదనంతరము మామూలు పరిస్థితులలో శెలవిచ్చుటకు వీలుగానుండిన సంవత్సరమునకు ఒకతూరి రానుపోను ఖర్చులతో 60 రోజులు శెలవు యివ్వబడును.

దరఖాస్తులు (1) స్థానికము
స్వయముగా తమ దరఖాస్తులను ప్రతివారం మంగళవారము శుక్రవారము రోజున మెయిన్‌గేటు ఆఫ్ హెచ్. యం. ఐ. డాక్‌యార్డువద్ద ఉదయం 9 గం॥ నుండి 9-30 గం॥ లమధ్య యివ్వవలెను.
(2) దూరదేశీయులు
దరఖాస్తులో వారి వయసు మరియు విద్యార్హతలను వ్రాసి కమాండింగు ఆఫీసరు, డిపో, హెచ్. యం. ఐ. డాక్‌యార్డు, బొంబాయి, అను చిరునామాకు దరఖాస్తులు పంపవలయును కవరుమీద "రెక్రూట్" అని వ్రాయవలెను.

రొక్కము బహుమతి
రు. 1,550

సిద్ధ వశీకరణ యంత్రము

ప్రేమించిన స్త్రీగాని, పురుషుడుగాని మీపట్ల ఎంత నిర్దక్షిణ్యభావముతో నుండినను ఈ యంత్రమును ధరించినమనస్సూర్తిగా ప్రేమించును. ఖరీదు బంగారము కేసు రు. 6-8-0 వెండిది రు. 2-12-0, రాగిది రు. 1-15-0. (రు 5/-లకు 3)

లక్ష్మీయంత్రము. ధనము కావలసినవారు దీనిని ధరించవచ్చును. గ్రహదోషములను తొలగించి అదృష్టము చేకూర్చును. వ్యాపారమున లాభము, లాటరీలో గెలుపు, శత్రువులకపజయము, దావాలలోను, పరీక్షలలోను విజయము కలిగించును. ఉద్యోగము ఏర్పాటునను. సంతానము కోరువారు మగవా రొకటి, ఆడవా రొకటి ధరింపవలెను.

ఖరీదు రాగికేసు. రు 1-15-0, (మూడు రు. 5) వెండిది రు. 2-12-0, గోల్డ్ కేసు రు. 6-8-0, ప్రతిదానికి పోస్టేజి అదనము. రెండు ఒకేసారి కొనిన పోస్టేజి ఉచితము. గమనింపు:— (1) గుణములేదని బుజువు చేయువారికి రు. 1550 బహుమతి. గుణములేకుండిన డబ్బువాపసు (2) ఈ యంత్రములను ధరించుటకు ఎట్టికంఠము అవసరములేదు. ఎట్టి కఠినవియమములు లేవు.

SHREE SWAMI SATNARAYAN JEOTISH ASHRAM,
(A. P.) HOSHIARPUR N. W. R.

ఆంధ్రవాఙ్మయసూచిక

1927 - వ సంవత్సరము వరకును ముద్రితములై నట్టియు, అముద్రితములై వివిధభాండాగారములందున్నట్టియు ఆంధ్రగ్రంథముల పట్టిక. వెల 1-0-0

ఆంధ్ర గ్రంథమాల, 7, తంబుశెట్టి వీధి, జ. టి. మదరాసు.

ఆంధ్ర దినపత్రిక మదా ... రు. 12-0-0 ... రు. 24-0-0
ఆంధ్ర వారపత్రిక సం॥ చందా రూ. 4-0-0
సంవత్సరమునకు తక్కువచందారు పంపబడదు.
ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

అమ్మకానికి పుస్తకములు

శతకమంజరి ప్రాచీన తెలుగు శతకములు వెల రూ. 1-0-0. భక్తిసంపుట ప్రాచీనశతకముల క్రోడీకరణము.

కవిపురాణము పాలకురికి సోమనాథ కవి రచించిన ద్విపదకావ్యము. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు రచించిన చక్కని, విపులమయిన పీఠికతో సహితము. వెల 2-8-0.

భగవద్గీత సంస్కృతము వెల రూ 6-0-0 శంకరభాష్యమును, దానికీకృతిశేషలను చెల్లంకొండ రామారావుగారి చేవ్రాయబడిన భాష్యార్థ ప్రకాశమును విపుల సంస్కృత వ్యాఖ్యానమును గలవు. నాలుగు సంపుటములు.

తంజాపురాంధ్రనాయకరాజచరిత్ర పురుగంటి సీతారామయ్యగారు రచించినది. తంజావూరును పరిపాలించిన ఆంధ్రనాయకరాజుల చరిత్రోదంతములు సవిస్తరముగా వివరింపబడియున్నవి. అనేక చిత్రపటములతో సంకలితమై యున్నది. వెల 1-0-0.

జీర్ణవిజయనగరచరిత్ర కుందూరు ఈశ్వరదత్తుగారు రచించినది. కృష్ణదేవరాయ రాజధానియైన హంపీ విజయనగరము యొక్క ప్రాచీన వైభవమును కన్నులకు కట్టినట్లు వివరించుచున్న చారిత్రగ్రంథము. అనేక చిత్రములతో సంకలితమైనది. వెల 1-0-0.

అలియరామభూపాలుడు టి. శివశంకరముగారు రచించినది విజయనగరపు రాజగు అళియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0

ఆత్మకథ గ్రంథకర్త: మహాత్మాగాంధీ వెల రూ 1-12-0 నేటి కాలమునకు యుగపురుషుడుగా పరిగణింపబడుచున్న గాంధీమహాత్ముని యొక్క సమగ్రమైన జీవితచరిత్రిది. శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు దీనినిసరళమై మృదుమధురమైనశైలిలో ఆంధ్రీకరించి యున్నారు రెండు సంపుటములు.

చెలియలికట్ట (గ్రంథకర్త: విశ్వనాథసత్యనారాయణ) వెల రూ 0-8-0 ఇది యొక సాంఘికనవల. స్త్రీ విద్య, స్త్రీ స్వాతంత్ర్యము మొదలైన మహిళాసమస్యలు దీనిలో చర్చింపబడియున్నవి. మనోహరమైన కథ రచనయందును, పాత్రపోషణయందును క్రొత్త పోకడలు గలిగి ఈ నవల చదువుటకు ఇంపుగా నుండును.

భీష్ముడు గ్రంథకర్త: పొణకా పిచిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒక నాటకము. నాటకకథా ధురంధరుడైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాండు' అను మూలగ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికి మాతృక. కాలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

జీవనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ 1-0-0 ఇది నూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రసవంతమైన రచన.

ఆంధ్రగ్రంథమాల
7, తంబుశెట్టివీధి, మద్రాసు

అంచనాలు

"ఆరో" కంపెనీ వారి క్రొత్త రకపు విడుదల సేనాలు.

గాజు మూసిరి అంతర్భాగము కనిపించే, బేరల్ (గొట్టము) కలవి.

14 కారెట్ బంగారపు పాళీలు, గిల్టు క్లిప్పులు కలవి.

జేబుకు సరిబడే "రెగ్యులర్" సేనా

వెల రూ. 5/8

వివిధరంగులు

తడంత తానే సిరా నింపుకునేవి.

మైమాదిరిగానే యిటుంచి అటు కనుపడే బేరల్ కలవి.

రూ. 7/8
(ఫ్రీ డెలివరీ)



వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహారోగములకుమంచిది
తు 1 కి రూ 30
ఆర్యరసాయనశాల, ముక్త్యాల

కాశ్మీర్
సీసా 1 కి రు 1-4-0
దద్దు, ఆయాసము, మొదలగు పర్వ శ్లేష్మ వ్యాధులకు, అన్నివ్యాధులకు, ఏకాలములకు ఉపయోగించి, ఏవిధమైన మార్పును పొందక ప్రతి మోతాదును సంతుష్టిని కనపరచి పని చేయు ఒక "కాశ్మీర్" ఒక టేయని, అనుభవజ్ఞులందరూ ఏకకంఠముగా శిఫారసుచేస్తున్న దివ్యౌషధము.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

ఉబ్బసమునకు మందు
10 సం॥ ప్రఖ్యాతి చెందిన హిమాలయ పర్వతములయందలి శ్రీబాబా 11 తేదీ (పౌర్ణమి) కమోతాదు ఉబ్బసమునకు మరణమొందిన ఆ గ్లమున పాటుపడు వారుకుడు.
SIDH BABA SEWA ASHRAM, Chitrakot, U.P.

కుష్టు, బొల్లి వగైరా
మీపామాచ్చులు, పెగ, సవాయి వ్యాధులకు శీఘ్రంగా చికిత్స. క్యాటలాగు ఉచితము.
ఎ. వి. రెడ్డి ప్రొపయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

శకలోగమునకు విజయము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శకలోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును, సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి ప్రత్యేకం.
సుపానమునకు చందిని తైలం సీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజ ఫార్మసీ, నెల్లూరుజిల్లా.
నెం. (3)

మూలవ్యాధి
ఒక యోగిపుంగవుని కొనగోరు

ఆరోగ్యసదన, దుర్గాదేవివీధి,
బొంబాయి 4

ఆంధ్రదేశ వార్తలు

సామర్లకోట

జనవరి 19:—సామర్లకోట శ్రీ వాణీ నాట్యమండలి వారు 18-1-41 తేదీ రాత్రి కోలంక జమీందారువారి అధ్యక్షతన క్రింద "ఆంధ్రశ్రీ" లేక "బ్రహ్మనాయన" అను పలనాటివీర చరితమునకు సంబంధించిన నాటకమును మనోహరముగ ప్రదర్శించిరి. (స్వ. వి.)

ధర్మవరము

జనవరి 20:—మొన్న రాత్రి యీయూర వైశ్యసంఘ సమావేశము జరిగినది. గుంటూరునుండి వచ్చిన యార్య వైశ్య సంఘ ప్రచారకులు ఐకమత్యమునుగూర్చి వివరించి చాలమందిని సభ్యులుగా జేర్చిరి. ఈసందర్భమున స్వకులపౌరోహిత్యమును గూర్చి కూడ చర్చ జరిగినది. (స్వ. వి.)

చెరుకుపల్లి

జనవరి 19:— రేపల్లె తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగారు సత్యాగ్రహముచేసి జైలుకు వెళ్లినందున వారితరపున రేపల్లె తాలూకా కాంగ్రెసు వ్యవహారములు జరుపుటకు ఆఫీసు మానేజరుగా శ్రీయుత మర్రిపాటి లక్ష్మీనారాయణగారినియేర్పాటు చేసిరి. (స్వ. వి)

బారువ

జనవరి 19:—బారువపేట ఎస్టేటు ముల్కుదారులగు శ్రీ జగన్నాథ సాడి ఖడంగగారి షష్టిపూర్తి ఈనెల 14, 15, 16 తేదులయందు గొప్ప వైభవముతో జరుపబడెను. బీదలకు అన్నదానము వస్త్రదానము గావింపబడెను. శ్రీ ఖడంగగారు రచించిన రామకోటి పుస్తకములు మహా వైభవముతో ఊరేగింపు చేయబడెను. (ఒ. వి.)

గుంటూరు

గుంటూరు, జనవరి 21:—

నిన్నసాయంత్రం గుంటూరుపట్టణ అచ్చుపనివాండ్రు జి. వి. రామానుజులుగారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రిందివారిని కార్యవర్గమునకు ఎన్నుకొనిరి. పి. వెంకటప్పయ్య అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి యం. సుబ్బారావు, సహాయకార్యదర్శులు డి. యల్. నరసింహమూర్తి, కె. పున్నయ్యగార్లు. (స్వ. వి.)

పులివెందుల

జనవరి 19:— నిన్నటిదినం పులివెందుల తాలూకా బలపనూరు సెంటరుబోర్డు ఎలిమెంటరి స్కూలు ఉపాధ్యాయులు యస్. శేషాద్రిరావుగారి అధ్యక్షతను సమావేశమై యుద్ధమువల్ల ధరలు పెరుగుటచే గుమాస్తాలకుపలెనే టీచర్లకు కూడ అలవెన్సు ఇవ్వవలెనని కోరుచు ఒక తీర్మానమును గావించిరి. (ఒ. వి)

నందిగామ

సత్తెనపల్లి తాలూకా నందిగామలో ది 11-1-1941 న పగలు 11 గంటలకు శ్రీ మహాత్మా గాంధి భారతీ గ్రంథాలయ ప్రారంభోత్సవము మహారాజశ్రీ అల్ల సదాశివయ్యగారి అధ్యక్షత క్రింద శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిచే జరుపబడినది. శ్రీ వేదాంతం వెంకట జగన్నాథాచార్యులుగారు గ్రంథాలయపు అధ్యక్షులుగాను, కాలవకొలను సత్యనారాయణశాస్త్రిగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి. (ఒ. వి)

వెనుకొండ

జనవరి 18—నిన్నటిదినము యీతాలూకా వెఱువుకట్టుమీద, వడ్డికను ముక్కల యీరబ్బ అనునతడు, తన బండిలో రాళ్ళు వేసుకొని, తోలుకొని పోవుచుండగా వెనుకొండనుండి గుత్తికి పోవుబస్సు ఆ బండి నిడ్డికొనగా, ఎద్దులు బెదురుకొని కట్టమీద నుండి, అనగా సుమారు 50 అడుగులు ఎత్తునుండి, పదరీబండి, యీరప్ప, కట్టక్రిందకు దొర్లుకొనెను.

ఒక ఎద్దుకు కాళ్ళు విరిగిపోయినవి. నడుము ఎముకలు విరిగినవి. బండి తోలుచుండిన ఈరప్పకు ముఖముపై తీవ్రమైన గాయములు తగిలినవి.

తక్షణమే బుక్కపట్టణము పోలీసు సబ్ యిన్సుపెక్టరుగారు వచ్చి, అదే బస్సులో పదరు యీరప్పను బుక్కపట్టణమునకు పిలుచుకొనిపోయి, అచట డాక్టరుచే చికిత్స గావించిరి.

నేటిదినం యీరప్పను ఈ యూరి గవర్నమెంటు వైద్యశాలకు తీసుకొని రాబడెను. ఇచట చికిత్స పొందుచున్నాడు. (స్వ. వి)

జనవరి 20—ఈ తాలూకా హెల్తు యిన్సుపెక్టరు శ్రీ. కె. సుబ్బరావుగారు బళ్ళారిజిల్లా హాజీగలికు మార్చబడినందున, వారి స్థానమునకు మార్చబడిన శ్రీ. వి. యస్. ఆనంతాచారిగారు, ప్రొద్దుటూరునుండి వచ్చి, నేటిదినం చార్జి పుచ్చుకొనిరి. (స్వ. వి.)

ఖమ్మంమెట్టు

జనవరి 18:—నిన్న సాయంత్రం యిక్కడ ఫారెస్టుశాఖ డైరెక్టరుగారు ఫారెస్టు క్లబ్బు ప్రారంభించారు. ఫారెస్టు అడివన్ రేంజర్ శ్రీ సుగ్గల అక్షయలింగంగుప్తగారు అటవిశాఖవలన ప్రజలకు కలిగేలాభాలు, ఉద్యోగులకు వలయు ప్రవర్తన గూర్చి ఉపన్యసించారు. క్లబ్బు ప్రారంభోత్సవము తరువాత అల్పాహారవిందు జరిగింది. త్వరలోనే యిక్కడ ఫారెస్టు మ్యూజియంగూడ ప్రారంభింపబడుతుందని తెలుస్తుంది. (స్వ. వి.)

రేపల్లె

జనవరి 20:—ఇచ్చట బోర్డు హైస్కూలులో యస్. యస్. యల్. సి. విద్యార్థులందరు పరీక్షకు పంపబడిరి.

నిన్నటిదినం భట్టిప్రోలు రైలుస్టేషనువద్ద మంచి ఖరీదుగల నేడె రైలుక్రిందపడి మరణించినది.

ఇచ్చట శ్రీ ముక్కామల సోమసుందరరావుగారు తాను స్థాపించిన ఉచిత హోమోపతి వైద్యశాల ప్రథమ సాంవత్సరిక నిమిత్తదికను ప్రకటించారు.

రేపల్లె తాలూకా కళావంతుల సుఖజీవన సంఘం డైరక్టర్లు మద్దెల శోభనాద్రిగారి అధ్యక్షతను సమావేశమైరి, సంఘపు అధ్యక్షుడు గుంటూరు సుబ్బరావుగారికి బరువు అశ్వధాటి మంత్రాలుగారిని అధ్యక్షులుగ ఎన్నుకొనిరి. (స్వ. వి.)

రాయచోటి

జనవరి 19:—18-1-41 తేదీసాయంత్రం 3 గంటలకు, రాయచోటి ప్రభుత్వ బోధనాభ్యసన పాఠశాలా భవనమునందు, ఆపాఠశాల ఉపాధ్యాయ విద్యార్థుల, సారస్వత సభ, మాధ్యమిక పాఠశాల ఆంధ్రపండితులగు, శ్రీ విద్వాన్ హెచ్. దేవదానము పి. ఓ. ఎల్. గారి అధ్యక్షతను జరుపబడెను.

ఎమ్. రామయ్యశ్రేష్ఠి, ఖాదర్ సాహెబ్, కె. వీరయ్య, సి. జంగమయ్య అను, ఉపాధ్యాయ విద్యార్థులు పుస్తక భాండాగారములను గుఱించియు, వానివలని ప్రయోజనములను గుఱించియు నుపన్యసించిరి.

ఈనెల 30 తేదీనుండి, ఫిబ్రవరినెల 1 వ తేదీవఱకు రాయచోటియందు, కడపమండలములోని పాఠశాలల విద్యార్థులకు, వ్యాయామపు గడపటిపోటీపందెములు జరుగును. (స్వ. వి.)

రు 1800 లు విలువగల గంజాయి పట్టుపడుట

శ్రీకాకుళం, జనవరి 18:—

ఇచ్ఛాపురం తాలూకా లోద్దపుట్టి గ్రామంమీదుగా పూరీకాపురస్థులు నలుగురున్ను డొబ్బాణాశింగి కెరండపీజన్సీవాళ్లు ఇద్దరును యను దాశరధీదాసు సాత్రిసౌరా, డొమ్మాశౌరా, బిమెబిశాయి, నొక్కాశౌకొడో, సొరిశింగొండా, యీ ఆరుగురు వెళ్లుచుండగా ఇచ్ఛాపురం ఎక్సైజు సబ్ యిన్సెక్టరు జి. అప్పారావుగారున్ను, రెండుజవానులున్ను, ఆచోకీతీసుకొని 39½ శేర్ల గంజాయితో వారిని ఎరెస్టుచేసిరి. మేజిస్ట్రేటుగారు విచారణసలిపి యీపైని వివరించిన ఆరుగురికి ఒక్కొక్కరికి 9 మాసములచొప్పున శిక్ష విధించిరి. (స్వ. వి.)

శ్రీ కృష్ణాశ్రమము—గుంటూరు

గుంటూరు, జనవరి 20:—

పై ఆశ్రమపు కార్యదర్శి మద్ది వెంకటరంగయ్యగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

మా ఆశ్రమముతరఫున జరుగుచున్న హరిజన పారిశ్రామికపాఠశాలలో సిమెంటు కాంక్రీట్ శాఖ, వండ్రంగిశాఖ, చేతికాగితముల శాఖ, లోహములు కరగించి పోతపోయు శాఖ, లక్కబొమ్మలు గుండీలుచేయుశాఖలు జరుగుచున్నవి. లోహములు కరగి పోతపోయుశాఖలోను సిమెంటు కాంక్రీట్ శాఖలోను 10 మంది విద్యార్థులను చేర్చుకొనుటకు ప్రస్తుతము అవకాశము కలదు. కాబట్టి 14 నుంచి 18 సంవత్సరములవయస్సు గలిగి నట్టియు 5 వ తరగతికి తక్కువకాని చదువు చదివినట్టియు హరిజనవిద్యార్థులు దరఖాస్తు పంపుకొనిన ప్రవేశము పొందగలరు. ఎరుకల, యానాది, లంబాడి వగైరా నిమ్న జాతులకున్ను అవకాశము యివ్వబడును. కాబట్టి నిమ్నజాత్యుద్ధరణయందు అభిమానముగలవారు అట్టి విద్యార్థులకు ప్రోత్సాహ మిచ్చుటకు ప్రార్థితులు. విద్యార్థులకు భోజనాది వసతులు ఉచితముగా యివ్వబడును.

వీరవల్లి సప్తాహము

వుయ్యూరు, జనవరి 20:—

ఈ గ్రామమున సప్తాహమహోత్సవము జయప్రదముగ ముగిసినది. స్వామి ప్రణవానందజీవారి శ్రద్ధాశక్తులే నిర్విఘ్నసమాప్తికి మూలము.

శ్రీ వుయ్యూరు యామత్రు చల్లపల్లి ఇందుపల్లి జమీందారులును వుయ్యూరు కుమార జమీందారులును మోతే గంగరాజుగారును రోజున కొకరు అధ్యక్షతవహించి కార్యక్రమమును జరిపిరి. (స్వ. వి.)

పిఠాపురం రాజా కళాశాల

స్థాపకుల దినము

కళాశాలాభివృద్ధి వివరణము

కాకినాడ, జనవరి 20:—

నిన్న సాయంకాలము కాకినాడ పిఠాపురం రాజావారి కళాశాల స్థాపకులదినము కాలేజీలో జరుపబడెను. రిటైర్డు సబార్డినేటు జడ్జి మీర్జా హుసేన్ ఆలీ ఇస్పహానీ సాహేబు బహద్దరుగారు సభాధ్యక్షత వహించిరి. రావుసాహేబు మా. సీతారామయ్య, రావుసాహేబు బి. వి. రాఘవరాజు, రావుసాహేబు కా. సీతారామయ్య రావుబహద్దరు దామోదర కృష్ణమూర్తి, రోళ్ళ సీతారామయ్య, వి. కామేశ్వరరావుగార్లు ఉపన్యాసములు జేసిరి.

ఈ కాలేజియొక్క ప్రాతిపదికను 1852 సం॥లో ఒక చిన్న ఇంగ్లీషుస్కూలుగా అప్పటి జిల్లాకలెక్టరు పెంగాస్టుగారి ప్రోత్సాహముతో స్థాపితమై తరువాతక్రమముగా ఇతర జిల్లాకలెక్టరుల దోహదముతో పదిపదిహేనుసంవత్సరములకు ఒకమిడిల్ స్కూలుగా వృద్ధియై, అటుపిమ్మట క్రీ॥ శే॥ పిఠాపురం రాజావారియొక్కయు, క్రీ॥ శే॥ పైడా రామకృష్ణయ్యగారి యొక్కయు, తదితరుల యొక్కయు ఆదరపోషణప్రోత్సాహములతో, క్రమక్రమాభివృద్ధి వడసి హైస్కూలు, సెకండుగ్రేడు కాలేజి అయి, యిటీవల 15 సం॥ క్రిందట ఫస్టుగ్రేడు కాలేజీగా పరిణమించి ఉత్తర మద్రాసు భాగంలో వన్నె కెక్కిన పెద్దసంస్థగా పెద్దఆస్తి గల్గి వర్ధిల్లుచున్నదని ఉపన్యాసములందు చెప్పబడెను. ప్రస్తుత పిఠాపురం మహారాజావారు కూడ, ప్రస్తుత ఉన్నతస్థితికి, విశాలమైన స్థలము బిల్డింగులు కాలేజీ కల్గియుండుటకు ఎక్కువ బాధ్యులగుచున్నారని చెప్పబడెను. కాలేజీ అక్టింగ్ ప్రిన్సిపాలు పెద్దాడ రామస్వామిగారు కాలేజీ చరిత్రను స్థాపకులందరి యౌదార్య దాతృత్వములను స్మరించుచు ఉపన్యాసకులకు అధ్యక్షులకు కృతజ్ఞతను తెలిపిరి.

కృష్ణాజిల్లా మహిళాసభ

గరికపర్రులో ఈనెల 25 వ తేది జరుగును

వుయ్యూరు, జనవరి 20:—

వుయ్యూరునకు మైలుదూరమునగల గరికపర్రు విజ్ఞానాశ్రమములో జిల్లా మహిళాసభ మూడవ సమావేశం జరుప జిల్లాసంఘ అధ్యక్ష, కార్యదర్శినులగు శ్రీమతులు వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ (కృ. జి. బో. మెంబరు), సావిత్రీదేవిగార్లు యీ ప్రాంతమున ప్రచారముజేసి గరికపర్రులో కార్యనిర్వాహకవర్గము నేర్పాటుచేసినారు. శ్రీమతి సెక్కలపూడి భాస్కరకృష్ణగారు ఆహ్వాన సంఘఅధ్యక్షురాలును శ్రీమతి పొట్లూరి రామానుజమ్మగారు కార్యదర్శినిగాను యెన్నుకొనబడిరి. సభ జయప్రదముగ జరుపతీవ్రప్రయత్నముల జేయుచున్నారు.

ఈసభ ఈనెల 25 వ తేదీన విశాఖపట్టణములో యం. బి. బి. యస్. విద్యార్థినిగనున్న శ్రీమతి వెంకటలక్ష్మిగారి అధ్యక్షతను జరుగును. (స్వ. వి.)

గుంటూరులో నిర్మాణకార్యక్రమము

6 కేంద్రములు ఏర్పరుచుటకు నిర్ణయము

గుంటూరు, జనవరి 20:—

ప్రస్తుతం పట్టణములో జరుగవలసిన నిర్మాణ కార్యక్రమమును గురించి ఆలోచించుటకుగాను నిన్నటిదినం శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారి ఇంట్లో ఒకమహాసభ జరిగెను. పట్టణములోని అనేక మంది ముఖ్యులు హాజరయిరి. నిర్మాణ కార్యక్రమము సాగించుటకుగాను ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు ఆగ్రనైజింగ శ్రకటరీగా యేర్పాటుచేసి శ్రీ టి. వి. రాఘవరావుగారు ప్రస్తుతం వివిధప్రాంతములలో జరుగుచున్న విధానమును తెలియబరచిరి.

తరువాత నచ్చినవారిలో ముఖ్యులు వారి వారి అభిప్రాయములను వెలిబుచ్చినతర్వాత గుంటూరు పట్టణములో, అరండలుపేట, బ్రాడీపేట, కొత్తపేట, అగ్రహారం, పాత గుంటూరు, లాలాపేటలలో ఆరునూలువడుకు సెంటర్లు పెట్టుటకును, ప్రతి సెంటరుకు 25 రాట్నములు పంపుటకును, స్త్రీ ఆర్గనైజర్లు యేర్పాటుచేయుటకును తీర్మానించిరి. దీనికి గాను శ్రీ మంత్రిప్రగడ సాంబశివరావు గారిని లక్ష్మీబాయమ్మగార్లను ఆగ్రనైజింగ శ్రకటరీలుగా యెన్నుకొనిరి.

తగిన ధనము చేకూర్చుటకుగాను, మద్ది వెంకటరంగయ్య, యం. సాంబశివరావు, తెలికిచర్ల ప్రకాశం, యం. వి. నరసింహాచారి, కీరం వెంకటసుబ్బారావు, పులిపాటి కుమారస్వామిగార్లు గల ఒక ఉపసంఘమును యేర్పాటుచేసిరి. (స్వ. వి.)

ప్రతిగ్రామమునకు రామమందిరము

గోపిరామదండు మంత్రివర్గ సభాతీర్మానము

బాపట్ల, జనవరి 20:—

ఆంధ్రరాష్ట్రీయ రామదండు, గోష్ఠీల యొక్క కార్యవర్గసభలు నిన్న యిచ్చట శ్రీ సుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగినది.

ఆంధ్రరాష్ట్రీయ రామదండుకు పేరాలరామనగరును ప్రధాన కార్యస్థానముగ నంగీకరింపబడెను.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ఆంధ్రదేశములో ప్రతిగ్రామమందును రామదండు లేర్పడవలెననియు, అట్టిదండు అధ్వర్యమున రామమందిరములు, పశనాలయములు, చికిత్సాలయములు, ధర్మసత్రములు, తాలింఖానాలు మున్నగు ధర్మసంస్థ లేర్పడవలెనని యీసభవారు తీర్మానించుచును, యిందుగూర్చి వివిధాంధ్రమండలములందు ప్రచారము గావించుట కీదిగువ వారిని ప్రచారక సంఘముగా నియమించిరి.

1. సుమ్మిడిదల వెంకటసు బ్బారావు 2. అయ్యంకి వెంకటరమణయ్య 3. వేదాంతం లక్ష్మీకాంతం 4. చందు నాగభూషణం, 5. నోరి వెంకటప్పయ్య (సమాశవేశకర్త). గార్లు

ఆంధ్ర రాష్ట్రీయ రామదండుకు డా॥ పొట్లూరి వెంకటసుబ్బారావుగారిని (చీరాల) యింకొకమంత్రిగాయెన్నుకొని, రామదండు గూర్చిన యావత్తురికార్డు ఉత్తరప్రత్యుత్తరములు వారే జరిపించవలయునని నిర్ణయింపబడెను (స్వ. వి.)

కీ॥ శే॥ న్యాపతి సుబ్బారావు పంతులు

సానుభూతి సందేశములకై కామేశ్వరరావుగారి కృతజ్ఞత

కీ॥ శే॥ న్యాపతి సుబ్బారావు పంతులుగారి కుమారులైన న్యాపతి కామేశ్వరరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

మాతండ్రిగారైన న్యాపతి సుబ్బారావు పంతులుగారి సద్గుణ విశేషమును ప్రశంసించుచు మిత్రులును, బంధువులును, వారిని గౌరవించెడి ప్రముఖులును సలువిధములుగా సానుభూతి సందేశమును పంపియుండిరి. వారి మరణమువల్ల వియోగ దుఃఖమునందున్న నాకును, నా తల్లిగారికిని, మా కుటుంబములోని తదితరులకును యీ సానుభూతి, సంతాపోపశమనదాయకమైనదని విన్నవించుచున్నాను. మాకు సందేశములను పంపినవారికందరికిని వేర్వేరుగా తిరిగి ప్రత్యుత్తర మొసంగజాలకపోయినందుకు చింతించుచున్నాను. వారి సందేశములు మాకు చేరినవని ఇందు మూలముగా మనవిచేయుచున్నాను.

భీమవరంలో పారిశ్రామిక వ్యవసాయ ప్రదర్శనము

భీమవరం, జనవరి18:—కోఆపరేటివ్ క్రాప్ లోన్ మరియు సేల్ సొసైటీవారిఆధ్వర్యమున నిన్నటిరోజున సాయంకాలం శ్రీ దర్భా సుబ్బరాయశాస్త్రి (డిస్ట్రిక్టలక్టరు)గారి అధ్యక్షతను, మహాశివరాత్రి వుత్సవాలలో పారిశ్రామిక వ్యవసాయప్రదర్శనమును ప్రదర్శించుటకై తమ సన్నాహములను చేయుటకు ఒక సభ జరిగినది. తాళ్లూరి లక్ష్మీపతిరావుగారు (అగ్రికల్చరల్ డిమాన్స్ట్రేటరుగారు) పంచాయితీబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు, నంబూరి శేషారావు వగైరా గారలు సదరు ప్రదర్శనమువలన గలిగే లాభాలనుగూర్చి మాట్లాడిరి. తర్వాత యీక్రిందివారితో ఒక మానేజింగుకమిటీని ఏర్పాటుచేసినారు. శ్రీ తటవర్తి కృష్ణమూర్తిగారు (అధ్యక్షులు) శ్రీ కె. వి. నరసింహారావుగారు (ఉపాధ్యక్షులు) నంబూరి సున్నేశ్వరరావుగారు (ప్రధాన కార్యదర్శి) శ్రీ పెద్దాడ వెంకట నరసింహారావు, తాళ్లూరి లక్ష్మీపతిరావు, జి. నరసింహాశాస్త్రిగారలు ప్రదర్శనమునకు సహాయ కార్యదర్శులు. ఆ వారములోనే ఆరోగ్యవారమును చేయుటకు నిశ్చయించిరి. కార్యదర్శిగారి అభివందనములతో సభ ముగిసినది. (స్వ. వి.)

శ్రీ వివేకవర్ధనీ గ్రంథనిలయం—ఐలవరం

చెరుకుపల్లి, జనవరి 19:—

ఐలవరం శ్రీ వివేకవర్ధనీ గ్రంథనిలయ ద్వితీయపు వార్షికోత్సవము శ్రీ విన్నకోట వెంకటరత్నశర్మగారి అధ్యక్షతక్రింద జరుపబడెను.

శ్రీ నేతి వెంకటశివయ్యగారు, కస్తూరి కుటుంబరావుగారు, చివుకుల శ్రీనివాసరావుగారు, ఎ. నరసింహాచార్యులుగారు, డాక్టరు వి. సత్యనారాజాచార్యులుగారు గ్రంథాలయోద్యమము గురించియు గ్రామపునరుద్ధరణము గురించియు ఉపన్యసించిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశంలో సభలు

సత్తెనపల్లి తాలూకా ఇరిగేషను రైతుల మహాసభ

జనవరి 30 వ తేదిన సత్తెనపల్లిలో జరుగును

పైసభ జనవరి 30 వ తేది సత్తెనపల్లిలో జరుగుతుందనియు, చెరువుల మరమ్మతులు స్థానిక ఇబ్బందులుసరించి ఆనాడు సాయంకాలము తాలూకా ఆఫీసుకు డిప్యుటేషను పోబడుననియు రైతులు మహజర్లను సిద్ధపరచవలయునని తాలూకా కాంగ్రెసు సంఘపు అధ్యక్షులు దాట్ల సురవరాజుగారొక ప్రకటన గావించుచున్నారు.

కృష్ణాజిల్లా మహిళాసంఘం

పై సంఘపు కార్యవర్గ సమావేశం 24 వ తేదిరాత్రి గరికపర్రు ఆశ్రమంలో జరుగును.

విజ్ఞానని కేతనం వార్షికోత్సవం

ఖమ్మంమెట్టులోని శ్రీ విజ్ఞాన నికేతనపు వార్షికోత్సవం జనవరి 29, 30 తేదీలలో నిజా మాంధ్రగ్రంథాలయ సంఘాధ్యక్షులు ఇర్లిందల సీతారామరావుగారి అధ్యక్షతను జరుగును. తూము వరదరాజులుగారు ప్రారంభోత్సవం జరిపెదరు.

బాపట్ల తాలూకా గ్రంథాలయ మహాసభ

పై మహాసభ ఇడుపులపాడు గ్రామంలో శ్రీ పాతూరు నాగభూషణంగారి అధ్యక్షతను ఈనెల 25 వ తేది జరుగును. గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్యగారు ప్రారంభోత్సవం జరిపెదరు.

భారతీగ్రంథాలయ వార్షికోత్సవం ఇడుపుల పాడు

పై గ్రంథాలయపు వార్షికోత్సవం ఇడుపుల పాడులో ఈనెల 25 వ తేది శ్రీలావు అంకమ్మగారి అధ్యక్షతను జరుగును. శ్రీ కస్తూరి కుటుంబరావుగారు మహాసభపారంభోత్సవం జరిపెదరు.

గన్నవరం తాలూకా ప్రథమ యువజన మహాసభ

గన్నవరం తాలూకా ప్రథమ యువజన మహాసభ ఇందుపల్లిలో ఫిబ్రవరి 9 తా॥ ఆదివారమునాడు జరుగుతుంది. కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీముక్కామల నాగభూషణంగారు అధ్యక్షత వహిస్తారు. కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని శ్రీ సి. సావిత్రీదేవిగారు మహాసభను ప్రారంభిస్తారు.

కృష్ణాజిల్లా ఆయుర్వేదమండలి

సైమండలి సమావేశం ఈనెల 23 వ తేదీన బెజవాడలోని రామమోహన లైబ్రరీలో శ్రీమాన్ కవిరాజ ప్రతివాద భయంకర కృష్ణమాచార్యులు గారి అధ్యక్షతను జరుగును.

జీవిత భీమా

మానవునిఅవసరములకుఒకరక్షణ

ఎన్నివిధములైన ఆవసరములున్నను ప్రతిమానవునకు బాగుగ తెలిసినవిన్నాల్లు:- భార్య, పిల్లల సౌఖ్యమునకు అభయము, పిల్లల విద్యకు మరియు జీవితప్రారంభమునకు, తొక్కట్టు పెట్టకుండా అప్పులేని ఆస్తి, యిల్లు కల్గియుండుటకు, దరిద్రమునకు భయపడకుండా వృద్ధాప్యములో రాబడి, ఈముఖ్యావసరములను చేకూర్చుటకే చాలా పాలసీలు ఎక్కువగా జారీ చేయబడుచున్నవి.

సంఘములో తాత్కాలిక కష్టములు, మార్పులు, యుద్ధము, జబ్బులు, జీవిత భీమాలు చేసుకొనుటకు ఎక్కువ ఆవసరము కల్గించినవి. అందుచేత భారత భీమా కంపెనీలలో భీమాచేసి రక్షణ పొందుడు.

Inserted by The Indian Life Assurance Offices Association

భమిడిపాటి సుబ్బారావు మెమోరియలు టోర్నమెంట్సు

నర్సాపురం, జనవరి 19:—

ఈ సంవత్సరం ఫిబ్రవరినెలలో టోర్నమెంట్సు జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. పై టోర్నమెంట్సు దరఖాస్తులు కార్యదర్శి డా॥ తాయి సత్యనారాయణయల్. అండ్ యం. యస్. పేరున జనవరి 31 వ తేదిలోపుగ పంపుకోవలెను. (స్వ. వి.)

అఖిలాంధ్ర జాతీయ వ్యాయామ కుస్తీ పోటీలు

వుయ్యూరు, జనవరి 20:—

కృష్ణాజిల్లా బెజవాడతాలూకా ఈడుపుగల్లు గ్రామములో ఫిబ్రవరినెలలో కుస్తీలు అనేకములగు వ్యాయామ ప్రదర్శనములు చాలా గొప్పవారలను రప్పించి జరుపుటకు గ్రామయువజన గ్రంథాలయ పాలకవర్గము వారు తగుయేర్పాట్లు చురుగ జేయుచున్నారు. (స్వ. వి.)

చిగుళ్ల నుండి రక్తము వచ్చుచున్నదా? పయోరియా వచ్చును జాగ్రత్తగా నుండుడు

ఫర్హాన్సు వాటిని కాపాడగలదు!

● చిగుళ్ల నుండి రక్తము కారేవరకు ఎందుకు ఆగటం? ఫర్హాన్సుతో దంతములను, చిగుళ్లను రుద్దుడు. సంవత్సరానికి రెండుసార్లు దంతవైద్యుని చూచి వాని సలహా ననుసరించుడు. దృఢమైనట్టి ధవళములైన దంతములు భయంకరమైన ఈ పయోరియా వ్యాధి పాల్పడకుంటనటుల రోజుకు రెండుసార్లు ఫర్హాన్సును వాడవలసినదిగ వేలకొలది దంతవైద్యులు సలహా నొసంగిరి. ఫర్హాన్సునందలి ప్రత్యేక తిమ్మిరి దనమును సంవత్సరములకొలది వైద్యులు వాడి పయోరియా రాకుండ చేయుచున్నారు. కుటుంబ మంతయు ఫర్హాన్సు నుపయోగించునటుల చూడుడు. నేడే ఒక ట్యూబ్ నుకొని... పయోరియా రాకుండ కాపాడుకొనుడు.

40F2

"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S.

వివరములకు సమీపమున గల డీలరు నడుగుడు లేదా మాకు వ్రాయుడు:—

యెస్ట్రెలా బ్యాటరీస్ డిపో.

268, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

"ఏ" రకము బహుమతి కూపనులు

ప్రారంభదినము 1941 ఫిబ్రవరి 28

మీ యెస్ట్రెలా సెల్సు, టార్చీలు యిప్పుడే కొని బహుమతులను గెలుపొందుడు.

7 o'clock

7 ఓ' క్లాక్ పాపులర్ రేజర్ సెట్టు

మీ క్షౌరములమీద డబ్బు ఆదాచేయుడు ఐనను సుఖమైన క్షౌరము చేసుకొనుడు! ఒక 7 ఓ' క్లాక్ రేజరు సెట్టుకు వెచ్చించుడు. సవినయముగా పోతపోయబడిన రేజరు, స్పెషల్ గార్డు, జారని హాండిలు, మరియు రెండు అంచులు వాడిగల రెండు బ్లాడ్, 7 ఓ' క్లాక్ బ్లేడ్లు—ఒక హైజనిక్ పోత కేసులో అమర్చబడియుండును.



ఖరీదు అణాలు 12/-

.R.S.2.

మాబరంపురంలేఖ

బెల్లుగుంట డెకాయిటీ కేసు

మాజిస్ట్రేటుగారు వాజ్మూలములు తీసికొనుచున్నారు

పూర్తి వివరములు

బరంపురం, జనవరి 19:—

స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు (రసుల్‌కొండ) గారు బెల్లుగుంట డెకాయితీ కేసు సందర్భములో ముఖ్యులను కొంతమందివద్ద అప్పుడే వాఙ్మూలములు తీసుకొన్నట్లు తెలియుచున్నది. కేసు వివరములు:—

గత 8-I-41 వ తేదీని నిమ్మన పుగుపోత్తం అనే వాని యింటియందు ఏదో ఉత్సవము జగుచుండగా విందు సమయానికి 4 గురు యింట్లో ప్రవేశించిరి. ప్రవేశిస్తూనే తక్కణము తలుపులోపల ఖడియాచే ఇంటికి వచ్చియున్న ఆ అభ్యాగతులను వారి ఒంటి మీదనున్న నగలను తీసియివ్వవలసినదిగా బలవంతము చేసిరి. అనంతరము ఆ నగలు తీసుకొని బయటనున్నటువంటి 200 మందికి టార్చిలైటుద్వారా ఆ నగలన్నీ చూపి పారిపోయిరి. ఈ డెకాయిట్సుయొక్క ధైర్యసాహసములకు ఆశ్చర్యపడుతూ వెంటనే సమీపంలోఉన్న రసుల్‌కొండ పోలీసు స్టేషనులో రిపోర్టు చేయజాలకపోయిరి. మరునాడు రిపోర్టు చేసిరి. పోలీసువారు దర్యాప్తు చేయుచున్నారు ఇప్పటికి 7 గురు పోలీసు ఆధీనములో నున్నారు. బైలుమీద విడువవలసినదిగా కోరిరి. గాని అది అంగీకరించలేదు.

స్కౌటుర్యాలీ అందు క్యాంపుఫైర్

గంజాంజిల్లాస్కౌటుసంఘ విద్యార్థులపై ఉత్సవము గత 17-1-41 వ తేదీని నృత్తపురంలో హెచ్. ఇ. సర్. జాన్‌హాబ్ (స్టేట్‌స్కౌటు ఒరిస్సా)గారి అధ్యక్షతను జరిగెను. (స్వ. వి.)

రాయగడలో దొమ్మి

వెక్కు ఇండ్లు తగులబెట్టబడుట

ఒక గ్రామములో అంగళ్లు లూటీచేయబడుట

బరంపురం జనవరి 20:—

గత 10, 11 తేదీలయందు పర్లాకిమిడి తాలూకా రాయగడయందు పవరలు-పాణులు యీ రెండు తెగలవారికి తీవ్రమగు పోరాటము జరిగెను. అందులో యిరువురు పవరలు, నువ్వురు పాణులు చనిపోయిరి. పవరలు తీవ్రక్రోధోద్దీపితులై పాణులయింటికి నిప్పంటించి అనేక గృహములు ధ్వంసము చేసి ఆస్తికి నష్టముచేయుచుండిరి. పాణులు అన్ని విధములా అధికులుగా చూపబడుచు పవరలను అణచివేయుటయే యీ దొమ్మికి కారణముగా తెలియుచున్నది., 10 వ తేదీకి పూర్వమే పాణులయిళ్లు కొన్ని లూటీచేయబడుటను వారు ముందాలోచనతో జాగ్రత్తపడి కుటుంబములను దూరార్థములకు పంపివేసిరి. మరియు చాలామంది పాణులు ఆయుధసహితులుగా సిద్ధపడియుండిరి. కాని పోరాటముదొరుకుట పవరలు కర్రలతోమాత్రమే వచ్చిరి.

పర్లాకిమిడి తహశీల్‌దార్, మేజస్ట్రేటు గార్లవల్ల కబురు తెలిసినవెంటనే 10 వ తేదీ సాయంత్రానికే జిల్లామేజస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు పోలీసు సిబ్బందితో బయలుదేరి 11 వ తేదీకి అచ్చట చేరుకొనిరి. 12 వ తేదీని ఒక గ్రామములో లూటీ జరిగినట్లు కూడా తెలియుచున్నది.

జిల్లా మేజస్ట్రేటుగారికి శ్రీ హరిపాని జన్నా ఎమ్. ఎల్. ఏ. గారిపై అనుమానము కలిగి 144 సి. పి. సి. వారిమీద ప్రయోగించి ఏజన్సీలో అదుపుపెట్టనద్దని ఆర్డరు చేసిరి. కటకంనుండి ఎమర్జన్సీపోలీసు కూడా వచ్చెను. మరియు తతీమా జిల్లాలనుండి పోలీసు సిబ్బంది సహితము వచ్చి సిద్ధంగా యుండెను.

ఇంకనూ దర్యాప్తు చేయుచున్నారు. దొమ్మికారణములు పూర్తిగా తెలియవలసియున్నది. (స్వ. వి.)

ఆంధ్రనాటక కళాపరిషత్

ఫిబ్రవరి 15,16,17 తేదీలలో కాకినాడలో జరుగును

ఏర్పాటులు చురుకుగ సాగుచున్నవి

కాకినాడ, జనవరి 21:—

ఆంధ్రనాటక కళాపరిషత్ సన్మాన సంఘపు కార్యదర్శి శ్రీ నిజమూరి వెంకట లక్ష్మీనరసింహారావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

ఈ పురమున ఫిబ్రవరి 1, 2, 3 తేదులలో జరుపదలచిన దశ మాంధ్రనాటక కళాపరిషత్సభలు కొన్ని యడ్డంకులవలన ఆ నెలలోనే 15, 16, 17 తేదులకు మార్చబడినవి. ఆ తేదులింక మార్చబడవు. సఫలకై నేర్పాటు లత్యుత్సాహముతో జేయుచున్నారు. పెద్ద నాటకములు, చిన్న నాటకములు, ఏకపాత్రాభినయములు, భరతనాట్యములు, యక్షగానములు, పగటివేషములు, మొదలగు వినోదములు, చర్చలు ఉపన్యాసములు మున్నగునవియు ఆదర్శపద్ధతుల జరుపుటకు తగిన సన్నాహము లన్నియూ జేసియున్నారు. ఈపట్టణానికి రాష్ట్రికి దగినట్లుగా ప్రయత్నములన్నియు జరుగుచున్నవి. ఆంధ్రదేశములో పేరెన్నికగాంచిన కళానిపుణు లెందఱో వత్తురు. నాట్యకళా వస్తుప్రదర్శన మొకటి యున్యుత్తమ పద్ధతుల నేర్పఱచుచున్నాము. కళాశాలా విద్యార్థినీవిద్యార్థులకు నటనలో, న్యాయరచనలో, వినోద వేషరచనలో పోటీలేర్పాటు చేయుచున్నాము. కార్యక్రమ సూచిక వివరములతో నొకచారములో ప్రకటించుచున్నాము. ఆంధ్ర సోదరులందఱును నాటకకళాభిమానము వహించి, ఆతిథ్యనాళ్లకు మాపురికి విజయముచేసి, మాయాతిథ్యాదికముల స్వీకరించి, తామానందించుచు, మమ్మానందింపజేయు ప్రార్థించుచున్నాము.

గ్రామోద్యోగుల చట్టముల సవరణ

కడప జిల్లా గ్రామోద్యోగుల ఆక్షేపణ

కడప, జనవరి 21:—

కడపజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యనిర్వాహక సభ ఉపాధ్యక్షులగు శ్రీ పి. వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతన క్రింద పెద్దచెప్పల్లి గ్రామములో గ్రామోద్యోగుల చట్టములకు ప్రభుత్వమువారు గావించు సవరణలు చర్చించుటకై సమావేశమై, గ్రామోద్యోగుల ఉద్యోగ నియమాకములను, సస్పెండులను, ఉద్యోగములనుండి తొలగించుట మొదలగు విషయములలో రెవిన్యూ బోర్డువారికి అపీలు చేసుకొను హక్కును తొలగించుట చాల ప్రమాదకరమగు విషయమని యు; ఇందువిషయమై జిల్లాకలెక్టర్లకే సంపూర్ణ అధికారములను ప్రభుత్వమువారు వొసగకూడదనియు, గ్రామోద్యోగులు చెడు చెడ నడతలపై నర్యగైకొనుటకు యిదివరకు ఉన్న చట్టములలో అన్ని అధికారములు వున్నవు, యిప్పుడు ప్రత్యేకముగా చట్టమును, రూల్సులను సవరించుట అనవసరము, అనుచిత మనియు,అనాదికాలముగా గ్రామాధికారులు అనుభవించుచున్న మర్యాదలను బాధ్యతలను తొలగించుటకే నని సభవారు అభిప్రాయపడుతూ వున్నారను తీర్మానములు ఆమోదింపబడెను. (స్వ. వి.)

వెనుకొండలో శిశుహత్య

వెండ్లికాని మాదిగజాతిస్త్రీ అరెస్టుచేయబడుట

శిశువుగొంతు విసుకుటచే మరణించెనని డాక్టరు నిర్ణయము

వెనుకొండ, జనవరి 20:—

మడకశిరాతాలూకా రొళ్ళగ్రామమునకు చేరుననున్న రొట్టెబెట్ట రిజర్వు (అడవి)లో 17-1-41 తేదీన యొక పొట్లెలకాపరి, ఆ అడవిలో అకస్మాత్తుగా సుమారు 2, లేక 3 దివసముల శిశువుగాంచి, తక్కణమే ఆ శిశువును, రొళ్ళగ్రామ మేజస్ట్రేటు గారియొద్ద హాజరుచేసెను.

రొళ్ళగ్రామ మేజస్ట్రేటు సదరీ విషయము దర్యాప్తుచేయగా, ఆయూరి పెండ్లికాని మాదిగ నరసమ్మ అనునామె, తాను ఆశిశువును కనినది నిజమని ఒప్పుకొనెను.

తరువాత రొళ్ళ పోలీసువారు ఆమెను, ఆమె శిశువును మడకశిరాకు తీసుకపోయి తాలూకా మేజస్ట్రేటు గారి ఎదుట హాజరుచేసిరి. వారు, యీకేసు తనకు సంబంధించినదికాదనియు, జాయింటు మేజస్ట్రేటు గారియొద్దకు తీసుకొనిపోవలెనని చెప్పగా, పోలీసువారు నేటిదినము సదరు,నరసమ్మను, శిశువును యిచటికి పిలుచుకొని వచ్చిరి.

ఇచటికివచ్చుసరికి సదరు శిశువు మరణావస్థలో నుండెను. గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకొనిపోవుసరికి ఆ శిశువు మరణించెను.

డా॥ హెచ్. యమ్. హండేగారు శవపరీక్షచేసి, గొంతునలుపుచేత మరణించెనని అభిప్రాయమొసగిరి.

సదరు మాదిగ నరసమ్మను బస్సులో వచ్చునప్పుడు త్రోవలో గొంతునలిపినదని రిమాండునందుంచినారు.

డెప్యూటీసూపరింటెండెంటుగారు లేనందున, డి. యస్. పి. గారికి తంతి యివ్వబడినది. వీరు పైకేసు విచారణసలుపుటకై అనంతపురంనుండి నేడు వచ్చెదరు.(స్వ.వి.)

ఏలూరు మంచినీటి సప్లై

వంపుల చెరువుగట్లలో తట్టున "గ్లనెట్" చేయవలెను

ఏలూరు పురపాలకసంఘమునకు శానిటరీ ఇంజనీరు సలహా

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జనవరి 21:—

ఏలూరు పట్టణము గత 10 సంవత్సరములలోనూ అమితముగా అభివృద్ధి చెందియుండుటవలన, ప్రస్తుతము పట్టణమునకు మంచినీటిసప్లయి చేయు ఏర్పాట్లు చాలినంతగా నే కయుండుటయూ, అందునూ ముఖ్యముగా వేసవికాలమున 3 నెలలు ఏలూరు నీటిసప్లైయికాధారమైన కృష్ణకాలువ కట్టివేయుటవలన, ఆ 3 నెలల నిమిత్తం వంపుల చెరువులలో నిలువచేయుచుంచగలనీరు, అసలు, పట్టణ అవసరములకు చాలినంతగా యుండకపోవుట, అందులోనూ, గట్లసుండా ఊట లూరి నీరు వృధాగా పారిపోవుటయు తట్టస్థించుచుండుటయు ప్రతి సంవత్సరమూ పరిపాటైపోయినది. అందువలన ప్రతి సంవత్సరము వేసవియందు మంచినీటిరెద్దడి తటస్థించుచుండుటవలన, ఏలూరు పురపాలక సంఘమువారు ఇబ్బందిబాపుటకు ప్రభుత్వమువారికి కొన్ని సూచనలు గావించియుండిరి. వానిపై ప్రభుత్వ శానిటరీ ఇంజనీరుగారికింది విధముగా పురపాలకసంఘమువారికి క్రింది విధముగా సలహా యొసంగియున్నారు.

"ఇదివరలో, తమ్మిగేటి నీటిని, ఏలూరు మంచినీటి సప్లయికొరకు కుపయోగించుటకవకాశమున్నదాయను విషయమై జరిగిన పరిశోధనలను పునఃపరిశీలింపగా, ఆ నీటిని, కనీసము, ఏ కొలదిగానైన యుపయోగింపగల అవకాశము లున్నవా లేవా యనే విషయమై ఆలోచన కూడా అనావశ్యకమని తెలిసది. కనుక సాకల్యముగా ఆలోచించి, యిచ్చే సలహా ఏదనగా, ప్రస్తుతమున్న మంచి నీటి చెరువులకే, వానిలోని నీరు బయటకు ఊట ద్వారా కారిపోకుండా వానిలోతట్టులను "గ్లనైటింగు" (సిమెంటు, ఇసుక, నీరు కలిపి, దానిని మెషీనుతో, ఎక్కువ ఒత్తిడితో (ప్రక్కలను నప్పా చేయుట) చేయుటయే. ఏలూరు మంచి నీటి సప్లయి అభివృద్ధి కొరకు చేయదలచిన పనులన్నిటిలో ముఖ్యంగు యిది చేయవలయును. ఈ పనికి రు 2,22,000 ఖర్చగును. గాన రెండు చెరువుల మధ్యమగల గట్టు ఇట్లు చేయుట వదలినచో, రు 1,30,200 మాత్రము ఖర్చగును." ఈ విషయమై రేపు జరుగు పురపాలక సంఘ సమావేశమందు కొన్నిలు వారాలోచింపనున్నారు.

గుడివాడ రేడియో నెట్టులో వాల్వులను దొంగలించుట

గుడివాడ, జనవరి 21—

సుమారు పదిహేనురోజుల క్రితము సీతారామ బ్రహ్మం పార్కులో అమర్చబడిన మ్యునిసిపల్ రేడియో గదిలో నెవరో ప్రవేశించి తీగెలు త్రెంపివేసినటుల కనుగొనబడెను. అప్పటినుండియు రేడియో ప్రోగాము ఆగిపోయెను. బాగు చేయించు నిమిత్తము రేడియో ఇంజనీయరింగు శాఖవారికి టెలుపగా వారు యిటీవల వచ్చి చూచి రిసీవింగు సెమిషనులో నుండి మూడు వాల్వులు కొంగిలింప బడినట్లు తెలిపిరి. ఈ విషయమై నిన్నటినాడు కమిషనరుగారు పోలీసువారికి తెలియజేసిరి. ఈ వాల్వుల కిమ్మతు రూ 25/-లు వుండునట. (స్వ. వి.)

యం. యన్. రాయిగారు

బరంపురం జనవరి 20:—

ఎమ్. ఎన్. రాయిగారు కటకం యీనెల 26 వ తేదీనివచ్చి 27 వరకు ఉండి సిమ్మట పిలాభరులోగా యచ్చటకు వచ్చేటట్లు తెలియుచున్నది. ((స్వ. వి.)

ఆమెను తూచగనే విభ్రమచెందింది

కృషెను తో 31 పౌనులు తగ్గిపోయింది

ఎందు కింకా ఇంత లావుగా వుంటారు? అదెంత బరువు చూపించునో అనేభయముతో ఎందుకు తూకపు యంత్రముమీద కాలు పెట్ట సందేహిస్తారు మీరు కృషెన్ ప్రారంభిస్తే, తూచుకోడము భయమైన విషయము కాకుండా సంతోషకరమైన దవుతుంది. కృషెన్ తీసుకోడమువల్ల ఒక స్త్రీ ఎలా తన బరువు తగ్గించుకొని, ఆరోగ్యము అభివృద్ధి చేసుకుంటున్నదో చూడండి:—

"నేను 29-వ ఏటే చాలా లావై, ఎప్పుడూ విచారముగా, అజీర్తి మున్నగు నాట్లనో బాధపడుచుండెడి దానిని. చివరకి ఒకరోజున నా బరువు చూసినాను 193 పౌను లుంటిని. ఇది 4 నెలలక్రింద. ఇప్పుడు నేను 162 పౌనులు మాత్రమే. నేను ఎక్కువ పథ్యముకూడా జగపుబలేదు. తెల్లకొట్టె బదులు బ్రౌనురొట్టె పుచ్చుకుంటూ, ఉర్లగడ్డలు మొదలైనవి మానివేసినాను. నేను కృషెన్ సాల్ట్సు మొదటి సీసా కొన్నది మొదలు నా లావు క్రమముగా వారవారకు తగ్గుతున్నది" (శ్రీమతి) జె. ఆర్. డబ్ల్యు.

కీళ్లనొప్పులపై ఏదో ఒక విధంగా పనిచేయగల ఆరు ఖనిజ లవణముల మిశ్రమము-ఈ కృషెన్ సాల్ట్సు. ఒక సీసా వాడినంతమాత్రంలోనే రోజూ కొంచెం కృషెన్ సాల్ట్సు పుచ్చుకుంటే ఒంట్లో కీళ్లవాతమనేది లేకుండా పోతుందని మీరే గ్రహిస్తారు.

చౌకపాటి నూనెలు

మీ వెంట్రుకలకు వాడి పరీక్షించుట మానుడు

వాస్‌లైన్ పొమేడ్ (శ్రేదుమార్కు)

వెంట్రుకలను ఆరోగ్యంగానుంచుటకు నుంచును "వాస్‌లైన్" పొమేడ్‌తోను ప్రమైన ఆరోగ్యమైన వెంట్రుకలను సులభముగా సంపాదించుకొను అవకాశముండగా గుణము తెలియని నూనెలను వాడి మీ వెంట్రుకలను నాశనం చేసుకొనవేల? వెంట్రుకలు చిట్లిపోవునట్లు, తలపై చుమురు ఎండిపోవునటులచేయు పదార్థములు ఇందులో లేవు. నేడే ఒక జాడి కొని గమనింపుడు.

9-0

యీ రాత్రి

రాత్రి అంతా దగ్గవద్దు.

దగ్గు బాధవలన మనము రాత్రి అంతా మేలుకోవవసరము లేదు. తక్కణమే ఆపవచ్చును.

యెటువంటి దీర్ఘమైన దగ్గుహాడ ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి వలన నెమ్మదించును. ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి, శ్వాసకోశములను శుభ్రపరచి, వూపిరి ధారాళముగా పీల్చుటకు వీలుగలిగించును.

యీ రోజువలనే, ఛేంబర్లేన్సు దగ్గు నివారిణిని వాడుము. యీ రాత్రికే గుణము కనపించును. మామూలు వెలకే దొరకును.

239

ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి.

"ఓవల్టిన్"

మీకు శక్తిని, బలమును యిచ్చును

మీరు సరియైన పోషణతో శరీరము, మెదడు, నరములకు బలము సమకూర్చినచో మంచి ఆరోగ్యముగాను, బలిష్టముగాను నుందురు.

ప్రతిదినము ఒక కప్పు "ఓవల్టిన్" పుచ్చుకొనిన బలమును పోషణ నిచ్చును. అందువలననే "ఓవల్టిన్" ప్రపంచములో వేలకొలది ప్రజలకు ప్రియమైనది. అది వారికి ఆరోగ్యమును, బలమును చేతనత్వము నిచ్చును. కొద్ది దినములు రోజు ఒక కప్పు "ఓవల్టిన్" పుచ్చుకొని దాని మహత్మ్యమును గమనించుడు. "ఓవల్టిన్" మిక్కుల జబ్బుల నుండి కాపాడు కవచమని జ్ఞాపకముంచుకొనుడు.

శ్రేష్టమైన నానబోసిన బార్లీ, శుభ్రమైనఆవుపాలు, ప్రకృతి సిద్ధమగు మంచి విటమిన్లు గల ఆహారపదార్థములతో తయారుచేయబడిన ప్రకృతి సిద్ధమగు ఆహారము. ఇతర పానీయములను పుచ్చుకొనకుడు.

"ఓవల్టిన్" రుచికరమగు పానీయము. దానిని చల్లగా గాని, వేడిగా గాని పుచ్చుకొనవచ్చును. అంతియేకాక దానిని తయారుచేయుట అతి సులభము. ప్రతి టిన్నులోను దీనిని తయారుచేయువిధము గలదు.

అన్ని స్టోర్లలోను కెమిస్టులవద్దను దొరకును.

'ఓవల్టిన్'

OVALTINE 'బలము నొసంగు ఆహార పానీయము'

డిస్ట్రిబ్యూటర్లు:—

గ్రహామ్సు బ్రేడింగు కంపెనీ (ఇండియా) లిమిటెడ్. 16, బ్యాంకు వీధి, బొంబాయి, కలకత్తా, మద్రాసు, కరాచీ మరియు రంగూన్.

"ఓవల్టిన్" బిస్కట్లు:— మాధుర్యముగా నుండును. త్వరలో జీర్ణమగును. "ఓవల్టిన్" బిస్కట్లు మీరు కొనగల శ్రేష్టమైన బిస్కట్లు. వాటికి ప్రత్యేక విలువనిచ్చు "ఓవల్టిన్" దీనిలో కలిసినది. 4 ఔన్సులు మరియు 8 ఔన్సుల ప్యాకెట్లుగాను ఒకపౌను టిన్లుగాను అమ్మబడును.

OV/49/40

మైలాపూరు తెలుగుపాఠశాల

నిలవబెట్టడం ఆంధ్రులధర్మం

[రామచంద్రుని వెంకటప్ప - ఆర్గనైజరు, ఆంధ్రమహాసభాస్థాయిసంఘం]

ది-28-8-40 నం॥ మైలాపూరులో తెలుగువారందరూకలిసి తమబిడ్డలకు అక్షరాభ్యాసమాదిగా తెలుగు చెప్పించుటకు, తెలుగు చదివించుటకు, ఒక ప్రాథమిక పాఠశాల నారంభించిన సంగతి ఎల్లరకును తెలిసినదే గదా! ఈచెన్నపట్టణమున గల తెనుగుబిడ్డలలో (20,100లో) సగమ ముమంది (10,000) చదువుట యేమాత్రంలేకున్నారని కార్పరేషను లెక్కలవల్ల తెలియుచున్నది. కావున పాఠశాల ఒకచిహ్నమేకాని నేరుకాదు. అందుచేత నిట్టిప్రయత్నము ప్రతిచోటయందును జరుగుచుండవలెను. కార్పొరేషనువారే అంతయు చేయుదురని చేతులు కట్టుకొని కూర్చుండిన లాభములేదు. ఆంధ్రమహాసభ స్థాయిసంఘుఆర్గనైజరుగా రెండేళ్లకుపైగా నీ సమస్యనుగూర్చి కృషిచేయుచున్నాను. నా యనుభవమునుబట్టి కార్పొరేషనుకోండ్రిలువ యింతలో మేలుకొనునని చెప్పజాలను. అట్లని వారిని విడువమనికాదు. సుంగం బాకము నందలి రిటైర్డు డిప్యూటీ కలక్టరగు శ్రీ వి. స్వామినాయుడు, కుప్పుస్వామినాయుడుగార్లవల్ల నేడుపకార వేతనము లందుచున్న పెద్దలు అన్ని ప్రాంతముల నీ సమస్యను చేపట్టి పనిచేసిన కొంతయైన ఫలితము కలుగకపోదు. కార్పొరేషనువారిని విడువరాదు. చెఱకును పిండినట్లు పిండవలసినదే! అయితే అనధికారప్రయత్నములూనూ చేయవలెను. అట్టి ప్రయత్నములే కార్పొరేషనువారికిన్ని, ప్రభుత్వమునకున్నూ చురుకు పుట్టించగలవు.

ఇంతవరకు జరిగిన కృషి

మైలాపూరు తెలుగు పాఠశాలకు ఇంతవరకు రు 1500 లకు పైగా విరాళములు చేకూరినవి. ఇంకను భూరి సంభావనములిచ్చువారు వెలిగానే వున్నారు. అంచనా రు. 2000 త్వరలోనే జాటగలదు. ఈ పెద్దలందరు ధనమిచ్చుటలో సరిపుచ్చుకొనక దీని నింగితాభివృద్ధికై వాగు నిత్యమున్నూ, సర్వవిధముల సహాయపడుచూలై యుండురని ఆశించుచున్నాను.

ఇప్పటికి పాఠశాల నేర్పాటుచేయుటకు అధికారులవల్ల అనుజ్ఞపొందినాము. గ్రాంటు, రిక్గ్నిషనులకొరకు వ్రాయుచున్నాము. అవియు అనిరకాలములోనే సంప్రాప్తింపగలవు. పిల్లలు — సంవత్సరము మధ్యమునం దారంభమైనను 50 మందికంటే వున్నారు. ఒక బి. ఏ., బి. ఇడి., ఒక హయ్యరుగ్రేడు ట్రయినింగు టీచరును పని చేయుచున్నారు. త్వరలో నొక యుపాధ్యాయిని (Lady Techer)ను కూడా ఏర్పరచుచున్నారు. పాఠశాల కొక్క యుపాధ్యాయిని (Lady Techer)ను కూడా ఏర్పరచుచున్నారు. పాఠశాల కొక్క బెంచీలు' పుస్తకాలు, బ్లాక్ బోర్డులు, భూగోళపటములు, బొమ్మలు వగైరా హంగులన్నియు అమరినవి. ఇకను పాఠశాల స్వంతభవనమేర్పడవలెను. ఇంతటితో నిలువక ఈపాఠశాలను క్రమముగా మొదట నొక మిడిల్ స్కూలుగను, తరువాత నొక హైస్కూలుగను పైకెగబ్రాకవలెను. ఎంతటియున్నతి అంతస్తులలో పారైనను తమపిల్లలను నిరభ్యంతరముగా పంపుట కిది ఇప్పుడు తగియున్నది.

ఇప్పటికి శ్రీ సర్ వేపా రామేశం పంతులు, జస్టిస్ బి. సోమయ్యపంతులు గార్లు తమమనుమలను, మనుమరాండ్ర నిందే చదివించుచున్నారు. రాగల సంవత్సరము ఈ ప్రాంతపు తెలుగు బిడ్డలందరిందే చేరి, కమిటీవారు స్థలవివరణమునకై కాళ్లు త్రొక్కుకొనునట్లు చేయుదురని ఆశించుచున్నాను. పూర్వాధ్యక్షులు కార్యదర్శులు నగు మేము శ్రీయుత చాగంటి సాంబశివరావుగారున్నూ, నేనున్నూ, కారణాంతరములచే స్థానికమునుండి మాపదవుల కొంతకాలము నిర్వహింపజాలమి, అందు శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణరావు, శ్రీపతి రామమూర్తి (అవ్వకేట్లు) గార్లను కమిటీవారెన్నుకొనియున్నారు. మేము కార్యాంతరములచే స్థలాంతరములకు వెళలుచున్నాము. మాధ్యానమంతయు నిందే యుండునని వేరుగచెప్ప నక్కరలేదు. ప్రస్తుతపు కార్యనిర్వాహకులు ద్విగుణీకృతోత్సాహములతో పనిచేయువారుగా కనుపడుచున్నారు. అంతేల? వారును కేవలమా పదవులయందుండలేదేగాని వారును ప్రారంభమాది దీనికొరకై మాకన్నమిన్నగా క్రిందుమీదపడుచున్నవారే. ఆంధ్రులకు స్థిరసంస్థల నిర్వహింపగల శక్తి ఈ సందర్భమున బాధింపదనియే నా దృఢవిశ్వాసము.

మున్ముందుగానే మనవిచేసినట్లు ఈ నగరమున జరుగవలసిన కృషికి, చిహ్నముమాత్రమే గావున యిది కేవలము మైలాపూరువారి బొమ్మరిల్లు కొనక నగరవాసు లెల్లరు దీని విషయమై గమనించవలెనని వేడుకొనుచున్నాను. చన్నపురికి ఏకార్యార్థమైనా వచ్చినా ఆంధ్రులెల్లా మ్యూజియం, అక్వేరియం, హైకోర్టు, లైటుహౌసు, ఎలక్ట్రిక్ టైలుబండి, ఫీలిప్సుపార్కు, వలెనే మైలాపూరు తెలుగుపాఠశాలనూకూడ చూడ దగ్గదముగా భావించి ఆశీర్వదింతురుగాకయని ప్రార్థించుచున్నాను!

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ పుష్య బ॥ ఏకాదశి
1941 సం॥ జనవరి 23 గురువారం

సు॥ ఏ రా 8-53 అనూ ప 11-27 వ సా 4-46 మొ 6-17 కు.

బ॥ ద్వాదశి 24 శుక్రవారం

సు॥ ద్వా రా 7-9 జ్యే ప 10-15 వర్జ్యంలేదు.

ఆంధ్రపత్రిక
1941 సం॥జనవరి 22-వ తేది
బుధవారము

గ్రంథాలయోద్యమము

గ్రంథాలయోద్యమ ప్రాముఖ్య మెట్టిదో, యీ యుద్యమస్ఫూర్తి యెటుల గలుగగలదో ఢిల్లీ గ్రంథాలయసంఘసభలో భారత ప్రధాన న్యాయమూర్తి సర్ మారిస్ గ్వయరు చెప్పిన మాటలు సరసములుగను అర్థవంతములుగను ఉన్నవి. గ్రంథాలయములు నిరక్షరత్వమును పోగొట్టుటకే గాక, నేర్చుకొన్న చదువును భాషాజ్ఞానమును వృద్ధి చేయుటకుపకరింపగలవనియు, అవి గ్రంథసముదాయము నొకచో సమకూర్చుటకేగాక విజ్ఞాన వ్యాప్తికి దోడ్పడుచున్నవనియు, ప్రాథమిక విద్యను నిర్బంధము జేసినపుడు గ్రంథాలయము లున్ననేగాని నేర్చుకొను విద్య అభివృద్ధికాదనియు, ఢిల్లీ రాష్ట్రములో ప్రతి గ్రామమునందును గ్రంథాలయములు వెలయవలెననియు వారు చెప్పిన యంశములు ఢిల్లీ గ్రంథాలయ ప్రచారకులే గాక వివిధ రాష్ట్ర గ్రంథాలయ ప్రచారకులును గమనింపదగి యున్నవి. ప్రచారకులే గాక యీయుద్యమాభిమానులును, ప్రభుత్వమును యీ యంశములను గమనించి యీ యుద్యమమునకు దగినంత ప్రోత్సాహము నొసంగుట దమ విధిగ గ్రహింపదగును.

విద్య, ఆరోగ్యము, పారిశుద్ధ్యములకై ప్రభుత్వము వ్యయము జేయుట కేమాత్రమును వెనుదీయరాదు. సర్ మారిస్ గ్వయరు చెప్పినట్లు విద్యకోసము చేయు వ్యయమును కుంచింపజేయుటకంటె తెలివి తక్కువపని యింకొకటుండదు. అయితే ఆ వ్యయము జేయుటలో యుక్తాయుక్తవిచక్షణ యుండవలసినదే. గ్రంథాలయములు విద్యావ్యాప్తి కుపకరింపగలవని ప్రభుత్వం వారంగీకరించునపుడు వానికి సంపూర్ణముగ విరాళములు నొసంగుచు ప్రతిగ్రామమునందును ఒక గ్రంథాలయ మేర్పడునటుల దోడ్పడవలెను. మద్రాసు రాష్ట్రప్రభుత్వము యేటేట కొన్ని గ్రంథాలయములకు యేవో పరతులమీద విరాళముల నొసంగుచున్నను వానియభివృద్ధిని ముఖ్యముగ నెంచి యీ యుద్యమవ్యాప్తికి దగినంతగా దోడ్పడుటలేదు. యుద్ధ కారణమును దైకొని నిర్లక్ష్యము చేయక ఢిల్లీ గ్రంథాలయసంఘము యీ యుద్యమమును అవిచ్ఛిన్నముగ నడుపుచు విద్యావ్యాప్తికి దోడ్పడవలెనని సర్ మారిస్ గ్వయరు హెచ్చరించినట్లే మన రాష్ట్రప్రభుత్వమును యుద్ధకారణములచే యీ యుద్యమమునకును విద్యావ్యాప్తికిని చేయవలసిన సహాయము నేమాత్రమును తగ్గించక పోవుటయే గాక యెక్కువ సహాయము చేయవలెనని కోరెదము.

ఈ యుద్యమవ్యాప్తికి ప్రజలును దోడ్పడవలెను. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము చేయుచున్న ప్రచారమునకు ముఖ్యముగ ఆంధ్రలోకము దోడ్పడకతప్పదు. ఈ యుద్యమ ప్రాముఖ్యమును దెలుసుకొని ధర్మాత్ములు యిందుకు సమయము వచ్చినపుడెల్ల సహాయము జేయుటను విధిగా నెంచవలెను. ప్రతిగ్రామమునందును ఒక గ్రంథాలయమును పఠనమందిరమును స్థాపించి పని చేయుట కష్టముగాదు. యువకులీ యుద్యమమున జేరవలెను. విశ్వవిద్యాలయవిద్య ముగియగనే తమ గ్రామములకు బోయినపుడు అక్కడను అచటి కందుబాటులో నున్న గ్రామములన్నింటియందును విద్యావ్యాప్తికి దాము చేయగల సేవనంతను జేయుచుండవలెను. గ్రంథాలయ పఠన మందిర స్థాపనమును ప్రధాన కార్యముగ గ్రహించవలెను. అపుడు యీ యుద్యమము సర్ మారిస్ గ్వయరుగారు దలంచినటుల చక్కని ప్రయోజనముల నీనగలదనుటకు సందేహము లేదు.

వేరుశనగ ధరలు

ఈ రాష్ట్రమున వేరుశనగ వ్యాపార పరిస్థితుల గురించి విచారణజేయుటకు వచ్చియుండిన గ్రిగరీ గారు, తమ నివేదికను భారతప్రభుత్వమువారి కందజేసినటులు దెలియుచున్నది. అందు వారెట్టిసూచనల గావించిరో వివరము లింకను వెల్లడి గాలేదు. కాని, వేరుశనగధరల నిలబెట్టుటకుగాను సాగు విస్తీర్ణమును తగ్గింపవలెననికూడ వారు సూచించియున్నటుల తెలియుచున్నది.

సాగువిస్తీర్ణమును తగ్గించుట రైతుయొక్క చిక్కుల నేమాత్రమును నివారింపజాలదను విషయమును మేమిదివరకు అనేకపర్యాయములు సూచించియుంటిమి. ప్రస్తుతము వేరుశనగ సాగుక్రింద నున్న భూమి, ఇతరపైరులకు అంత అనుకూలమైనదిగాదు. ఇంతకంటె లాభకరము గాకపోయినను, వేరుశనగతో బాటు ఆదాయము నొసగుయే యితర పైరును సాగుచేసుకొనుటకు వీలున్నను, రైతులు తమంతటదామే పైరు మార్చుకొందురు. దానినిగురించి, ప్రభుత్వము వారొక పెద్దపనిగ బెట్టుకొన నక్కరలేదు. సాగుతగ్గింపువలనపంటసరకునకు కొలదిగ హెచ్చుధరవచ్చినను, కొంత భూమిని బంజరుగా నుంచుకొనుటవలని గలుగు నష్టమును మరువరాదు. అందుచే ఈ యుపాయమువలన రైతుకష్ట మేమాత్రమును తీరదు?

వర్తకులు గోరుచున్నది, వేరుశనగకు, సరసమైన కనీస పుధర. ఇది, వ్యవసాయపు ఖర్చులపై నాధారపడియుండునుగాని, రాష్ట్రమునందలి సాగు విస్తీర్ణమునుబట్టి గాదు. ఈ విషయమును గమనించియే భారతప్రభుత్వమువారు బ్రిటిషుప్రభుత్వముతో రాయబారముల జరిపి టన్ను 1 కి 10 పౌనుల చొప్పున ధర నొసగునటుల కరారుచేయించిరి. ఆధర రైతునకు చెందవలెను. కాని, రైతుల దుర్బలస్థితిని అవకాశముగ గొని, ఆ ధరలను ఇచటి విదేశీయ యెగుమతి వర్తకులు కొట్టివేయుట న్యాయముగాదు. అటుల జరుగకుండ అడ్డువచ్చి, రైతునకు సరియగు ధర నిప్పించుట ప్రభుత్వమువారి కర్తవ్యము. చెరకుధరను నిర్ణయించినటులనే, వేరుశెనగ విషయమునను ప్రభుత్వమువారు ఎగుమతివర్తకులు రైతునకు చెల్లింపవలసిన ధరను గూడ నిర్ణయింపవలెను.

ఆపద్ధతివలన చాల చిక్కులు తొలగగలవు. ఈ రాష్ట్రమున ఉత్పత్తి యగు 32 లక్షల టన్నుల వేరుశనగలో ఎగుమతియగునది $8\frac{1}{2}$ లక్షల టన్నుల పప్పు మాత్రమేయైనను, ఈ ఎగుమతిధరల ననుసరించియే, దేశమునవినియోగపడుమిగత సరకుయొక్క ధరలుగూడ నిర్ణయమగుచున్నవి. అందుచే, ఎగుమతిదారులు, సరసమగు వెలలు చెల్లించుచుండునెడల, దేశమున గలమిగత సరకునకు గూడ అట్టిధరయే పలుకును. కనుక ఎగుమతి యగు సరకెంత స్వల్పమైనను గూడ వాని ధరలు మాత్రము సరసముగ నుండునటుల జూచుట కర్తవ్యము. ఇందుకవసరమగుచో సరకునుప్రభుత్వము వారే స్వయముగ కొని బ్రిటనునకును ఇతరదేశములకును ఎగుమతి చేయుటకు గూడ సిద్ధపడవలెను.

రుమేనియా అల్లడి

రుమేనియాలో జరుగుచున్న అల్లరులు, హిట్లరుకు చాల ఆందోళన గలిగించుచుండవలెను. జర్మను మిలిటరీ మిషనునభ్యుడగు మేజరు డియెరింగును బహిరంగముగ హత్య జేయుట, స్వల్పమగు విషయము గాదు. రుమేనియాలో జర్మను ఆక్రమణను ఏమాత్రమును సహింపని యుద్యమ మొకటి ప్రజాసామాన్యమున తీవ్రముగ వ్యాపించియున్నదనుటకు ఇంతకంటె నిదర్శనముండజాలదు. సామాన్యముగ జర్మను అభిమానులగు ఐరన్‌గార్డులయందు గూడ చాలమంది జర్మను ఆక్రమణను సహించుటలేదు. ఈ యాక్రమణ శాశ్వతమైపోవు నని వారి భయము. వీరికితోడు, రుమేనియా యందలి కమ్యూనిస్టులకు గూడ జర్మను ఆధిపత్యము కంటకముగ నున్నది. ఇతరవిషయములయందీ యుభయులు నెంతప్రతికూలురైనను, జర్మనుల ద్వేషించుటలో మాత్రము ఒక్కటే.

డియెరింగు హత్యను ఒక గ్రీసు జాతీయునికి అంటగట్టుట జూడ, రుమేనియనుల ప్రాతికూల్యమును ప్రపంచమునకు వెల్లడియగుటజర్మనీ కిష్టములేక దాచిపెట్టుచున్నదని స్పష్టమగుచున్నది. రుమేనియాలోని గ్రీకుల బాధించుటకు వారీయవకాశము నుపయోగించుకొనవచ్చును. జర్మను అధికారులు రుమేనియాలోనున్న ఆమాత్రపు ప్రాతికూల్యమును గూడ శిథిలమొనర్చి పూర్తిగ ఆక్రమించుటకు తీవ్రమగు చర్యలకు గడంగవచ్చును. ఒక వైపున బాల్కనులలో ప్రవేశించి గ్రీసువై బడగోరుచున్న జర్మనులకు రుమేనియాలో తమకు ప్రాతికూల్యమును ంచుకొనుట అపాయకరము. అది తమ సైనిక సన్నయి మార్గమున కుపద్రవకరము గావచ్చును. ప్రస్తుతము దేశీయాంగమంత్రిగ నున్న వెట్రోవిసెస్ సేనానిని తొలగించి, పాపిస్కూ సేనాని నా పదవికి నియమించుట తీవ్రమగు నిర్బంధవిధానమును సూచించుచున్నది. జర్మను లీవిధముగ నచటి తుదకు తమ ఆధిపత్యమును నెలకొల్పుకొన గల్గినను, రుమేనియాలో వారి కెట్టిశాంతియు లభింపజాలదు.

ఇటాలియను సైన్యమునకు జర్మనునాయకత్వం

ఇటలీకోర్కెలను ఫ్రాన్సు సఫలపరచునట్లు చూచుట

సమష్టిగా యుద్ధము సాగించుట

హిట్లరు-ముస్సోలినీ సమావేశంలో నిర్ణయమైన సంగతులు

బ్రిటనుపైన విజృంభింపవచ్చును

లండను, జనవరి 21:— హిట్లరు ముస్సోలినీ సమావేశమునుగురించి రూటరు విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:-

"ఈసమావేశము అతి ముఖ్యమైనదనియు తత్ఫలితంగా త్వరలో గొప్పసంఘటనములు జరుగనున్నవనియు, ఇటలీ జర్మనీల ప్రముఖులు విరివిగా ప్రచారముచేయుచున్నారు. బ్రిటనును ఓడించుటకు తగ్గ కార్యక్రమము కూడ నిర్ణయమైనట్లు వారు తెలుపుచున్నారు. ఇటువంటి బెదిరింపులు క్రొత్తగావు.

జర్మనీ తెలిపిన కార్యక్రమము ఇటలీ ఆమోదించియుండును

సమావేశస్థలము జర్మనీలోని బర్చ్‌టెస్గాడెను అని తెలియుచున్నది. హిట్లరు దగ్గరకు ముస్సోలినీ పోవలసి వచ్చినట్లు ఇందువల్ల స్పష్టమగుచున్నది. ముస్సోలినీ సైనికసహాయ మర్థించి యుండును. అట్టి స్థితిలో జర్మనీ తెలిపిన కార్యక్రమమును మారాడకుండ ఆమోదించి యుండును.

ఇటలీ కోర్కెలను సంతృప్తి పరుచుట

ఇటలీ, ఫ్రాన్సుదగ్గర నుండి రాబట్టుకొనదలచిన రాజ్యభాగము ఇటలీకి ఇప్పించి సంతృప్తి పరుచుటకు జర్మనీ ఉద్దేశించియే, అందుకు లోబడునట్లు ఫ్రాన్సుతో సంప్రదింపులు ముందుగా జరిపియుండెనని తెలియుచున్నది..

సైనిక నాయకత్వము

ఇటాలియను సేనలకు జర్మను సేనల ఒకే అధికారవర్గము ఉండవలెనని జర్మనీ చేసిన సూచనకు ఇటలీ అంగీకరించినట్లు తెలియుచున్నది. ఇటాలియను సైన్యము జర్మను నాయకత్వము క్రింద నడువలసి యుండుననుటే ఈపరతుయొక్క నిజార్థము.

బ్రిటనుపైన దండెత్తవచ్చును

బ్రిటనుపైన దండెత్తుటకుగాని, వేరే ఎట్టి సాహస కార్యమైన చేయునపుడుగాని పైపరతు జర్మనీకి చాలా అక్కరకు వచ్చును. బ్రిటనుపై దండయాత్ర సలుపుటకు యోచన జరిగియుండవచ్చును. త్వరలో అట్టి ప్రయత్నమింకొకటి జరుగవచ్చునుగాని ఫలితము అనుకూలముగా నుండునను ధైర్యం హిట్లరుకు అతని పూర్వానుభవమువల్ల కలుగనేరదు. చాలాభయముతోను, నెనుబాటుతోను ఇట్టిప్రయత్నమును అతడు ప్రారంభించును.

బాల్కనులలో విజృంభణము గ్రీసుపై దండయాత్ర?

బాల్కను రాజ్యములపై విజృంభణకు ఒక కార్యక్రమము ఈ సమావేశములో తయారై యుండవచ్చును. రుమేనియాలో హిట్లరు 500 విమానములుంచెను. వీటిని బహుశః గ్రీసుపైకి పంపవచ్చును.

భూమి మీద రెండు వైపులనుండి శత్రువు నెదుర్కొనవలసి వచ్చునో అనగా రష్యా కూడ జర్మనీపై యుద్ధము ప్రకటించునో కాపుదలగా ఆ విమానములను ఉంచినను ఉంచియుండ వచ్చును. ఏదియు రూఢిగా చెప్పుటకు వీలులేదు.

జర్మను విమాన సన్నాహము

బ్రిటనుపై విమానదాడులు పలుచబడినవి ఈ విమానముల చోదకులకు గోరింగు గారు ఇప్పుడు విశ్రాంతి యిచ్చుచున్నారనియు, బ్రిటనుపై దాడి సలుపు విమానముల సంఖ్య తగ్గుటకు ఇదియే కారణమనియువిజ్ఞులు తెలుపుచున్నారు. ఈ విమానములకు తగు మరమ్మతులు చేసి ఇకముందు బ్రిటనుపైన దెబ్బతీయునపుడు జర్మనీ ఉపయోగించును. కాని అప్పటికి బ్రిటిషు విమానబలము హెచ్చుననియు రాత్రిపూట విమానదాడులకు తగిన ప్రతిక్రి

(6-వ పేజి చూడుడు)

రుమేనియాలో దారుణ విప్లవము

ప్రధానమంత్రి అసమర్థత

లండను, జనవరి 22:— రుమేనియాలో పరిస్థితులు అతిదారుణముగా ఉన్నవి. రుమేనియానుండి టెలిఫోను వార్తలు వచ్చుటలేదు. అవి ఛేదింపబడినవి. వచ్చినవార్తలు పరస్పరవిరుద్ధంగా ఉన్నవి. రుమేనియాలోని విప్లవపరిస్థితులనుశాంతింపజేయుటకు రుమేనియా ప్రధాని అంటొనెస్కూగారు అశక్తులైయున్నారు.

పెట్రో విసెస్కూ బర్తరపు చేయబడెను. నాజీ విద్యార్థులు బర్తరపు చేయబడిరి. కాని, భవనంలోనుంచి పోలేదు. వేయిమంది విద్యార్థులు మరఫిరంగులతో ధిక్కరించిరి. పోలీసులు జోక్యం కలుగజేసికొనిరి. రెండు ఫిరంగి మోటార్లు ప్రయోగింపబడెను. తీవ్రవాదులే గెల్చిరి. సైనికులు వెడలిపోయిరి. ఇద్దరు విద్యార్థులు మరణించగా వారి గౌరవార్థం వీధులలో చాలామంది యువకులు జోహారు చేసిరి. లీజియనరీ అయిరన్ గార్డుల ప్రధాన కార్యస్థానమైన "గ్రీను హవుసు" అను భవనమును ముట్టడించవలెనని జనరలు అంటొనిస్కూగారు ఉత్తరువు చేసిరి. లీజియనరీ క్లబ్బులు కూడా ముట్టడింపవలెననిరి. కార్మికులు కర్షకులు అందరు లీజియనరీ గార్డులపక్షము చేరిరి. వారి సంఖ్య పెరిగింది. ముఖ్యనగరమైన బుఖారెస్టునగరంలోని రేడియోస్టేషను మంగళవారం సాయంకాలం విప్లవకారులచే ఆక్రమింపబడెను.

గత 24 గంటలలోను రుమేనియాలోని అనేక ప్రాంతములలో రోషావేశములతో ఆర్భాటమును చేయుచున్నారు. తుపాకులు కాల్చబడుచున్నది. చాలామంది మరణించిరి. అని రుమేనియా నుండి స్విజర్లాండుకువచ్చిన ఒకవిదేశీయ రాయబారి తెలియజేయుచున్నాడని స్విజర్లాండునుండి అమెరికాలోని న్యూయార్కు టైమ్సు పత్రికకు వార్త వచ్చినది.

రసికత్వము-లలితకళలు

శివశంకరశాస్త్రిగారి ఉపన్యాసం

లా కాలేజి ఆంధ్రవారోత్సవం

మదరాసు, జనవరి 22:— కల్చరు అంటే సరియైన పర్యాయపదం సంస్కృతంలో కాదు తెలుగులోకాని చెప్పడం కష్టం. అయినా ఉత్పన్నత, లేక రసికత్వంఅంటే సరిపోతుంది. లలితకళలన్ని నేర్చియుంటే రసికత్వం అలవడుతుంది.

అని శ్రీ తల్లావజ్జల శివశంకరశాస్త్రి సాహితిసమితి సభాపతిగా రుని న్న సాయంకాలం, లా కాలేజి ఆంధ్రవారోత్సవం సందర్భమున ఉపన్యసిస్తు దెలిపిరి. సభకు శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రిగారు అధ్యక్షతవహించిరి.

శివశంకర శాస్త్రిగారు, ముందుగ, ఆంధ్ర విద్యార్థులీ ఉత్సవములు జరుపుచున్నందుకు అభినందించుచు, రుషికుల్యానుండి కంచి వరకు మనదేయనియు, సైసర్గిక పరిస్థితులు తెలియనివారు మదరాసు మనదికాదని వాదించు చుందురని యు, రాష్ట్రప్రాప్తికై కాంగ్రెసువారేగాక తీరుబడిగల యితరులు గూడ ప్రయత్నించు చుండవలెననియు కోరిరి.

"ఉత్పన్నత - సౌందర్యము" అన్నది ప్రకృతివిషయం. ఇంగ్లీషులో కల్చరుఅండు ఆర్టు అంటే అదే. రసికతా సరసతా అంటే గూడ సరిపోతుంది. ఏదో యొకవిద్యయందు ప్రావీణ్యుడైనా వాడు రసికుడు కానేరడు. దౌర్భాగ్యవశాన రసికుడన్నా సరసుడన్నా చెడు అర్థాలు వాడుకలోకివచ్చాయి. లోకంలో జరుగుతున్న విషయాలన్ని గమనించకపోతే అదోలోపంగా పరిణమించును. లా బాగా చదివి, వాఙ్మయం బాగా ఎరుగుదుముగదాయని సంతృప్తిపడరాదు. పరీక్షలకు అనవసరమయినా అనేక విషయాలు నేర్చుకొని, రమణీయ వర్తనము అలవరుచుకోవలెను. అదియే రసికత్వం. రసికతకు ప్రధానమైనవి లలితకళలు.

లలితకళలు

వాస్తుశాస్త్రం, చిత్రలేఖనం, కవిత్వం, సంగీతం, యీనాల్గు లలితకళలు. వీటిలో పైచెప్పిన వరుసక్రమంలో ఒకదానికన్న రెండవదానికి ప్రాధాన్యత హెచ్చు. వాస్తుశాస్త్రం ఘనపదార్థాలతో సంబంధించిందికాబట్టి అన్నిటికన్న తక్కువది. తరువాత చిత్రలేఖనం. దానికి కొన్ని పరికరాలు, భావం అవసరం. కవిత్వం అర్థంతోను, శబ్దంతోను కూడుకొన్న కంటికి కనబడని భావములతో సంబంధించినది. కావున, చిత్రకళకన్న హెచ్చుగ పరిగణింపబడును. అన్నింటికన్న ప్రధానమయినది సంగీతం. అది కేవలం ధ్వని ప్రధానమయిన విద్య. ఆనందం కలిగించేది.

ఈ లలిత కళలు త్రివిధములగు మాలిన్యాలను పోగొట్టుతాయి. శారీరక మాలిన్యం, వాఙ్మానసమాలిన్యం, మానసిక మాలిన్యం మనుష్యునికి గలవు. మొదటి దాన్ని నిర్మూలించుటకు వైద్యశాస్త్రం రెండవదానికి అపశబ్దంలేనిమహాభాష్యములు, మూడవదానికై యోగశాస్త్రములను మన పూర్వీకులు వ్రాసియున్నారు. అవి నేర్చియుండి సర్వ మాలిన్య నిర్మూలనమునకు కృషి జేసినచో మనిషి పురుషోత్తమ యోగాలకు అర్హుడవుతాడు.

ఆంధ్రులు, ఆంధ్రత్వం

ఆంధ్రులు తుమ్మెదలలాంటివారు, ఇతర జాతులు భాషల వారందరిలోని మంచి తీసుకుంటారు. అనేక రకాలవారి సమూహంలో గుజరాతీలను, బెంగాలివారిని, అరవవారిని పోల్చవచ్చును గాని ఆంధ్రులను పోల్చలేము. ఇతరుల వేషభాషల అనుకరణం మన వారికి ఎక్కువ. అది పోవాలి. పచ్చపుచ్చులవిడచి కచ్చ కట్టవలసే అందంగా ఉంటుంది. అదియే ఆంధ్రులకు సహజమైన కట్టుతీరని చెప్పుటకు శిల్ప నిదర్శనములు గలవు.

ఇక భాషావిషయంలో రాయలసీమ వారు నెనుకబడ్డారను భ్రమ తొలగాలి. వారు వాడే భాష గ్రంథాలలో నుండదగ్గదే. మనుచరిత్ర, వసు చరిత్ర అక్కడ పుట్టినవే. ఆ ప్రాంతాలభాష నేను యిపుడు వాడుట ప్రారంభించితిని. కొన్ని మాండలీకాలు ఉంటాయికాని, ఆంధ్రులందరి భాషఒక్కటే. రాయలసీమ అనుపదం నాకు నచ్చలేదు. కృష్ణదేవరాయ లాంధ్రుడా యన్నదొక సందేహం. అతడు మనలను జయించేడు కనుక శత్రువే. అనిపేరన ఆ ప్రదేశాన్ని పిలుచుట కంటే, "మహాంధ్రం" అంటే బాగుంటుంది. ఆంధ్రులు యితరభాషలవారు జాతులవారితో మినుగుల్లో మట్టి చెడ్డలలాగ కలిసిపోకుండా, హృదయంలో ఆంధ్రత్వం కలిగి ప్రత్యేకత కాపాడుకోవాలి. అందుకు యిట్టి ఆంధ్రవారోత్సవాలు తోడ్పడుతాయి.

ఆంధ్ర గాయకులు హిందుస్థాని సంగీతాన్ని అనుసరించి కర్నాటక సంగీతాన్ని యీ సడిస్తూ ఉంటారు. ఆంధ్రగానాన్ని చిరస్థాయి చేసినవారు కర్నాటకులు గావున దానికి కర్నాటక సంగీతమని పేరు వచ్చింది. కర్నాటకసంగీతం కసరత్తుపంటిదైనా, అరగంటలో విసుగుపుట్టించేదికాదు, కనుక దానినే అనుసరించుటమంచిది. చిత్రకళలోగూడ మనవారు యోగ్యులనేకు

(6 వ పేజీ చూడుడు)

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

ఈ సంవత్సరం దేశం అంతటా జనాభా లెక్కలు తయారుచెయ్య బోతున్నారు ప్రభుత్వంవారు. జనాభా లెక్కల ప్రాముఖ్యం ప్రత్యేకంగా చెప్పనవిలేదు. వీటి కోసం ప్రభుత్వం వారు యాభైలక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో పోల్చిచూస్తే ఇండియా అంతటి విస్తీర్ణం కలిగిన దేశంలో, ఇన్నేసి భాషలూ, ఇన్నికులాలూ, ఇన్నిమతాలూ వుండే దేశంలో, యీ బైలక్షలూ లెక్కకాదు. ప్రభుత్వంవారి ఏర్పాట్లు ఎంత అసమగ్రమైనప్పటికీ, ప్రజల సహకారం సంపూర్ణంగా వుంటేనేకాని ఈపని నిర్విఘ్నంగాను, నిపుణంగాసూ కొనసాగటం అసంభవం.

* * *

1931 లో తీసిన జనాభా లెక్కల్లో అనేకమైన లోపాలు జరిగాయి. అప్పటి కాంగ్రెసు విధానాన్ననుసరించి కాంగ్రెసువారు జనాభా లెక్కలను బహిష్కరించవలసిందని ఆజ్ఞాపించటం చాత హిందువులు మొదలైన కొన్ని ప్రత్యేక సంఘాలకు ముఖ్యంగా అన్యాయం తప్పలేదు. ఈ సారి కాంగ్రెసువారు నిషేధం తొలగించటం మెచ్చుకోదగినపని. వంగరాష్ట్రంలో రామానందచటర్జీ ప్రభృతులు కూడా ఎన్యూమరేటర్లుగా చేరారు. మన రాష్ట్రంలోనూ ప్రజలందరూ జనాభాలెక్కలు సమగ్రంగానూ, లోపరహితంగాను సమకూర్చటానికి తోడ్పడతారనిమ్ముతున్నాం.

* * *

బాల్య వివాహ నిషేధ శాసనాన్ని కొచ్చిన్ సంస్థానంవారు రూపొందించి తమ సంస్కరణ సుముఖత్వాన్ని ప్రకటించుకున్నందుకు అభినందనాలు. హైద్రాబాదుకు ఈ కీర్తి తక్కకపోయినే అని మాత్రం విచారం.

* * *

రాయవెల్లూరులో సత్యాగ్రహుల అరెస్టు సందర్భంలో సమావేశమైన జనాన్ని పోలీసువారు లాఠీప్రహారణాలతో తరుమగొట్టారు. ప్రభుత్వంవారి ప్రకటనను బట్టి పన్నెండుమందికి దెబ్బలుతగిలాయి. తొమ్మిదిమందిని ఆస్పత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. ఐదుగురికి బలమైనగాయాలు తగిలాయి.

* * *

లాఠీఛార్జి చేసినప్పుడల్లా పోలీసువారేదో వొకసవం చూపకుండాపోరు. జనసమూహంలోనించి ఎవరోకొందరు పోలీసులపైన రాళ్లు విసిరారనీ, పోలీసువారిలో 'ఒకరికి' స్వల్పమైన గాయాలు తగిలినవనీ ప్రభుత్వంవారి ప్రకటనలో వుంది. రాళ్లు రువ్విన సంగతిని ఆ సమయంలో అచ్చటనే వున్న పౌరప్రముఖులెవ్వరూ ధ్రువపరచటం లేదు. రాళ్లు విసరటంచాత దెబ్బలు తగిలిన పోలీసువారు ఒకరా యిద్దరా అన్న విషయమే ప్రభుత్వంవారు నిశ్చయించి చెప్పలేకుండా వున్నారు. ఒకవేళ అదీ నిజమే అనుకున్నా 'స్వల్పమైన' గాయాలేకదా ఆ వొకరిద్దరికి తగిలినవై నా? నిరాయుధులైన ప్రజలను చెల్లిపొమ్మనటానికి ఇంత అట్టహాసం, ఇంత బాహుబలప్రదర్శనం కావలసివచ్చిందా?

* * *

తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడు సూచించినట్టు ప్రజలు కూడా ఇలాంటి సందర్భాల్లో జాగ్రత్త పడవలసిన అవుసరం లేక పోలేదు. సత్యాగ్రహుల అరెస్టు, విచారణల సమయంలో అనవసరంగా ప్రజలు గుమికూడటమూ, అకారణమైన ఇలాంటి సంఘర్షణలకు యెడమివ్వటమూ ఇంతట్నుంచైనా లేకుండా పోవాలి.

* * *

విద్యాప్రబోధానికి ఫిలిం ఎంత ప్రయోజనకారో గ్రహించినందుకు బొంబయి ప్రభుత్వంవారిని అభినందించవొచ్చు. బొంబయిరాష్ట్రం అంతటా ప్రతిపల్లెటూళ్లో కూడా సినిమా ప్రదర్శనాలు జరపటానికి వీలయ్యే ఒక విధానాన్ని బొంబయిప్రభుత్వంవారు ఈవారంనించీ అమలు జరపబోతున్నారు. చిన్నచిన్న ప్రొజెక్టర్లను నూరింటిని బొంబయిరాష్ట్రంలో వివిధ జిల్లాల్లోనూ పంచిపెట్టున్నారు. వీటిని అన్ని జిల్లాల్లో వూరూరా తిప్పుతారు.

* * *

వ్యవసాయం, గృహపరిశ్రమలు, పశుపోషణ, ఆరోగ్యం, ఘరపారిశుద్ధ్యం మొదలైన వివిధ విషయాల్లోనూ, పల్లెటూరి ప్రజలకు కావలసిన యాపద్విషయాలూ సినిమాచిత్రాలద్వారా ప్రబోధం చేస్తారు. నెలకు రెండేసి మార్లు చిత్రాల కార్యక్రమం మార్చుచేస్తూంటారు. భారత ప్రభుత్వంవారిచేత నియమింపబడిన ఫిలిం అడ్వైజరీ బోర్డువారి సహకారంతో ప్రభుత్వంవారీ విధానాన్ని అమలు జరుపుతున్నారు కూడాను.

* * *

రష్యా మొదలైన దేశాల్లో ఫిలింలద్వారా జరుగుతోందే ప్రచారం అంతా యింతా అని చెప్పటానికి వీల్లేదు. కేవల వినోదంతోనేమే కాకుండా వివిధ విషయాల్లో విజ్ఞాన వ్యాప్తికి ఈ ఫిలింకళను మించిన సాధనం మరొకటి కన్పించటం లేదు. తక్కిన పాశ్చాత్య దేశాల్లో ప్రభుత్వాలు స్వయంగా ఫిలిం పరిశ్రమను నిర్వహించకపోయినా విజ్ఞానదాయకంగా వుండే ఫిలింలను చాలావరకు ప్రోత్సహిస్తూ వున్నాయి.

* * *

భారతదేశంలో ఈ పరిశ్రమకు సహాయం చేయవల్సిందని ఎన్నేండ్లుగానో నెత్తినోరు బెట్టుకుని కొట్టుకుంటున్నా ప్రభుత్వం విన లేదు సరిగదా, ఏదేశంలోనూ లేని విపరీతమైన పన్నును మనదేశపు ఫిలింపరిశ్రమ మీద విధించింది. అంచేతనే మన దేశంలో ఫిలింపరిశ్రమ— తెలివి తేటలకు కొదువ లేకపోయినా—ధనాభావంవల్ల ఇతర దేశాలతో తులతూగలేకపోయింది.

* * *

ఈ పరిస్థితుల్లో బొంబయిప్రభుత్వంవారు యుద్ధసమయం అనికూడా లెక్కచెయ్యకుండా రాష్ట్రంఅంతటికీ, గ్రామసీమలకుకూడా వ్యాపించే ఇలాంటి విధానాన్ని ప్రారంభించటం ప్రశంసనీయమే. అందులోనూ నూటికి పదిమందికిపైన అక్షరాస్యులు లేని మనదేశంలో ఫిలింలద్వారా విజ్ఞానం వెదచల్లటంలో వున్న ప్రాముఖ్యం ఎంత వర్ణించినా అతిశయోక్తి అనిపించుకోదు.

* * *

ప్రస్తుతం ప్రపంచవ్యవహారాల్లో అన్నిటికంటే యుద్ధవార్తలే ప్రధానస్థానం ఆక్రమించుతూన్న కారణం చేత సినిమాల్లో కూడా సంగ్రామ విశేషాలు ప్రదర్శించటం తప్పనిసరి అవుతూంది. అయితే, కేవల విజ్ఞానవ్యాప్తి కోసం వుద్దేశింపబడిన ఈ ఫిలింలు అందునిమిత్తమే వినియోగం కావాలిగాని ప్రభుత్వం వారు వీటిని తమ యుద్ధ ప్రచారం నిమిత్తము నెలకొల్పారన్న అనుమానానికి ఆస్పదం కారాదు.

* * *

బొంబాయి ప్రభుత్వమువా రుద్యమించిన ఈ పనికి అసలు భారత ప్రభుత్వమువారే పూనుకుని అన్ని రాష్ట్రాల్లో కూడా ప్రారంభించి వుంటే సర్వోత్తమంగా వుండేది. అదిలేనప్పుడు అధమపక్షం మనమద్రాసు ప్రభుత్వంవారింతటనైనా బొంబయి ప్రభుత్వంవారి నాదర్శంగా పెట్టుకొని వారి ననుసరించటం సుడ్డిలో మెల్ల అనిపించుకుంటుంది.

అమెరి యుద్ధంలో దిగుట బ్రిటనుకు లాభకరమా?

బ్రిటిషు ప్రభుత్వాధికారులలో అభిప్రాయభేదము

బ్రిటనుకు సమకూరుచున్న ఆయుధసహాయము తగ్గునని కొందరిభయము

విదేశాంగ వ్యవహార స్థాయిసంఘమునెదుట కెన్నడీగారి సాక్ష్యము

యుద్ధములో విషమఘట్టము సమీపించు సూచన కనుపింపదు

సంయుక్త రాష్ట్రీయులు, బ్రిటను పక్షమున యుద్ధములో దిగుచో, బ్రిటనుకు ఆదేశము ఇప్పుడు పంపగలుగుచున్నంత యుద్ధసామగ్రి పంపగలిగియుండదని బ్రిటిషు మంత్రులలో కొందరు అభిప్రాయపడు చున్నారనియు, ఈ విషయమై వారిలో ఏకాభిప్రాయము లేదనియు అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళశాఖా కార్యదర్శి యగు కెన్నెడీగారు ఆయుధసహాయపు బిల్లును గురించి ప్రతినిధుల సభయొక్క విదేశాంగ వ్యవహారస్థాయిసంఘము నెదుట నేడు సాక్ష్య మిచ్చుచు బయటపెట్టిరి.

వాషింగ్టను, జనవరి 21:—

ఆయుధ సహాయపు బిల్లునుగురించి కెన్నెడీగారు నేడు సాక్ష్య మిచ్చుచు నిట్లు తెలిపిరి:—

"అమెరికాసంయుక్తరాష్ట్రీయులు యుద్ధములో దినసెడల యుద్ధమును పట్టుదలతో నిర్వహించి బ్రిటనుతో కలసి విజయము సాధింపగలుగును, అని బ్రిటిషు మంత్రులలో కొందరు భావించుచుండగా ఈదేశము యుద్ధములో దిగుచో, బ్రిటనుకు ఇప్పుడు పంపగలుగుచున్నంత యుద్ధసామగ్రిని పంపగలిగియుండదనియు, యుద్ధసామగ్రిలో హెచ్చుభాగము తానే వినియోగింపవలసివచ్చుననియు కొందరు భయపడుచున్నారు. మనము యుద్ధములో దిగుట బ్రిటనుకు శ్రేయస్కరమా, దిగకుండుటయే శ్రేయస్కరమా అను విషయమై వారిలో అభిప్రాయభేదమున్నది."

యుద్ధములో విషమఘట్టము సమీపించుసూచన లేదు

అరువది డెబ్బది రోజులలో యుద్ధము విషమమగునా అని స్థాయిసంఘసభ్యులడిగిన ప్రశ్నకు ఇట్లు జవాబుచెప్పిరి:—

"ఈ సందర్భములో ముఖ్యముగా ఒక్క విషయము మనము గుర్తెరుగవలెను. డన్‌కిర్కునుండి జనుకకుమరలి బ్రిటనుకు పోవుచున్న బ్రిటిషుసేనను నాశనము చేయకుండ వదలిపెట్టుటయు ఇన్నాళ్ళుగా దాడి సలుపుచుండియు బ్రిటనులోని పరిశ్రమల కెన్నడగ్గనష్టము కలిగింపలేక పోవుటయు చూడగా, జర్మను విమానబలము చాలా సామాన్యమైనదిగా నున్నదని తేటపడును. జర్మనులు బ్రిటిషువారికన్న విమానయుద్ధములో ఆధిక్యత సంపాదించుచో ఏ నిమిషమున నైనను బ్రిటనుకు ఉపద్రవము విషమస్థితి తటస్థించవచ్చును. కాని ఇంతవరకు జర్మను విమానముల ఆధిక్యత ఒక్కమారైనను ఋజువు కాలేదు."

బ్రిటను యుద్ధాశయములు

తరువాత బ్రిటనుయుద్ధాశయము లేవియో తెలియునా అని స్థాయిసంఘసభ్యు లడుగగా తమకు తెలియవని కెన్నెడీగారు చెప్పిరి. బ్రిటనుయొక్క యుద్ధాశయములు తెలియనిది, బ్రిటనుకు సహాయము చేయరాదు- అని స్థాయిసంఘసభ్యులలో ఫిష్‌గారు సూచించగా, ఆ సూచన తమ కర్థమగుట లేదనియు, విదేశాంగ వ్యవహారశాఖ కాసూచన చేయవలెననియు జవాబు చెప్పిరి.

"బ్రిటనుకు మన దేశము చేయవలసినంత సహాయము చేయుటలేదని బ్రిటిషు ప్రభుత్వాధికారులలో కొందరి అభిప్రాయ మైయున్నది" అని వారు చెప్పిరి.

ఫ్రిష్‌గారడిగిన ఇంకొక ప్రశ్నకు బదులు చెప్పుచు యూరోపులోని ఆక్సిసు రాజ్యములపై బ్రిటను తోపాటు దండెత్తి బ్రిటనుకు సహాయము చేయునట్లు అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వము వారెప్పుడును ఇంతవరకు తెలుపలేదనియు, అట్టి ఆశలను పురికొల్ప లేదనియు నెరిగించిరి.

బ్రిటనులో సోషలిజం వృద్ధి

బ్రిటను సోషలిస్టు దేశముగా మారుచున్నదా అని ఫిష్‌గా రడిగిరి. కార్మిక పార్టీ, సోషలిస్టు పార్టీ ఎక్కువ బలపడుచున్నవనియు, సోషలిస్టు సిద్ధాంతములకు కొంత ప్రాబల్యము కలుగుచున్నదనియు, ఈ మార్పు తాత్కాలికమైనది కాదనియు, పూర్వపు పరిస్థితు లచ్చంగా తిరిగి నెలకొనుట అసంభవ మనియు తమ అభిప్రాయమును కెన్నెడీగారు తెలియ జేసిరి.

కసాలాతర్వాత టెస్సినీ, సాబ్దరాటు ఆక్రమణ

ఎరిట్రియాలో బ్రిటిషు సైన్యగమనము దండయాత్రగాదు

ఇటాలియనులను పారిపోవజేయుటకే చర్యలు

రోమ్, జనవరి 21:—

కసాలా పరిత్యాగమును ఇవాళటిఇటాలియను హైకమాండు ప్రకటనలో ప్రకటించారు. కసేనియా, వలోనాపై బ్రిటిషు విమానదాడులు జరిగినట్లు తెలిపారు. గ్రీకు రంగంలో మామూలు గస్తీసంచలనము జరుగుచున్నదన్నారు. సైరినీకాలో టూబ్రూకుచుట్టూ ఫిరంగులు, శత్రుసైన్యములు పనిచేస్తున్నవన్నారు. కొంతనష్టము కలిగెందన్నారు.

టెస్సినీ, సాబ్దరాటు ఆక్రమణ

లండను, జనవరి 21:—

కసాలకు ఆగ్నేయమున నున్న టెస్సినీని, ఈశాన్యమున నున్న సాబ్దరాటును బ్రిటిషు సైన్యములు ఇప్పుడు ఆక్రమించి, ఎరిట్రియాలోనికి నడుస్తున్నవి.

ఈ చర్యల అర్థము

ఈ రంగంలో ఇప్పుడు బ్రిటిషువారి యుద్ధ చర్యల నిండు యెత్తున జరిపే దండయాత్రగాదు. ఇటాలియనులను పారిపోవజేయుటకు చేసిన యెత్తులు అని లండను అధికారబృందము లంటున్నారు.

పారిపోవుచున్న ఇటాలియనులు రెండు డివిజనులకు తక్కువలేదు. వారిని పగలు రాత్రి బ్రిటిషు స్వల్ప కవచిత దళములు, మోటారు సైనికులు తరుముచూ, కసాలాకు తూర్పున 30 మైళ్లు చేరారు. ఈ వేటలో ఇండియన్, సుడానీ, బ్రిటిషు సైనికులు పాల్గొంటున్నారు. ఇటాలియనులు సరిహద్దుకు 100 మైళ్ల దూరమున నున్న ఆగర్డాటు సైపునకు పారిపోవుచున్నారు. ఎరిట్రియా లోని ఏకైక రైలుమార్గమునకు ఆగర్డాటు అంత్యస్థానము. ఎర్రసముద్రం కోసావద్దనున్న మసావాకు సరిహద్దుకు ఆగర్డాటు ఒక్కటే వార్తామార్గము.

రష్యా-అమెరికాసఖ్యము

ఎగుమతి నిషేధమును అమెరికా తొలగించుట

ఆరునెలల సంప్రతింపుల ఫలితము

ముందుముందు సఖ్య మింకను వృద్ధియగు సూచన

వాషింగ్టను, జనవరి 21:—

రష్యా ఫిన్లాండుపై దండెత్తినసమయమున అట్టిచర్యకు అనుమతి నూహించునిమిత్తము, అమెరికా సంయుక్తరాష్ట్రీయులు విమానములు, విమానభాగములు రష్యాకు ఎగుమతి కారాదని నిషేధించెను. ఆ నిషేధమును ఇప్పుడు తొలగించినట్లు అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు ప్రకటించిరి.

అచ్చటి రష్యనురాయబారికి ఈ సంగతి తెలియచేసిరి. ఈనైఖరి మార్పు ఆరు నెలలుగా జరుగుచున్న సంప్రతింపుల ఫలితము. ఆరు నెలలుగా రష్యారాయబారిదుమానీస్కి గారు విదేశాంగవ్యవహారశాఖయొక్క సహాయకార్యదర్శితో, ఇరుదేశముల స్నేహాభివృద్ధికొరకు సంభాషణలు జరుపుచుండిరి.

లైసెన్సులేకుండ బయటిదేశములకు ఎగుమతులు జరుగరాదని ఇప్పుడనుసరించుచున్న పద్ధతిని రష్యాకుచేయు ఎగుమతులవిషయములో మార్పుగావించి ఎక్కువ ఎగుమతుల కవకాశము కల్పించవచ్చును. ఇప్పుడేర్పడిన సుహృద్భావమందుకు దారితీయుననియు, ముందు ముందీ సఖ్యభావము వృద్ధియగుననియు ప్రముఖులు భావించుచున్నారు.

మధ్యఆల్బేనియాలో గ్రీకు విజయం

వలోనాపై తీవ్రతమమైన బ్రిటిషువిమానదాడి

పిరయస్‌పైన విమానయుద్ధము

ఇటలీకి 50 వేల జననష్టం కలిగింది

లండను, జనవరి 22:—

ఇటాలియనుసైన్యములు చాలా బలమైనవి దక్షిణవైపునకు నడుచుచున్నట్లు మంగళవారంనాడు ఆల్బేనియా ఉత్తరరంగమునకు వార్త వచ్చినవని సరిహద్దుననున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు. ఈ రంగంలో సోమవారంనుండి యుద్ధము తగ్గినది. కాని ఫిరంగులు, ముఖ్యస్తంభీనదీ జన్మస్థలము దగ్గర, చురుకుగా పనిచేయుచున్నవి. దేవోలీ ప్రాంతమున ఇటాలియనుపోటులు ఆగినవి. ఆస్టలిట్జా పర్వతములలోని అన్ని ముఖ్యస్థానములు గ్రీకులవశమైన వంటున్నారు.

విమాన సంచలనముకూడ తగ్గింది కాని, గ్రీకు, బ్రిటిషు విమానములు కలిసి, కుకస్-డా-లిర్‌పస్తాపైన, లిర్‌పమీపమునున్న ఇటాలియనుసైన్య స్థానములపైన బాంబులు వేసినవి.

మధ్యరంగంలో గ్రీకువిజయం

ఏథెన్సు, జనవరి 22:—

"ఆల్బేనియా మధ్యరంగమున గ్రీకుసైనికపోటు విజయమైనది", అని గ్రీకు అధికార ప్రతినిధి మంగళవారంరాత్రి చెప్పాడు. "ఆక్రమించిన ప్రాంతాలలో శత్రువును నిశ్శేషంగా తుడిచివేయుచున్నారు. ఎదిరిస్తే లొంగదీయుచున్నారు. అక్కడ కూడ మరికొంత ముందునడుచుచున్న గ్రీకులు మరికొంతమంది ఖయిదీలను, యుద్ధసామగ్రిని పట్టుకొన్నారు. ఇతరచోట్ల ఇటాలియను సైనికదళములు పరిశీలనకువచ్చి నష్టపడినవి.

వలోనాపై తీవ్రతమమైన బ్రిటిషు విమానదాడి

ఏథెన్సు, జనవరి 21:—

జనవరి 19 రాత్రి, నిన్న వలోనాపై తీవ్రతమమైన విమానదాడుబు జరిగినవని బ్రిటిషు విమానశాఖవారు ప్రకటించారు.

డాకుయార్డులపై బాంబులువేయగా, లక్ష్యస్థానమున పెద్దప్రేలుడు జరిగింది. చిన్న మంటలు అనేకములు లేచినవి. కాని పూర్తి ఫలితములు గమనించడానికి వాతావరణం చండాలంగా ఉండింది.

మరొక రైలుస్టేషనుపైన బాంబులు వేయబడినవి. కాని మబ్బులు క్రిందుగా నున్నందున ఏమి జరిగింది కనుగొన వీలులేకపోయింది.

వలోనాపై పగటిదాడిలో, అనేక పెద్ద ప్రేలుడుబాంబులు భవనములు దక్షిణబెట్టీస్, సముద్రతీర ప్రాంతముపై బడినవి.

శత్రుపోరాట విమానములు పైకిదూకినవి గాని 15 నిమిషాల పోరాటము తర్వాత, వాటిని బ్రిటిషు విమానములు తప్పించుకొన్నవి. తిరుగుప్రయాణంలో బ్రిటిషు విమానములు శత్రుజలవిమానమునకు నష్టం కలిగించినవి. అన్ని విమానములు భద్రంగా తిరిగి వచ్చినవి.

పిరయస్‌పై విమానయుద్ధము

ఏథెన్సు, జనవరి 21:—

ఏథెన్సు రేవు అయిన పిరయస్‌పైన బ్రిటిషు పోరాట విమానములకును, ఇటాలియను బాంబర్లకును కుక్కజట్టీలాగ యుద్ధం చాలా యెత్తున జరిగింది. ఒక ఇటాలియను బాంబరు కూల్చబడింది. అందులోని ఒకడు రేవుద్వారమున లంకలో గాలిసమ్మట్టం వేసుకొని దిగాడు. ఒక బ్రిటిషు పోరాట విమానముకూడా నష్టమయింది.

ఇవాళటి రెండుదాడులలో 50 కార్మిక గృహములు నాశనమైనవి. అనేకమంది సివిలియను ప్రజ నష్టమైంది. మొదటి విమానజట్టు పోరపాటున సముద్రతీరమున బాంబులువేసినది. రెండోజట్టు రేవుమీదగాని, నావలమీదగాని దెబ్బ తగిలించలేదు. కాని 1922 లో ఆసియా మైనరునుండి శరణుజొచ్చిన 40 మంది కట్టుకొన్న ఇళ్ళు నాశనమైనవి.

ఇటాలియనులను తరిమివేయుట

ఆల్బేనియాలో ఒక "తోడేళ్లు" సైనికడివిజనును నాశనముచేసి, మధ్యరంగంలోని 45 స్థానములనుండి ఇటాలియనులను తరిమివేసి, గ్రీకులు ఆయువుపట్ల వంటి పర్వతస్థానములను పట్టుకొన్నారు.

50 వేల ఇటాలియను జననష్టము

లండను, జనవరి 21:—

ఆల్బేనియాలో ఇటాలియను జననష్టం 50 వేలని ఇవాళ లండను అధికారబృందములవారు అంచనావేయుచున్నారు.

ఇటలీవారు చెప్పిన లెక్కలబట్టి ఆల్బేనియాలో నష్టములు 2081 మంది హతులు, 6515 మంది క్షతులు.

గ్రీకులు 16 వేల మంది ఖైదీలను పట్టుకొన్నారు. వెయ్యి మంది పలాయితులు దొరకిరి.

ఆయుధోత్పత్తి

బ్రిటనులో అపారమగు అభివృద్ధి

అంగబలము ఆయుధబలము విరివిగా సమకూర్చబడుచున్నది

బ్రిటిషుకార్మికశాఖామంత్రి ప్రకటన

లండను, జనవరి 21:—

బ్రిటిషు కార్మిక శాఖామంత్రి యగు ఎర్నెస్టు బెవినుగారు నేడు కామన్సుసభలో ఉపన్యసించిరి. ఇంగ్లాండుయొక్క ఆయుధ బలమును అంగబలమును సమగ్రంగా సమీకరించవలెనను తీర్మానమును ప్రతిపాదించుచర్చను ఉపక్రమించుచు ప్రసంగించిరి. ఈ తీర్మానము చాలాముఖ్యమైనదగుటవల్ల ఈ తీర్మానమునుగూర్చిన చర్చ జరుగుటకు రెండు దినములు ప్రత్యేకింపబడెను.

ఎర్నెస్టు బెవినుగారు ఉపన్యసించుచు నిట్లుచెప్పిరి:—

యుద్ధానికి కావలసినవిమానముల సప్లయి ప్రారంభదశలో చిన్నధారగా ప్రవహించింది. ఇప్పుడది పెద్దగంగావాహినిగా వచ్చుచున్నది. త్వరలోనే అది పూర్ణప్రవాహముగా వెల్లువలై విమానసప్లయి కొల్లలుగా నుండగలదు. అవి ఇంగ్లాండులో తయారు అగుచున్నవి. అమెరికానుండికూడా సప్లయి అగుచున్నవి. ఈ రెండు విధములుగా లభించే విమాన పరంపరలవల్ల మన బ్రిటిషు విమానబలము సాటిలేని భాటీగలదైయుండును. అందుమూలముగా మనకు విజయమునిశ్చయము. ఈ శీతకాలములో వాతావరణం సరిగా లేకపోయినను అమెరికను విమానములు దృఢమైనవగుటచేతను మంచినమోనా విమానము లగుటవల్లను నిరభ్యంతరంగాఅమెరికానుండి ఇంగ్లాండుకు రెగిరివచ్చినవి. వైమానికులుకూడా చాలా సమర్థులు.

ఇంగ్లాండులోని ఫ్యాక్టరీలలో పగటివేళ కార్మికులు పనిచేయు గంటలు తగ్గింపబడినవి. శత్రువుల విమానములు ఎడతెగకుండా విమానదాడి సాగించుచున్నవి. ఇన్ని ప్రతిబంధకము లున్నప్పటికిన్ని, వేసంగిలో ఎంత ఎక్కువగా ఫ్యాక్టరీలలో సరకు ఉత్పత్తి చేయబడెనో యీ శీతకాలంలో కూడా అంత ఎక్కువగానే సరకు తయారు చేయబడినది. కొన్ని పరిశ్రమల విషయములో ఉత్పత్తి ప్రమాణం ఇంకను హెచ్చింది. యుద్ధానికి ముఖ్యంగా అవసరమైన ఆయుధపరికరముల ఉత్పత్తి అపారంగా హెచ్చినది. ఈ 1941 సం॥ ప్రథమ పాదములో యీ ఉత్పత్తి విపరీతంగా హెచ్చగలదు. క్రొత్త నమూనాల ప్రకారం ఆయుధ సామగ్రి తయారు చేయడం చాలా క్లిష్టమైనపని. అంతేగాక, ఒక్కొక్క సైనికునకు పూర్వకాలమందు కంటె యిప్పుడు ఎక్కువ ఆయుధ పరికరములను సప్లయి చేయవలసియున్నది. అట్లయినప్పటికిని అనేక పటాలములకు కావలసిన ఫిరంగులు మరఫిరంగులు అతి వేగంగా సమకూర్చ బడుచున్నవి. గత సెప్టెంబరు మాసమునుండియు బ్రిటిషువారికి యుద్ధములో నష్టమై యుండిన విమానముల కంటె ఎక్కువ విమానములే ఇంగ్లండులో తయారు చేయబడినవి. యుద్ధ విమానములన మోనాలు అంతకంతకు క్రొత్తరకంగా మార్పు జెందుచున్నవి. ఆ విషయమై శాస్త్రజ్ఞులు శ్రద్ధ వహించి కృషి చేయుచున్నారు.

బ్రిటిషు విమానదళములు ఇటీవల ఎక్కువగ హెచ్చియుండుటవల్లనే బ్రిటిషు విమానదళ సహాయము మూలమున గ్రీకులు జయము పొందగల్గిరి.

నౌకాని ర్మాణము

నౌకాదళాభివృద్ధికి గత అయిరోపా సంగ్రామమందు అయిదు నౌకాదళములు పూనుకొని తోడ్పడియుండెను.

అనేక నావలను బ్రిటిషువారు నిర్మించుచునేయున్నారు. గత అయిరోపాసంగ్రామకాలంలో కంటె ఇప్పుడే ఎక్కువ నౌకాదళము ను నిర్మించుటకు ఒక్కమారుగా పూనికొని బ్రిటిషువారు పనిచేయుచున్నారు. కొన్ని నావలు తయారైనవి. వెనుకటి సంగ్రామం కంటె ఇప్పటి యుద్ధనావలు ఎక్కువ పరికరములతో నిర్మింపబడవలసినవై యున్నవి. 1940 సంవత్సర ప్రథమార్ధభాగంలో నిర్మింపబడిన వర్తకనావల వెరశి టన్ను ప్రమాణం కంటె నూటికి 30 వంతు ఎక్కువగా గత 6 మాసములలోను వర్తక నావలను నిర్మింపబడెను.

జబ్బుపడిన ఇటాలియనులు సుమారు 20 వేల మంది ఉంటారు.

హతక్షతుల సంఖ్యను ఇటాలియనులు తక్కువగా తెలిపారు. అందుబట్టి ఇప్పుడు 50 వేలని అంచనా వేయడము ఏమంత పొరపాటు గాదు.

ఐరన్‌గార్డుల తిరుగుబాటు

జర్మను రుమేనియను సైన్యము లణచివేయుచున్నవి

ఐరన్‌గార్డునాయకుడు బర్లిను కుపోవుట

హిట్లరుతో ముచ్చటింపవచ్చును

బెల్గ్రేడు, జనవరి 21:—

రుమేనియా ముఖ్యపట్టణమగు బుకారెస్టులో చాలాభవనములను జర్మనుసైన్యము వశపరచుకొన్నది. జర్మనుసైనికుల నెదిరించువారికి మరణదండన విధింపబడునని రుమేనియా ప్రభుత్వంవారు ప్రకటించిరి. ఐరన్‌గార్డుల తిరుగుబాటును జర్మను రుమేనియను సైన్యము లణచివేయుచున్నవి. ఐరన్‌గార్డులు తిరుగుబాటును అణచివేయుచున్నవి. ఐరన్‌గార్డులబలము లొంగుచున్నది. కాని దేశములో అంతటను కలవరముగానున్నది. మంగళవారం రాత్రి 500 ఐరన్‌గార్డులకు రుమేనియను సైన్యమునకు బుకారెస్టులో జరిగిన పోరాటములో టాంకులు మరఫిరంగులు ఉపయోగింపబడెను. బుకారెస్టుగాక ఇతర నగరములలో గూడ పోరాటములు జరిగెను. బుకారెస్టులో ఇప్పటంతయు శాంతముగా నున్నను, సైనికులు జాగరూకతతో మెలగుచున్నారు. వైర్లెసు స్టేషనును మంత్రుల గృహములను కాపలా కాయుచున్నారు.

కొద్దిగా ప్రతికూల ప్రదర్శనములు జరిగెననియు, తగినచర్య గైకొనబడెననియు యుగోస్లేవియాలోని రుమేనియా ప్రతినిధి తెలిపెను. పెద్ద కలహము జరిగెనను వార్తలు నిజము కావని చెప్పెను. రుమేనియా రైల్వేలకు డైరెక్టరు జనరలగు ఆరెచెనుగారిపై కొందరు తుపాకి కాల్చిరి. వారికి గాయములు తగిలెను.

బర్లిను, జనవరి 21:—

మేజరు డోరింగుగారి హత్యకుగాను బుకారెస్టులోని గ్రీకులను అరెస్టుచేయుచున్నారు.

ఐరన్‌గార్డు నాయకుడు బర్లిను పోవుట

ఐరన్‌గార్డు నాయకుడును, మంత్రియునగు హరిరియాసీమాగారు హిట్లరుతో మాట్లాడుటకై బర్లినుపోయిరి.

ఇండోచైనా-సయాము తగాదా పరిష్కారం

పరస్పర సంప్రతింపులు జరుగును

హానాయి, జనవరి 21:—

ఫ్రెంచి యిండోచైనాకున్ను సయాముకున్ను సరిహద్దుప్రాంతమును గూర్చిన తగాదాను పరిష్కరించుకొనుటకు యుద్ధము విరమించి రెండు రాజ్యాలవారును పరస్పరము సంప్రతింపులు సాగించుటకు సుముఖులుగా నున్నారని సయామునుండియు బాంకాకునుండియు వచ్చిన వైర్లెసువార్తలవల్ల తెలియుచున్నది- అని అడ్మిరలు డికోగారొక ప్రకటన గావించిరి.

ఇంగ్లాండు - రష్యా

సంప్రతింపులు ఫలించలేదు

కామన్సుసభలో ప్రకటన

లండను, జనవరి 21:—

కామన్సుసభలో అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా బ్రిటిషు విదేశాంగ సహాయ కార్యదర్శియగు బట్లరుగారిట్లు చెప్పిరి:—

రష్యాతో ఇంగ్లాండు ప్రభుత్వమువారు ఒడంబడిక చేసుకో వలెనని కొన్ని షరతులను గత జూను 15 వ తేదిని రష్యా ప్రభుత్వమునకు సూచించి యుండిరి. బదాలు రాకపోవుట వల్ల తిరిగి అక్టోబరు 21 వ తేదిన ఆ విషయమునే ఈ రష్యా గవర్నమెంటుతో ప్రస్తావించియుండిరి. తిరిగి మూడో సారి అక్టోబరు 22 వ తేదిని కూడా అడిగి యుండిరి. కాని, విషయమై రష్యా ప్రభుత్వమువారి రింతవర కేమియు మాట్లాడ లేదు.

రెండు బ్రిటిష్‌నావలు ముంచబడుట

కొలది జననష్టం

లండను, జనవరి 22:—

(1) రిఫండో (2) మాంక్సు అను రెండు బ్రిటిషునావలు ముంచబడెను. రిఫండో నావలో మాత్రము కొలది జనహానికలిగెను.

(రూటరు)

జపాను పార్లమెంటు భవనములు



జపానుకు విషమస్థితి

తూర్పుఆసియాదేశముల నాక్రమించు నుద్దేశము

జపాను ఆశయను వివరణము

జపానుపార్లమెంటులో ప్రధాని ప్రకటన

టోకియో, జనవరి 21:—

జపాను దిగువ శాసనసభలో యుద్ధమంత్రి టోజోగారుపన్యసించుచు, చైనా-జపాను యుద్ధములో జపాను విజయమునకు మంచి అవకాశము కనుపించుచున్నదనిరి.

చైనాకు 260 సైనికడివిజనులు అనగా మొత్తం 20 లక్షల సైనికులు గలరనియు 200 విమానము లున్నవనియు ఒప్పుకొనిరి. చైనా జపానులకు సంధికుదురు అవకాశము కనుపింపదనిరి.

ప్రధాని ఉపన్యాసము

పెద్దల సభలో ప్రధానియగు కొనాయి రాకుమారు డిట్లుపన్యసించెను:—

"మన చరిత్రలో ఎన్నడును తటస్థించనంత విషమస్థితి మన సామ్రాజ్యమునకు నేడు సంప్రాప్తమైయున్నది. జపాను తన ఆశయములను సాధించుటకు బలము యుద్ధసామగ్రిని తయారుచేయుటకు శక్తిని సంపదను వినియోగించవలెను. ఆసియాఖండం తూర్పుభాగములో నూతన వ్యవస్థ ఏర్పడుచుటకు తగిన చర్యలు గైకొనవలసి యుండును.

ఇటలీ జర్మనీలతో చేసికొన్న ఒడంబడిక ఈ నూతనవ్యవస్థ ఏర్పడుచుటకును, ప్రపంచశాంతి స్థాపనకును తోడ్పడును.

క్రొత్తదేశములతో యుద్ధమునకు దిగకుండుటే మా సంకల్పము. కాని ఆ సంకల్పము నెరవేరుట కింకను కొన్ని అడ్డంకులు కనుపించుచున్నవి.

టొబ్రూకుపై బ్రిటిషుదాడి ప్రారంభమగుట

బయటి, లోపలిదుర్గములలో నేనలు 5 మైళ్లు చొరబడుట

రేవులోని ఇటాలియను క్రూయిజరు, ఇతరస్థలములు తగలబడుట

ఇతరచోట్లపై బ్రిటిషు విమానదాడులు

లండను, జనవరి 21:—

రెండువారాలు అతి జాగ్రత్తగా సన్నాహములు చేసి, రాత్రి బ్రిటిషువిమానములు తీవ్రంగా దాడి తీసిన తర్వాత, ఇవేళ తెల్లవారు సమయమున టూబ్రూకుపైపోటు మువేలు సేనాని ప్రారంభించాడు.

ఈ పెద్ద ఇటాలియను స్థానముపై యుద్ధచర్యలు తృప్తికరంగా జరుగుచున్నవని అధికార ప్రకటన చేసారు.

ఈ ముట్టడి మూడు వారాలనుండి జరుగుచున్నది. ఆఖరు ఘట్టములలో ఇసుక తుపానులు చెలరేగి, సన్నాహాలకు ఆటంకం కలిగింది. చూపుకొన్ని గజాలపైన పొరజేకుండింది. అలాగె సైన్యం ముందుకు నడిచిందని రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలిపాడు.

అయిదుమైళ్లు లోపలికి చొరబడుట

కెయిరో, జనవరి 22—

టూబ్రూకు బయటి, లోపలి దుర్గ రక్షణలలోనికి బ్రిటిషు సైన్యములు అయిదు మైళ్లు చొరబడినవని ఇవాళరాత్రి కెయిరోలో సైన్య ప్రధాన స్థానము వారు ప్రత్యేక ప్రకటన చేశారు.

"ఇవాళ మధ్యాహ్నం తర్వాతనే, సామ్రాజ్యసైన్యములు బ్రిటిషునౌకా; విమానసహాయముతో, విశాలభాగమున టూబ్రూకు బయటి, లోపలిదుర్గములను అయిదుమైళ్లవరకు చొరగలిగినవి. బ్రిటిషుసైన్యము ముందుకు నడుస్తునేయున్నది. ఇప్పటికే అనేకమంది ఖైదీలు, ఒక ఇటాలియను సేనానితోసహా, పట్టుపడిరి.

టూబ్రూకురేవులో నున్న ఇటాలియను క్రూయిజరు "సాన్‌గియర్గియో" తగులబడి, మండుచున్నది. అనేక సామానుల గుట్టలు, పెట్రోలు డిపోలు మండుచున్నవి," అని ఆ ప్రకటనలో చెప్పారు.

ఇటాలియను క్రూయిజరు "సాన్‌గియర్గియో" (9 వేల టన్నులు) 1910 లో లోపూర్తి చేయబడి, కోస్తారక్షణనౌకగా ఇప్పుడు వినియోగింపబడుచుండెను.

టొబ్రూకు పతనము

ఆస్ట్రేలియా సైనికుల విజయం

సిడ్నీ, జనవరి 22:—

టొబ్రూకు పడిపోయెననియువ్వాళ (బుధవారం) మధ్యాహ్నం ఆస్ట్రేలియా సైనిక ప్రధానకార్యస్థానమునకు తెలియజేయబడినది. ఈ దాడిలో ఆస్ట్రేలియా సైన్యములు పని చేసినట్లు యుద్ధమంత్రి స్పెండరుగారు ప్రకటించిరి.

బ్రిటిషు సైన్యవిమానదాడులు

కసాలా ప్రాంతమున బ్రిటిషు సైన్యములు పలాయనమగుచున్న ఇటాలియనులనుబంధించి వెంటాడుచున్నారు. మెటెమ్మాప్రాంతములో శత్రుఫిరంగులు, విమానములు చురుకుగా పనిచేస్తున్నామన ఒత్తిడి తగ్గలేదు. సునియా సరిహద్దులలో మామూలు గస్తీలు జరుగుచున్నవని సాధారణ ప్రకటనలో చెప్పారు.

దక్షిణాఫ్రికా విమానములు అబిసీనీలోని మెఖెల్లీపై జయప్రదంగా బాంబులు వేసినవి. ప్రభుత్వస్థానములు, టెలిఫోన్లు నష్టపడినవి. మంటలు రేగినవి.

బ్రిటిషు విమానములు సిసిలీలోని జర్మను విమానకేంద్రమైన కాటెనియా మీదుగా ఎగురుచు బాంబులవల్ల మంటలు లేచి, 60 హైస్కూలగరు దగ్ధమైనవి.

బ్రిటిషు విమానములు ఆనాయిపై దాడి జరిపి, సరఫరా డిపోపై సూటిగా బాంబులు వేసినవి. మన విమానములన్నీ క్షేమంగా తిరిగి వచ్చినవి. జనవరి 19 న [illegible] లోపూర్తి చేయబడి, కోస్తారక్షణనౌకగా ఇప్పుడు వినియోగింపబడుచుండెను. భద్రంగా నున్నదని ఇప్పుడు వార్తవచ్చినది.

భారత రాజకీయస్థితులు

ఇండియా మంత్రి ప్రకటనము

ఈస్టరన్ గ్రూప్ కాన్ఫరెన్సు సలహాలు విచారింపబడుచున్నవి

లండన్, జనవరి 21:—

కామన్సుసభలో నొక ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు, షిల్లీ ఈస్టరన్ గ్రూప్ కాన్ఫరెన్సువారి అమూల్యమగు సలహాలను బ్రిటిషుప్రభుత్వమువారును, ఇతర ప్రభుత్వములవారు కలిసి విచారించుచుండిరని ఇండియామంత్రి ఎమెరీగారు చెప్పిరి. ఇందువిషయమై వినరముగా తాను ప్రకటనచేయు స్థితిలో లేకుండెనని ఆయన చెప్పెను.

రాజప్రతినిధిని, భారత రాజకీయనాయకులకును జరుగుచుండిన చర్చలవిషయమై యడుగగా, యిటీవల తిరిగి రాజకీయనాయకులతో సంప్రతింపులు జరిగియుండలేదనియు, నవంబరు 20 తారీఖున తాను ప్రకటనగావించినతరువాత రాజకీయస్థితిలో మార్పు లేమియు లేవనియు ఎమెరీగారు చెప్పిరి.

మంగళవారంరాత్రి శత్రువిమానాలు రాలేదు

పగలు పెద్దదాడి జరుగలేదు

మిడ్లండు బాంకు 17 శాఖలకు నష్టము

లండను, జనవరి 22:—

మంగళవారంరాత్రి నాలా నేపటివరకు శత్రువిమానాలు బ్రిటను పైకి వచ్చినట్లు వార్తరాలేదు.

మంగళవారం ఉదయం లండనులో నాలా కొద్దిసేపు హెచ్చరిక మ్రోగింది. ఒంటిగావచ్చిన శత్రువిమానమును బాంబులు వేయకముందు తరిమినేసారు.

స్త్రీల సాహసము

ఇదివాళ (మంగళవారం) పగటిదాడిలో లండను పరిసరములనున్న ఒకపట్టణంపై ఒక శత్రువిమానము కొన్ని నిప్పుబాంబులను వేసినది. స్త్రీలు తమ గృహకృత్యములనుమాని, బాల్చీలతో ఇసుక, పారలు, పంపులు తీసుకొని, కొన్ని నిమిషాలలోనే ఆ బాంబులను చల్లార్చి, మళ్ళీ వంటపనికి వెళ్లారు.

తూర్పు ఆంగ్లియాలో ఒక పట్టణంమీద మరొక శత్రువిమానం నాలుగుసార్లు మరఫిరంగులుప్రేల్చి, ఆతర్వాత, ఒకక్రొత్త పెద్ద ప్రేలుడుబాంబులను వేసినది. కాని, ఒక్కనికి మాత్రమే గాయమయింది.

ఇండ్లకు కొద్దినష్టం

మంగళవారం పగలు ఇంగ్లాండు తూర్పు భాగమున శత్రువిమాన సంచలనము ఎక్కువగా ఉండినది. గాని, పెద్దదాడి ఏమీ జరగలేదు. లండను పరిసరములలో, హోం, తూర్పు, జిల్లాలలో కొన్నిచోట్ల బాంబులు పడి, ఇండ్లకు కొంతమేర నష్టంకలిగింది, జనహాని అత్యల్పమని సాధికారంగా తెలుపబడినది.

మిడ్లండు బాంకు 17 శాఖలకు నష్టము

లండను, జనవరి 22:—

బ్రిటనులో పెద్ద బాంకులలో ఒకటిన్నీ, క్షేమంగా శాఖలు గలదియైన మిడ్లండు బాంకులో ఒక ఇనపపెట్టెగాని, నగదు గదిగాని నాశనము కాలేదని తెలాంకు అగ్రాసీనుడు లార్డు మెకెన్నా పేరు హోల్డర్లకు మామూలు ఉపన్యాసం బదులు ఒక ప్రకటనను పోస్టుద్వారా పంపారు. షేరుహోల్డర్లు ధన జరిగితే, మానవాడి కొన్నారకల్ల బాంకు తిరిగి రాయము కలుగవచ్చునని ఇలా చేసారు.

మిడ్లండుబాంకుయొక్క తొమ్మిదిశాఖలు పూర్తిగా కూలిపోయినవి. మరి యెనిమిది బాగా పాడయినవి. కాని మరమ్మతువల్ల అచ్చటి ఉద్యోగులు తిరిగి త్వరలో పనిచేయవలవుతుందని ఆతడు తెలిపాడు.

జర్మను విమాన నష్టములు

బర్లిను, జనవరి 21:—

నిన్నరాత్రి యుద్ధచర్యలకు వెళ్లిన జర్మను విమానాలలో మూడు తిరిగి రాలేదని ఇవాళ హైకమాండు ప్రకటన తెలుపుచున్నది.

750 లక్షల పౌనుల వ్యయము

అమెరికా నౌకాదళరక్షణకు, ప్రతినిధులసభ ఆమోదము

వాషింగ్టను, జనవరి 21:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల నౌకాదళమును, విమానదాడులనుండి రక్షించుటకై యుద్ధనౌకలలో విమాన విధ్వంసక సామగ్రిని అమర్చుటకు 750 లక్షల పౌనుల వ్యయ మగునటకు ప్రతినిధులసభ అనుమతించెను. 130 మంది ఇందుకుతూలుగా వోటుచేసిరి. ఒక్కరైనను ప్రతికూలముగా వోటు చేయలేదు.

కలెక్టరుల సభ



నేటిదినంఉదయం మద్రాసుగవర్నరుగారి అధ్యక్షతను కోటలోని శాసనసభాభవనములో రాష్ట్రములోని అన్నిజిల్లాల కలెక్టరులు సమావేశమైరి.

జిల్లా కలెక్టరుల సభ

గవర్నరుగారు ప్రారంభించుట

మదరాసు, జనవరి 22:—

మదరాసు గవర్నరు సర్ ఆర్థరు హోపుగారు నేడు ఉదయము 11 గంటలకు మదరాసు కౌన్సిలు భవనమునందు జిల్లా కలెక్టరుల సభ జరిపిరి. గవర్నరుగారి అడ్వైజరులు, వివిధ శాఖల కార్యదర్శులు, కలక్టరులు, యుద్ధ సంఘ సభ్యులను జి. ఎ. నటేశను, వి. యస్. రామస్వామిశాస్త్రిగార్లు హాజరయ్యుండిరి. సభ 1 గంటవరకు గవర్నరుగారి అధ్యక్షతనే జరిగెను. తిరిగి రేపు సమావేశమగును. నాల్గు రోజులు జరుగును.

రసికత్వము- లలితకళలు

(4-వ పేజీ తరువాయి)

అన్నారు. ఆంధ్రచిత్రకళ ప్రత్యేకతను కాపాడాలి. నాటకకళగూడ రసికత్వమునకు సంబంధించినదే. ఇపు డది అడుగుపడిండి. దానినద్ధరించాలి. తత్వశాస్త్రం కూడ అంధగుహదగుండుమంటిది. ఏదిజ్ఞానమో, ఏది అజ్ఞానమో, ఏదిమంచో, ఏదిచెడ్డో తెలిసికోడానికి అది అవసరం. కళలన్ని తెలిసినవారికి సమ్యగ్దర్శనం ఉంటుంది. అన్నింటిని సామరస్యంతో సమానంతో చూడగలరు. ఉద్రేకం లేకుండ శాంతి, సహనశక్తి అలవడతాయి. రసికత్వం ఉంటే, శత్రువును గూడ తిట్టకుండా కొట్టకుండా జయించవచ్చును. బలంకన్న పౌరుషమార్యం ఎక్కువ అభిలషింపదగ్గది. మనోవాక్కాయకర్మల పౌరుషమార్యం అలవరచుకొని ఆంధ్రులు మెటు వారను భావం తొలగించాలి. ఆంధ్రులు తమవారిని గౌరవించే అలవాటు ఎక్కువకావాలి."అని శివశంకరశాస్త్రిగారు హితవుసంగిరి.

డా॥ గి. సీతాపతిగారు

డాక్టరు గిడుగు సీతాపతిగారు తరువాత ఉపన్యసించుచు బళభాషలో మాటకు యింకోభాషలో సరిసైన పర్యాయపదం దొరకుట కష్టమని యు "మీబిడ్డలలో పీడు ఎక్కోవాడు" అని తెలుగులో చెప్పినపుడు ఎక్కోవాడు అనడానికి ఇంగ్లీషులో సరిసైన పదం లేదనియు, అట్లే కల్చరుకూడానియు, రసికత్వం అన్నమాట బాగానేయున్నది. అంతకన్న కళాప్రపూర్ణత అంటే బాగుంటుందనియు చెప్పిరి. కల్చరు జర్మనీభాషలో వ్యవహారం అన్న పదంనుండి వచ్చింది. మానసికశక్తి దోహదం చేసి పరిపక్వం పొందడం కల్చరుఅవుతుంది. ఒకశాస్త్రం బాగాదక్షినా రసికుడు కళాప్రపూర్ణుడు కాలేడు. విజ్ఞానవేళాలన్ని నేర్చినవాడే రసికుడు. వేదాంతశాస్త్రంలో అన్ని యిముడియున్నాయి. కనుక నిజంగా వేదాంతియే సరసుడు, సమదృష్టితో చూడగలవాడు. కళాప్రపూర్ణులగుటకై ప్రతివారు ప్రయత్నించాలి. అని చెప్పిరి.

అధ్యక్షులవారు ముగింపు ఉపన్యాసము నందు సౌందర్యమును తెలుసుకొని ఆనందించలేనివాడు మనిషి కానేనియు, సౌందర్య స్వరూపం తెలుసుకొని తమలోనున్న మలినత్వం తొలగించు కోవాలనిరి. మనలో ఆర్టిస్టులు, సౌందర్యోపాసకులు తక్కువ, విద్యార్థులు ఎక్కువ లనితళకళలు అగ్రస్థానంలో నిలిచి.

కార్యదర్శి వందనము అర్పించుటతో సభ ముగిసెను. తెనుగువారు గానిరాజు విమలకుమారి అతి శ్రద్ధగా కొన్ని పాటలుపాడి సభ్యుల నానందింపజేసెను.

మదరాసు కార్పొరేషను

వందులపై పన్ను గూర్చి చర్చ

లాటరీఆటల నిషేధంగూర్చి వివాదం

మదరాసు, జనవరి 22:—

కార్పొరేషను కౌన్సిలుసభ నిన్నసాయంకాలం మేయరు బాసుదేవుగారి అధ్యక్షతను జరిగినపుడు, లెండింగ్లనుండి ప్రభుత్వంవారితో వివాదంగానున్న విషయమై తీర్మానించిరి. లాటరీ ఆటలను నిషేధింపవలెనని 1939 ఆగస్టులో కార్పొరేషనువారు తీర్మానించి, పోలీసు కమిషనరు లైసెన్సు యివ్వరాదని కోరియుండిరి. దానిపై ప్రభుత్వంవారు, కొన్నిరకముల నేర్పుగల ఆటలకు ఆక్షేపణ యుండరాదని, వాటిని బహిరంగప్రదేశములలో నిషేధింపరాదనియు కార్పొరేషనువారు పునరాలోచన చేయవలెననియు కోరిరి. ఈ విధంగా ఉభయులకు ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచుండెను. చివరకు 1940 సెప్టెంబరు 7వ తేదీన ప్రభుత్వంవారు తమ అభిప్రాయం మార్చుకోజాలమని తెలియజేసిరి.

ఈ విషయం యింతతో నిలిపి, ప్రభుత్వంవారి అభిప్రాయం రికార్డు చేయవలెనని ఎం. దామోదరంనాయుడుగారు ప్రతిపాదించిరి.

డా॥ యు. కృష్ణరావుగారు తిరిగి కార్పొరేషనువారు ఏమి అభిప్రాయమునే పునరుద్ధరించుచు తీర్మానించవలెననిరి. హామీరు ఖానును, కోదండరామముదల్యారుగార్లు, కార్పొరేషను అభిప్రాయం స్పష్టంగా యిదివరకు తెలిపియున్నందున, యిక కాలహరణ చేయక యింతటితో ముగించుట మంచిదనిరి. ఆప్రకారమే తీర్మానించబడెను.

వయోజన విద్యా కేంద్రములు స్థాపించవలెననియు, కృష్ణాంపేట, లాయడ్సురోడు, నమ్మాళ్వారుపేట ఎగ్మూరు బాలుర పాఠశాలలయందు పెట్రోమాక్సు లాంతరులు ఉంచవలెననియు, దామోదరనాయుడుగారు ప్రతిపాదించగా అంగీకరించబడెను. దీనిపై దీర్ఘమగు చర్చ జరిగెను. తిరువళిక్కేణిలో వెంకటరంగం పిళ్లవీధి పాఠశాలయందు మేడ కట్టుటకు 7,900 రూపాయలు అంచనా మంజూరు చేయబడెను. త్యాగరాయనగరులో వెంకటనారాయణ రోడునందు గల క్రొసెంటు పార్కునకు కీ॥ శే॥ డా॥ నటేశముదల్యారుగారిపేరు పెట్టవలెనని తీర్మానించబడెను.

తరువాత పందులపై పన్ను విధించవలెను తీర్మానముపై చర్చ జరిగెను. ఫంది ఒక్కంటికి ఆరునెలలకు 1 రూపాయపన్ను విధించాలని 1940వ అక్టోబరులోనే తీర్మానించబడెను. కాని మునుపు గనిటులో ప్రవేశించి ఆక్షేపణలు తెలుపుకొని అమలు జరుగవలసి యుండుటచే యింకను అమలు జరుగలేదు. పందులపెంపకం నిరుత్సాహపరచుటే ముఖ్యోద్దేశమగుటచే పన్ను ఎక్కువ చేయవచ్చునని కమిషనరుగారు సూచించిరి. తీర్మానముపై చర్చ వాయిదా వేయబడినది.

మూసలలో మొసలిని చంపుట

మదరాసు హరిజనవాడలో రెండు నెలల క్రిందట అగపడిన మొసలి తిరిగి శనివారం నాడు అగపడగా, చింతాద్రిపేట పోలీసు సబ్ఇన్స్పెక్టరు మహమ్మదు బాసుగారు తుపాకితో బాణం ప్రేల్చిరి. కాని అది నీటిలోనికి పోయి కనుపడలేదు. మూడు గోజులకు మరల మూగుమార్కటుప్రక్కన ఆ నదిలో దాని శవము తేలెను.

డా॥ పట్టాభి—తిరువాంకూరు దివాన్ సంభాషణలు

తిరువాంకూరు శాసనసభలో ప్రశ్నలు

స్టేటుకాంగ్రెసు అక్రమసంఘము కాదనుట

సంస్కరణములవిషయమై వాగ్దాన మేమియు చేయలేదు

త్రివేంద్రం, జనవరి 22:—

నేడు తిరువాంకూరు లెజిస్లెటివు అసెంబ్లీలో తిరువాంకూరులోని స్టేటు కాంగ్రెసు వ్యవహారములను గురించి యీ మధ్య యెవరైనా స్టేటు కాంగ్రెసు ప్రతినిధి దివాన్ గారితో మాట్లాడిరా అని అడుగగా అవునని ప్రధాన కార్యదర్శి రాజ్యసేవా ప్రవీణ యం. కే. నీలకంఠ అయ్యరుగారు ప్రత్యుత్తర మిచ్చిరి. ఆ సంభాషణ లెందుకు జరిగెనో తెలియదనికి. ఆ సంభాషణల ఫలితముగా ఎర్నాకులములోని స్టేటు కాంగ్రెసు ఆఫీసు యెత్తివేయ బడెననియు, కొందరు శిక్షింపబడినవారును డిటెన్యూలును విడుదల చేయబడిరనియు చెప్పిరి.

కొన్ని ఉపప్రశ్నలు రాగా, దివాన్ అధ్యక్షులు సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు ప్రత్యుత్తరమిచ్చుచు తమ నిరసకాల మిత్రులు డా॥ పట్టాభిసీతారామయ్యగారు దివానుగారితో మాట్లాడవలెనని కోరినటులు చెప్పిరి. ఈసంభాషణ జరిగెను. రాజీయత్నాదిల విడుదలగూర్చి తిరువాంకూరు ప్రభుత్వపు పాలిసీ యెటువంటిదో డా॥ పట్టాభిగారు తెలుసుకొనగోరిరి. అది వారికివివరింపబడెను. డా॥ పట్టాభిగారంతట స్టేటుకాంగ్రెసు సభ్యునికి దర్శనమిచ్చుట కాక్షేపణ గలదాయని యడిగిరి. దానిమీద దివానుగారు స్టేటు కాంగ్రెసు సభ్యునిగాని, మరియేకాంగ్రెసు సంస్థసభ్యునిగానిమాటమటకు యెప్పుడును యెట్టిఆక్షేపణ లేదని చెప్పిరి. ఇతరువాత పై సంభాషణ జరిగెను.

ఇంకను మరికొన్ని ప్రశ్నలడుగగా దివాన్ అధ్యక్షుడు ప్రత్యుత్తరమిచ్చుచు యీ సంభాషణల సమయమున రాజ్యాంగసంస్కరణలు గూర్చి కొన్ని సూచనలు వచ్చినటులు చెప్పిరి. కాని ప్రభుత్వమువారు దేశములో దేనో ఒక మార్గముతో గాక అందుకు సంబంధించిన వారందరితోను సంప్రతించేంతవరకును రాజ్యాంగ సంస్కరణములగూర్చి యెట్టి వాగ్దానములను జేయజాలరు. అప్పటి వాగ్దానమును జేయలేదు. స్టేటు కాంగ్రెసు నాయకులు చేసే రాజకీయ ప్రచారము విషయములో హామీ నీయవలెనని కోరలేదనియు, హామీ యేమియు నీయలేదనియు దివానుగారు చెప్పిరి. ఆయుద్యమము సక్రమపద్ధతుల నడవనిన యెడల నెట్టి ఆక్షేపణయు నుండదని వారు చెప్పిరి. అటుల గాపన్న, దాని నేవిధముగ నెదుర్కొనవలెనో ప్రభుత్వమువారికి తెలిసియే యున్నది.

స్టేటు కాంగ్రెసు

స్టేటుకాంగ్రెసు యిపుడు సక్రమ సంస్థయేనా అని శివతాణుపిళ్లెగారడిగిరి. దివాన్ గారు ప్రత్యుత్తరమిచ్చుచు స్టేటు కాంగ్రెసు కార్యక్రమం నెట్టిదని అక్రమమనలనియు విరుద్ధములనియు ప్రకటించినను స్టేటు కాంగ్రెసును అక్రమసంస్థ యని యెట్టినట్టుగాని ప్రకటనగాని చేయలేదని చెప్పిరి.

స్టేటు కాంగ్రెసు యీ రోజున ఉన్నదా యని మరొక ప్రశ్న అడుగగా, "అట్లాగే అనుకొనుచున్నారు."అని దివాను అధ్యక్షుడు చెప్పెను. (ఆ ప్రె.)

త్రాళ్లూరు దొమ్మికేసు

మద్రాసు హైకోర్టు తీర్పు

శ్రీ హార్వెల్ జడ్జిగారి ఎదుట

పెన్నపురి, జనవరి 21:—

25-12-1939 తేదీన నుంటూరు జిల్లా త్రాళ్లూరు గ్రామములో కమ్మ, తెలగాల కులస్థుల నడ్డపన్ను జరిగినదొమ్మిసందర్భములో శిక్షలు విధింపబడిన తొమ్మిదిగ్రామ ముసలబు కరణములైన గాలి ముత్రెయ్య, తాళ్లూరు బానశంకరరావు మొదలుగాగల 14మంది ముద్దాయిలలో, పైకేసు శ్రీహార్వెల్ జడ్జిగారివద్దకు యీ రోజు విచారణకు రాగా గాలి ముత్రెయ్య, తాళ్లూరు బానశంకరరావు, ఎట్టపల్లి రామయ్య, కొలగాని పుల్లయ్య, పూతోట బాపయ్య, పుచయ్యారి వీరయ్య, పసుపులేటి అంజయ్యగార్లపై కేసుకొట్టివేయబడి విడుదలకావలెను.

ముద్దాయిలతరఫున బారిస్టరు క్రొత్త రఘురామయ్యగారు హాజరైరి.

క్రొత్త గవర్నమెంటు

వీడరు

కె. కుట్టి కృష్ణమీననుగారు

మదరాసు, జనవరి 22:—

కె. కుట్టి కృష్ణమీననుగారు, మదరాసు అడ్వకేటు, మార్చి 15 వ తేదీ నుండి గవర్నమెంటు ప్లీడరుగా బి. సీతారాము రావుగారికి బదులు నియమింపబడిరి.

సభలు

మదరాసు స్త్రీలసభ 23 వ తేదీ సాయంకాలం 5 గంటలకు మదరాసు మహాజనసభయందు జరుగును. స్వతంత్ర జినోత్సవముల గూర్చి చర్చించెదరు.

కాంగ్రెసు ప్రచారకులు, సానుభూతిగల వారు ఆంధ్రులు అరవ లందరిసభ రేపు సాయంకాలం 6 గంటలకు లింగిచెట్టివీధిలో ఆంధ్రకాంగ్రెసుసంఘ సభాభవనమున జరుగును.

రాకపోకలు

మదరాసు, జనవరి 22:—

సర్ గిరిజాశంకర బాజపాయి గారు నేడుమయం బొంబాయికి వెళిలిపోయిరి.

జె. కృష్ణాల్నుగారు లిరుచునాపల్లినుండి, వి. హెచ్. మాస్టరుమను గారు నేడుమద్రాసు వచ్చిరి.



మీ వెంట్రుకలు తళతళ మెరయుచు అందముగా నుండుటకు

జైహేర్ ఆయిల్ మరియు బ్రిలియంటైన్ ఉపయోగించుడు.

మా ఇతర కేశసౌందర్యోపకరణములు ఏవియన సువాసనయుక్తమైనవారికేశ కేశతైలము, కొబ్బెర నూనెషాంపూ, లైమ్స్ అండ్ గ్లిసరిన్, బ్రిలియంటైన్. గొప్ప అంగళ్లలోనెల్ల దొరకును.

ఎల్లప్పుడు దొరకు స్థలము:

A TATA PRODUCT

తాతావారి యుత్పత్తి.

టాప్‌కో సేల్సు డిపార్టుమెంటు

19 ఎ, వానియర్ వీధి, మద్రాసు.

రాయల్ ఇండియన్ నేవీ

బ్రిటిష్ పౌరులు మాత్రమే దరఖాస్తు పంపవలెను.

రాయల్ ఇండియన్ నేవీలో కమీషన్ శాఖలో డైరెక్టు ఎన్‌ట్రీకొరకు స్పెషల్ సర్వీసు, మామూలు సిగ్నల్ మెన్ మరియు మామూలు టెలిగ్రాఫిస్టుల ఖాళీలున్నవి.

అభ్యర్థులు మెట్రిక్యులేషన్ గాని మెట్రిక్యులేషన్‌కు సమానమైనపరీక్షలో గాని నెగ్గియు, ఇంగ్లీషు బాగుగా వ్రాయగలరును చేర్చియుండవలెను. వయస్సు 17½ సంవత్సరములకు పైగాను, 24 సంవత్సరములలోపు వుండవలెను.

జీతము మొదట నెలకు రు 26/- ఆహారము, గుడ్డలు మరియు నివాసవసతి ఉచితము. ఇతర ప్రదేశములకు వెళ్లుట, బత్తా, యెక్స్ట్రా డ్యూటీపే, మెస్సింగు అలవెన్సు వగైరా ప్రత్యేక సందర్భములందు రేటింగులకు వారంటు ఆఫీసరులకు అధికముగా నెలకి రు 2/- లు మొదలు రు 40/- ల వరకు యివ్వబడును. మాంసాహారములు మాత్రమే సప్లయి చేయబడును.

దరఖాస్తులను, అభ్యర్థులు స్వయముగా గాని సర్టిఫికేటు యోగ్యతాపత్రముల కాపీలతోకూడా, దిగువ అడ్రెసుకు పంపవలెను.

The Officer-in-Charge,
H. M. I. Signal School,
H. M. I. Dockyard,
BOMBAY

హిట్లరు మసోలిని సమావేశం

(4-వ పేజీ తరువాయి)

యనికనిపెట్టబడునని యు చెప్పవచ్చును. ఇప్పటి స్పిటుఫయిరు హరికేను విమానములు మునుపటివాటికంటె శ్రేష్ఠముగా నున్నవి. క్రొత్తరకపు విమానములను గూడ బ్రిటను తయారుచేయుచున్నది.

మన్యధరాసముద్రములో బిజృంభణము

మన్యధరాసముద్రంలో సిసిలీ ద్వీపాలలో బ్రిటిషు యుద్ధనావలు లేకుండ తగిలివేయుటకై సిసిలీలో జర్మనువిమానములు చేర్చబడినవి. బహుశః ఇట్టిప్రయత్నము ఇకముందును కొనసాగింపబడును. కాని ఇంతవరకు అక్కడఉన్న జర్మను విమానములు నూరు కన్న ఎక్కువ కావు. వాటిలో కొన్ని మూలిపోయినవి. మాల్టా పైదాడి జరిపినపుడు వాటిలో మరికొన్ని పడిపోయెను. క్రొత్తవిమానములను సిసిలీలో చేర్చినగాని క్రొత్తగా ప్రయత్నము చేయుటకు వీలుండదు.

ఇటలీకి విమానసహాయం

ఇటలీ సహాయార్థము కొన్ని జర్మను విమానములు ఆఫ్రికాకు పంపబడవచ్చును.

సమావేశసమాప్తి

సమావేశము సఫలమైనదనియు, ముస్సోలినీ రోమును జేరలేదనియు జర్మను రేడియో ప్రకటించినది.

[illegible]

యుద్ధం [illegible] రష్యా చేయు

లండను, జనవరి 22:—

రష్యాలోని మాస్కోలోని కమ్యూనిష్టు పార్టి నాయకుడు నగరరాత్రి రేడియోలో ప్రసంగించుచు ఇట్లు చెప్పెను. జెనిమయుక్క 17 నమృతవాళ్ళకు సంబంధించిన ప్రసంగించెను.

రష్యా యుద్ధములోనికి వచ్చెను. ఎట్టిదాగానే ఉంటుంది. [illegible] మే రష్యాకు కావలెను. అంతర్జాతీయపరిస్థితులు [illegible] హాలు కెట్టి. [illegible] ఆంధ్రనీగారు అరుగవాలుగుల కలిగి శత్రువిధిం చి. తనసతియు [illegible] ఉత్తరువు చేసెను.

అత్యుత్తమమైన

వజ్రములకు

నవనాగరక ఆభరణములకు

నమ్మకమైన స్థలము.

'బాపలాల్'

"రామకోటి" బిల్డింగ్

రత్తన్ బజారు

పార్కుటౌన్, మదరాసు.

మా షాపు ఆదివారములలో మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.



కొడక్ ఫిల్ము మీద

అన్నిటికన్న శ్రేష్ఠమైన చిత్రములు వచ్చును.

కోడక్ లిమిటెడ్. (ఇంగ్లాండులోస్థాపితం)

బొంబాయి-కలకత్తా-లాహోరు-మద్రాసు.

నెల్లూరు, జనవరి 22:—

కావలిలో [illegible] 20 వ తేదీన, కావలిలోని (ఎల్లూరు) లో [illegible] [illegible] యనుట [illegible] డిజనులు [illegible] యడుట హాలు కెట్టి. [illegible] ఆంధ్రనీగారు [illegible] కలిగి శత్రువిధిం చి. తనసతియు [illegible] ఉత్తరువు చేసెను.

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, జనవరి 21.—

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారం మందంగా నుండెను. పారిశ్రామిక బాటాలలో లాభ నిర్ణయంవల్ల ధరలు కొంత పడిపోయెను. నూనెవాటాలు కాఫర్సులనెలలు కొంత తిగ్గెను. వాల్‌స్ట్రీటు వ్యాపారం అధ్వాన్నంగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

లండను, జనవరి 21.—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/4	23-3/16
వాయిదా	23-3/16	23-1/8
బౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జనవరి 21:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పౌ	68½	68½
కాన్‌సోల్సు 2½% పౌ	77½	77½
కన్వర్షనులోను 3½% 1961	104⅜	104⅜
యుద్ధపత్రములు 3½ 1952 పౌ	103½	103½
ఫండింగులోను 4% 1960/90	113⅞	113⅞
విక్టరీ బాండ్లు 4% పౌ	112⅛	112⅛
చార్టర్డుబ్యాంకి ఐ.ఎ.అండ్.సి.	8-3/4	8-3/4
ఈస్టరను బ్యాంకు పౌ	4-7/8	5/-
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	82/-	82/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	32/-	32/-

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 21:—

		కడపటిధర	నేటిధర
జనవరి	1941	10.34	10.32
మార్చి		10.40	10.33
మే		10.28	10.19
జూలయి		9.81	9.69

మధ్యరకము } ⅞ Staple
హాజరు } 15/16 ,, 10.57 10.57

March(Highost)10.36 at 10.55 A. M.
,, (Lowost ,(10.30 at 10.00 A. M

లివర్పూలుదూది మార్కెటు

లివర్పూలు, జనవరి 21:—

లివర్పూలుదూది ప్రారంభధర మార్చి 8.33 అక్టోబరు వెల తెలుపబడలేదు.

(రూటరు)

బొంబాయిపంటలు

బొంబాయి, జనవరి 21:—

గోదుమలు	(మే)	రూ. 3-15-3
అవిసెగింజలు	(మే)	4-15-9
వేరుసెనలు	(ఫిబ్రవరి)	26-7-3

(అ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి జనవరి 22:—

(351 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగెడ్డంగులు)

మెషిన్‌పప్పు ఆఫీసురకం	21-0-0	21-12-0
స్థానిక రకం	రూ 20-8-0	21-0-0
గ్రామకొనుగోలు		
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)		
పొండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు రెడి	46-8-0	47-0-0
నెల్కూరకం		50-0-0
పెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల		
కొలాంబో	59-0-0	59-8-0
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది		72-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 22:—

ప్యారీ		28-0-9
మాండియా బస్తా 1-కి		28-0-9
ఊయ్యూరు చక్కెర 9 మణుగుల		27-12-9
కాన్పూరు		స్టాపులేదు

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 22:—

సవరను 1-కి (బోకుధర)		28-9-6
సవరను 1-కి (చిల్లరధర)		28-10-0
మింటుబార్ గోల్డు శు॥ 1-కి (రెడి)		42-0-0
,, ,, (వా)		42-2-6
గోల్డుమూసా తులము 1-కి		41-9-6
సీమవెండి తులము 100-కి (రెడి)		64-2-0
వండి ,, (వాయి)		63-3-0
వెండితులము 1-కి		0-10-6

కలకత్తాషేర్‌మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 21:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు కొంత మందంగానుండినను వ్యాపారం సామాన్యంగా బాగానే నుండెను. బొగ్గులు, తేయాకులు, నారమరలు దూదివాటాల ధరలందు విశేషమార్పు లేకుండెను. కాని స్టెప్యుతేటివు వాటాలవెల కొద్దిగాతగ్గెను. గవర్నమెంటు సెక్యూరిటీలు కూడా మందంగానుండెను.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 21:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు కొంతవరకు నిలుకడతో ప్రారంభమై గిరాకి హెచ్చుటతో వెలలుకూడా పెరిగెను. ముగింపువేళకు ధరలు తిరిగి మందగించెను. ధోరణిమాత్రం బాగానుండెను. 32% జి. పి. నిలుకడతో నుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 21:—

వెండి 100 తులములకు తయారు	63-4-0
మొదటి వాయిదా (డ్యూటీతో)	63-3-0
రెండవ వాయిదా ,,	62-10-0
టంకాలబంగారు తయారు తు 1-కి	42-2-0
మొదటి వాయిదా (డ్యూటితో)	42-2-6
రెండవ వాయిదా ,,	42-3-0

చెన్నపురి ధరలు

మదరాసు, జనవరి 22:—

మారకము

బి. సి. రేటు తంతి	పె 17-29/32
బి. సి. రేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16
బ్యాంకులు కొనుగోలు డిటా	17-31/32 డిటా 18-3/32

బ్యాంకులు కొనుగోలు రేటు 3 మాసముల వాయిదా 18¼ పెన్నీలు జనవరి

అమెరికాడాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 332¾ లు 100 డాలరులకు

అమెరికాడాలర్సు బ్యాంకులు-కొనుగోలు దర్శనం రు 328½ లు 100 డాలరులకు

స్టెర్లింగుడాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు

హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 100 డాలరులకు

షాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 21-12-0 లు 100 డాలరులకు

జపాను బ్యాంకులు అమ్మకం దర్శనం లేక టి. టి. రు 81¼ లు ఎన్నులకు (నామకము) 100

జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55½ గిల్డర్సు 100 రూపాయలకు

లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03¼ డాలర్సు స్టర్లింగుకు

ఇండియా రిజర్వుబ్యాంకి వడ్డీరేటు 3%

బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

ఇండియాప్రభుత్వ ఋణపత్రములు

		రు. అ. పై
2¾% ఋణము	1948-52	96-8-0
3% ,,	1963-65	93-10-0
3% ,,	1941	101-6-0
3% ,,	1951-54	98-7-0
3½% వి. పి.		95-1-0
3½% ఋణము	1947-50	102-0-0
4% ,,	1943	104-10-0
4% ,,	1960-70	108-2-0
4½% ,,	1955-60	113-0-0
5% ,,	1945-55	112-6-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము	1952	96-6-0
3% ,,	1943	96-6-0
3% ,,	1959	93-11-0

మైసూరు ప్రభుత్వము

3% ఋణము	1956-61	103-0-0
3½% ,,	1951-58	107-2-0
4% ,,	1953-63	114-4-0
5% ,,	1955	125-0-0
6½% ,,	1941-51	105-4-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము	1956-61	103-4-0
5% ,,	1945-53	105-0-0
6½% ,,	1956	103-8-0

మద్రాసు రేడియో

(24-1-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు.) 7-35 గం. తెలుగులోవార్తలు. 7-45 గం. తమిళమునవార్తలు. 7-55 గం. శ్రీ సి. యస్. శ్రీనివాసరావు (మురళి) 8-25 గం. సూరిబాబు, త్యాగరాజభాగవతరు సూర్యకుమారి రికార్డులు. 8-50 గం. ఆంగ్ల వార్తలు. 9-0 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నం 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ సి. యస్. శ్రీనివాసరావు (మురళి) 2-0 గం. హైస్కూళ్లకై ప్రసారం. 2-30 గం. యం. యస్. సుబ్బులక్ష్మి, యస్. సి. వసంతకోకిలం రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. తెలుగులోవార్తలు. 2-55 గం. వాద్యసంగీతము. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం :4-0 గం. విద్యావిషయిక ప్రసారం (తెలుగు)4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. శ్రీమతి రాజం బాలసుబ్రహ్మణ్యం (వీణ గాత్రం) 5-45 గం. జంత్ర సమ్మేళనం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. వీధిపాటకుల రికార్డు. 6-20 గం. చెమ్మచెక్క (ఏ. ఐ. ఆర్. ఆర్టిస్టులు) 6-30 గం. శ్రీ కే. యస్. రామనారాయణయ్యరు (గాత్రం) 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ. (తమిళం) శ్రీ కే. యం. బాలసుబ్రహ్మణ్యం. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-30 గం. తెలుగులోవార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ కే. యస్. రామనారాయణ అయ్యరు (గాత్రం) 8-30 గం. వార్తావిశేషం.(బి. బి. సి. ప్రసారం. 8-45 గం. శ్రీమతి రాజం బాలసుబ్రహ్మణ్యం (వీణ గాత్రం)9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ఢిల్లీలోవలె హిందూస్థానీ సంగీతం. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం(తెలుగు) 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలోవలె. 9-30 గం. యూరోపియను సంగీతము. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం: 7-30 గం. సంగీతం. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. శ్రీమతి నీలాలక్ష్మి (గాత్రం) 8-20 గం. కొరానమండి పఠనం. 8-30 గం. హిందూస్థానీ రికార్డులు. 8-50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం (గాత్రం) 2-0 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. గ్రామాఫోను రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. హిందూస్థానీ పాఠం. 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. వాద్యసంగీతం. 5-15 గం. శ్రీ కే. యస్. పిచ్చప్ప (నాగస్వరం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి సీతాలక్ష్మి (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. రేడియో సెట్లలో పాలు వాటి మరమతు గూర్చి ప్రసంగం. 7-15 గం. సుబ్బులక్ష్మి రికార్డులు, 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ కే. యస్. పిచ్చప్ప (నాగస్వరం) 8-30 గం. మాట పాటెట్టి. 8-40 గం. శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం (గాత్రం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

వ్యాయామక్రీడలు:

పంజాబు విశ్వవిద్యాలయ హాకీ పందెములు

ఫైనలులో ఖాల్సాకాలేజి జట్టు గెలుచుట

లాహోరు, జనవరి 21:—

అమృతసరు ఖాల్సా కాలేజిజట్టు యీదినం సాయంత్రం, లాహోరు గవర్నమెంటు కాలేజిజట్టును 1-0 గోలుతో ఓడించి పంజాబు యూనివర్సిటీ హాకీపందెముల కడపటి ఆటను గెలిచెను. (అ. ప్రె.)

వేరుసెనగ వ్యాపారము

డా॥ గ్రిగరీగారి సలహాలు

త్వరలో ప్రభుత్వమువారు నిర్ణయము గావింతురు

న్యూఢిల్లీ, జనవరి 21:—

యుద్ధమువలన ఐరోపాఖండమునకు ఎగుమతి కాకుండ నిలిచిపోయిన వేరుసెనగలవిషయమై ఇండియా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. మదరాసు, హైదరాబాదు, తిరువాన్‌కూరు ప్రభుత్వములవారితో నిందువిషయమై చర్చించుటకు ఈ మాసప్రారంభమున ఇండియా ప్రభుత్వ ఆర్థిక సలహాదారు డు దక్షిణ ఇండియా కు ప్రత్యేకముగా పంపబడి యుండెను. ఈయన విచారించి ప్రభుత్వమువారికి నివేదిక నంపెను. పంటను తగ్గించుట, ధరలకు స్థిరత్వ మేర్పరుచుట, ఎగుమతి కాకుండ నిలువయున్న సరుకును వినియోగించుట, మున్నగు విషయములనుగూర్చి గ్రిగరీగారు సూచనలు గావించిరని తెలియుచున్నది. త్వరలో ప్రభుత్వమువారు నిర్ణయములు గావింతురని తలపబడుచున్నది. వ్యవసాయదారులకు తోడ్పడుటకై రాష్ట్రీయ ప్రభుత్వములవారును, సంస్థానప్రభుత్వముల వారును చర్యలు గైకొనుచున్నారు.

(అ. ప్రె.)

ట్రినిటీబారుపరీక్ష

ఇండియాలో జరుపుట

ఫెడరలు ప్రధాన న్యాయమూర్తి ప్రకటన

ఢిల్లీ, జనవరి 20:—

భారతీయులు కొందరు ట్రినిటీబారు పరీక్షకు అన్ని ఏరాయములను లండనులో పూర్తిచేశారుగాని యుద్ధంవల్ల వీరిప్పుడు లండనులో జరగనున్న పరీక్షకు వెళ్లడానికి వీలులేకుండావుంది.

1941 మేనెల 12వ తేదీని యీపరీక్ష లండనులో జరుగనుండి. ఆనాడేయీపరీక్ష యిండియాలో పూనాలోకూడా జరుగనుంది. పైని తెలుపబడిన భారతీయులు పూనాలో పరీక్షనియ్యవచ్చును. పూనాలో యీపరీక్షనియ్యగోరేవారు యెప్పుడు అధికారులకు తెలుపవలెనో అందు తెలుపబడునట్లు ఈలాగు ప్రకటించవలసిందని లీగలు ఎడ్యుకేషను కౌన్సిలువారు నాకువ్రాశారు."అని భారత ప్రధానన్యాయమూర్తి సర్ మారిస్ గ్వయరు గారు ప్రకటించారు. (అ. ప్రె.)

ఇండియా-జపాను విమాన టపా సర్వీసు

బాంకాకుమీదుగా పోవును

కలకత్తా, జనవరి 20:—

సింగపూరుమీదుగా జపానుకు ఇప్పుడు విమానటపా పోవుచునే యున్నది. సింగపూరు వరకు విమానంమీద పోవును. అక్కడనుండి మెట్టమార్గంగా నీటిమార్గంగా జపానుకు పోవును. ఆరహదారీమార్గం గాక బాంకాకుమీదుగా కూడా విమానటపా సర్వీసును నడిపించుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. జపానుకుగాని మంచూకోకుగాని యీరీతిగా ఉత్తరాలు పోగలవు. ఇండియా నుండి జపానుకు ఉత్తరాలు వారంరోజులలో యీరీతిగా చేరగలవు. ఉత్తరాలు పోస్టులో వేసేవారు తమకు వీలైనప్పుడు పోస్టులో వేయవచ్చును. ఏటపాకుముందుగా అందియ్యగలిగితే ఆటపాకు అందివ్వబడును.

(అ. ప్రె.)

శ్రీమహాభక్తవిజయం

ప్రథమ ద్వితీయ సంపుటాలు

దొరికేస్థలం- ఎంబారు భాష్యాచార్యులుగారు, శ్రీనిధి ప్రెస్, నంబరు 74 పెరిన్సురోడు, బెంగుళూరు కంటోనుమెంటు.

దీనిని కీ॥ శే॥ శ్రీమాన్ పరవస్తు జియ్యరు సూరిగారు రచించారు. ఒకటి రెండు సంపుటాలు గల బైండు వెల ఆరు రూపాయలు, తపాలుకూలి 14 ఆణాలు.

జయదేవు, కబీరుదాసు, తులసీదాసు, జ్ఞానదేవు, నామదేవు, అనే అయిదుగురు భక్తులచరిత్ర దీనిలో అతివిపులంగా వుంది. అతిలలితమైన తెలుగువచనంలో వ్రాశారు. నామదేవు చరిత్రయింకా పూర్తికాలేదు.

పెక్కుమంది ప్రముఖులు యీగ్రంథంపైని సదభిప్రాయా లొసగియున్నారు. మూడవ సంపుటములో నామదేవచరిత్ర శేషము, సుఖారాంచరిత్ర, భక్తబాపూజీచరిత్రఅనగా గాంధి మహాత్ముని చరిత్ర, యీమూడు వుంటవి. ధర మూడురూపాయిలు. గాంధిమహాత్ముని చరిత్రను ఎంబార్ భాష్యాచార్యులుగారు వ్రాశారు. తక్కిన చరిత్రల నన్నిటిని కీ॥ శే॥ పరవస్తు జియ్యరు సూరిగారు 50 యేళ్ల క్రితమే వ్రాశారు. సూరిగారు బెంగుళూరు సెంట్రలు కాలేజీలో తెలుగు పండితులుగా వుండు సంపుటాలుగల యీ బైండులో సుమారు నాలుగువందల యాభయి పేజీలున్నాయి. భారతభాగవత రామాయణాల సారాంశాలతో వుంది.

పిల్లలు ఈ అదనపు రక్షణ కోరెదరు

పోడిమికి వెద్ద ట్యూబు కొనుడు

కొలినాస్ (Kolynos) లో జంతువుల క్రొవ్వు లేదు. తయారుచేయునప్పుడు అది మానవ హస్తములతో స్పృశింప బడదు.

పైరోగ పిల్లలకు నోటిలోని క్రిముల ద్వారా దంతములు చెడిపోవు అపాయము ఎల్లప్పుడు ఉండును. ఈ రీతిగా జరుగకుండా మీరు రక్షణ చేకూర్చ వచ్చును. మీ పిల్లలు నిత్యము కొలినాస్‌తో (Kolynos) దంతములను తోముకొనుచుండిన శాస్త్రీయ క్రిమిసంహారి అగు ఈ టూత్ పేస్టు సునాయాసముగా శీఘ్రముగా దంతములను పరిశుభ్రపఱచుటే కాకుండా, ప్రాణాపాయకరమగు క్రిములను నిర్మూలము చేయును. కొలినాస్ (Kolynos) టూత్ పేస్టు మనోహరమైన రుచి గలది. అందుచే పిల్లలకు దీనిపై ఇష్టత సులభముగా ఏర్పడును. 323

KOLYNOS
the economical
DENTAL CREAM

అజదు పరిష్కారము

సింధు మంత్రివర్గ పరిస్థితులు

ఖాన్ బహద్దూర్ అల్లాబక్షు వివరణము

కరాచీ, జనవరి 21:—

సింధు పరిస్థితులనుగూర్చి ఆర్థికశాఖ మంత్రి ఖాన్ బహద్దూర్ అల్లాబక్షుగారు యిట్లు చెప్పిరి:—

"అజదు పరిష్కారము ప్రకారము ప్రధాన మంత్రి మీర్ బందేల్ ఖాన్ టాలోపూరుగారు ఫిబ్రవరి మధ్యభాగములో రాజీనామా నివ్వవలసియున్నది. సర్ గులామ్ హుసేన్ హిదాయతుల్లాగారు మంత్రివర్గములోని కి రావలసియున్నది. క్రొత్త ప్రధాని లీగు పార్టీమంత్రులలోనుండి నియమింపబడరాదు. తనస్థితి యేమని యడుగగా ఆయన యిట్లు చెప్పెను:—

నాప్రయత్నమువలన మాగ్రూపుమంత్రి వర్గములో ప్రవేశింపలేదు. మాగ్రూపుమంత్రి వర్గములో నుండవలెనని మౌలానా అజదు గారితో మాట్లాడినప్పుడు ముస్లిమ్‌లీగు, హిందూ షెడ్యూల్డుపార్టీవారు కొరిరి. కావున అజదు ఒడంబడిక అమలులో నుండిన యెడల తమ పార్టీ మంత్రివర్గములో నుండుగు. లేనిచో తనపార్టీగాని, ముస్లిమ్ లీగు పార్టీగాని మంత్రివర్గములో నుండదు. కాంగ్రెసు వారు యిష్టము వచ్చినట్లు చేయ స్వాతంత్ర్యము కలిగియుండుదురు. ఆపత్సమయంగూడా ప్రభుత్వమువారిని యిబ్బంది పెట్టుటకు తాము యేమియును చేయరు."

క్రిస్టమసువారములో చేసిన బహిరంగసభలో మౌలానా అజదుగారితో మాట్లాడినట్లు పూర్వము లీగు మంత్రులతో మాట్లాడియుండినని. మంత్రివర్గ పునర్నిర్మాణమువిషయమై అజదు ఒడంబడిక అమలు చేయబడునని వారు చెప్పుటచేత, ఆ విషయము కాంగ్రెసు అధ్యక్షునితో చెప్పియుండెదను. అని అల్లాబక్షుగారు చెప్పిరి. (అ. ప్రె.)

జాగ్రత్త! అనేక నకలీ రకములు బయలుదేరినవి
జేమ్సు విమ్లా నీలగిరి తైలం అతి స్వచ్ఛమైనది. సకల వ్యాధులకు. అందమైన మరమూలల సీసాలలో యుండును.
సోల్ ఏజంట్సు:—కళ్లేపల్లి కనకరాజు బ్రదర్సు, విజయనగరం.

ఆంధ్రపత్రిక
1941 సం జనవరి 22 తేది బుధవారము

25 సం॥ అనుభవ మనగా వస్తునాణ్యత
జేమ్సు భృంగామల తైలం కంట్లు అత్యుష్ణమును తొలగించి మెదడునకు మేధాశక్తినొసగును.
ఆయుర్వేదశాస్త్రానుసారముగా చేయబడినది.
సోల్ ఏజంట్సు:—కందుకూరు లక్ష్మణస్వామి, డోర్.

ఆంధ్రదేశంలో సత్యాగ్రహం

తెనాలి తాలూకా

అరెస్టులు - శిక్షలు

తెనాలి, జనవరి 21:—

20 వ తేదిన తెనాలితాలూకా ఎడ్లపల్లి వాస్తవ్యులు ము సు నూ రు అంజయ్యగారు అంగ లికు దురు గ్రామం లోను, కోచిపూడి వాస్తవ్యులు జాషె రామస్వామిగారు స్వగ్రామములోను, యడ్లపల్లి వాస్తవ్యులు శ్రీ వెలగా నాగభూషణంగారు స్వగ్రామంలోను అయితానగరపాలెం వాస్తవ్యులు కన్నెగంటి వెంకయ్యగారు స్వగ్రామమునను, రాంభొట్లపాలెం కాపరస్థులు కూచిభొట్ల రామకృష్ణయ్యగారు కొపూరు గ్రామంలోను, రాబికంపాడు వాస్తవ్యులు పమిడిముక్కల సీతారామయ్యగారు స్వగ్రామంలోను రాజాల్ల బాపయ్యగారు కూచిపూడిలోను, యుద్ధప్రతికూల కేకలు వేసి సత్యాగ్రహం మొనర్చిరి. స్థానిక పోలీసు అధికారులు వీరిని ఆయాచోట్ల అరెస్టుచేసి తెనాలి డిప్యూటీ కలెక్టరు ఆర్. డి. పాలుగారి ఎదుటను విచారణకు తెచ్చిరి.

డిప్యూటీకలెక్టరుగారు వీరినందరిని దోషులుగ నిర్ణయించి ఒక్కొక్కరికి 4 నెలలు కఠినశిక్ష విధించిరి.

15 వ తేదీ సత్యాగ్రహులకు శిక్షలు

15 వ తేదీ సత్యాగ్రహమొనర్చిన శ్రీ రావి చిన్నమ్మయ్యగారికి నన్నపనేని వెంకటరావుగారికి నుత్తికొండ రామబ్రహ్మంగారికి 6 నెలలు శిక్ష 500 రూప్యములు జరిమాన విధించిరి.

కాకుమారులో సత్యాగ్రహమొనర్చిన నల్లూరి నరసింహారిగారు, రేపల్లెలో సత్యాగ్రహమొనర్చిన పాలకుర్తి నరసయ్యగారు ఎడుకులపూడిలో సత్యాగ్రహ మొ న ర్చి న పసుపులేటి కృష్ణయ్యగారు వల్ల భాపురంలో స త్యా గ్ర హ మొనర్చిన శ్రీలంకి రెడ్డిసుబ్బరెడ్డిగారు, శేకూరులో సత్యాగ్రహమొనర్చిన వాళిరెడ్డిరామనాయుడువర్మగారు ముల్పూరులో సత్యాగ్రహమొనర్చిన ఆవుల కృష్ణయ్య, ఈపూరులో సత్యాగ్రహ మొనర్చినకొమ్మనేని సంకర్షణమహారాజుగారు నేటిదినం డిప్యూటికలెక్టరు ఆర్. డి. పాలుగారి ఎదుట హాజరుపెట్టబడిరి. మాజిస్ట్రేటుగారు విచారించి ఒక్కొక్కరికి నాలుగు నెలలు కఠినశిక్ష విధించిరి.

గుంటూరు జెయిలుకు మార్చబడిన సత్యాగ్రహులు

తెనాలిలో శిక్షింపబడిన 11 మంది సత్యాగ్రహులు గుంటూరు సబ్ జైలునకు తీసికొని పోబడిరి — 1. రావి చినమ్మయ్యగారు, 2. నన్నపనేని వెంకటరావు, 3. నల్లూరి నరసింహారిగారు, 4. పాలకుర్తి నరసయ్య, 5. డా॥ పసుపులేటి కృష్ణమూర్తి, 6. లంకిరెడ్డి సుబ్బారెడ్డి, 7. నుత్తికొండ రామబ్రహ్మం, 8. వాళిరెడ్డి రామనాయుడువర్మ, 9. గోళ్లమూడి పిచ్చయ్య, 10. ఆవుల గోపాలకృష్ణయ్య, 11. కొమ్మనేని సంకర్షణేంద్ర మహారాజుగార్లు.

శ్రీ గోళ్లమూడి పిచ్చయ్య రెండవపర్యాయం సత్యాగ్రహం అరెస్టు

తెనాలితాలూకా పల్లమూడి వాస్తవ్యులును, తాలూకాకాంగ్రెసు సభ్యులను శ్రీ గోళ్లమూడి పిచ్చయ్యగారు 17-1-41 వ తేదీ మధ్యాహ్నం 10 గంటలకు పల్లమూడి గ్రామంలో యుద్ధప్రతికూలములను వాక్యములు బల్కుచు సత్యాగ్రహము గావించిరి. పోలీసువారు అరెస్టుజేయనంపున శ్రీ పిచ్చయ్యగారు, జా గర్త మూ డి అంగలకుదురు గ్రామములలో యుద్ధప్రతికూలములను వాక్యములుబల్కుచు తెనాలిపిచ్చి, పెద్దబాగులో మరల యుద్ధప్రతికూల వాక్యములు బల్కిరి. తెనాలితాలూకా డివిజనల్ మేజిస్ట్రేటు కె. ఇ. దాస్. ఐ. సి. ఎస్. నేడు కేసును విచారించి డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టముక్రింద ముద్దాయికి 3 మాసములు కఠినశిక్ష విధించి, "సి" క్లాసు నొసంగిరి.

పైదేలు గుంటూరుకు తీసికొనిపోబడుట

బింగీపూరిగారిని, వీరితోబాటు స్థానిక సబ్ జైలులోవున్న మరి యిరువురు సత్యాగ్రహ ఖయిదీలు పి. పద్మనాభరావు (పాన్నూరు) ఎం. దక్షిణామూర్తి (చీరాల) గార్లను గూడ నేటి మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో గుంటూరు తీసికొనివెళ్లిరి. వారిని అచ్చటినుండి మరికొందరు సత్యాగ్రహఖయిదీలతో కలిసి రాజమండ్రిజైలుకు గొనిపోగల రని తెలియుచున్నది. కల్లూరు వీరయ్యగారు (జూపూడి) సత్యాగ్రహఖయిదీని గూడ నేటిరాత్రి బండిలో రాయవేలూరుజైలుకు గొనిపోగలరు. (స్వ. వి.)

జమ్మలమడుగు

విచారణలు - శిక్షలు

జమ్మలమడుగు, జనవరి 21:—

ఈ దినము జమ్మలమడుగు డిప్టి మేజిస్ట్రేటుగారు 18 వ తేదిన తాళ్ల ప్రొద్దుటూరులో సత్యాగ్రహ మొనర్చిన శ్రీ కె. నాగరాజారెడ్డి (జి॥ కాం॥ సంఘము)గారిని, 19-1-41 వ తేది రత్నాపురమున సత్యాగ్రహ మొనర్చిన శ్రీ యం. సి. నరసింహారెడ్డిగారిని, 20-1-41 వ తేదిన వేములలో సత్యాగ్రహ మొనర్చిన శ్రీ అ॥ నారాయణరెడ్డిగారిని విచారించి ఇండియా రక్షణ చట్టము సెక్షను 38 (5) క్రింద వక్కొక్కరికి అయిదేసి మాసముల కఠినశిక్ష విధించి సి. క్లాసు నిచ్చిరి. శ్రీ నాగరాజారెడ్డిగారికి మాత్రము రూ 50 లు జరిమానా విధించిరి.

19 వ తేది ప్రొద్దుటూరులో సత్యాగ్రహ మొనర్చిన ఎద్దుల వెంకటనారాయణరెడ్డిని 22 వ తేది కొండాపురమున విచారించెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

తాలూకాలో సత్యాగ్రహము

శ్రీ కె. పి. నరసింహులు శెట్టిగారు యీ ది నం ఉమ్మారెడ్డి పల్లెయందు సత్యాగ్రహమొనర్చి ముద్దునూరు సబ్ యిన్‌స్పెక్టరు రామారావుగారిచే అరెస్టుచేయబడిరి. (స్వ. వి.)

గుంటూరు

అనఘాత్రిపురసుందరరావుగారు

గుంటూరు, జనవరి 21:—

ఈ ఉదయం బ్రాడీపేటలో లాయరు మేడవద్ద గుంటూరు పట్టణ కాంగ్రెసు సంఘము యొక్క ఆనరరీ మేనేజరుగారయిన అనఘాత్రిపురసుందరరావుగారు సత్యాగ్రహము చేసిరి. వారిని వెంటనే పోలీసువారు అరెస్టుచేసిరి. సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటుగారు ఈ సాయంత్రం విచారించి 2 నెలలు కఠినశిక్షయు రు 50 జరిమానా విధించిరి. జరిమానా చెల్లించనిచో మరియొక నెల అనుభవించవలసియుండును. ముద్దాయికి సి. క్లాసు ఇవ్వబడెను.

గుడివాడ

మాగంటి అంకినీడుగారు

గుడివాడ, జనవరి 21:—

గుడివాడ తాలూకా తమిరిశ వాస్తవ్యులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సభ్యులునగు శ్రీ మాగంటి అంకినీడు చౌదరిగారు నేటి ఉదయం తమిరిశగ్రామంలో సత్యాగ్రహ మొనర్చుటచే వెంటనే అరెస్టు చేయబడి యిచ్చటికి తీసుకొని రాబడిరి. నేడు విచారణ జరగలేదు. (స్వ. వి.)

దివి తాలూకా సత్యాగ్రహికి శిక్షలు

బందరు, జనవరి 21:—

దివి తాలూకా చల్లపల్లి గ్రామములో శ్రీ ఏలేశ్వరపు కృష్ణమూర్తిగారు సత్యాగ్రహము చేయగా పోలీసువారిచే అరెస్టు చేయబడి బందరులో సబుడివిజనల్ మేజిస్ట్రేటుగారివల్ల విచారింపబడి యిండియా డిఫెన్సు నట్టముక్రింద మూడునెలలు కఠిన శిక్ష, జరిమానారు 50/-లు, జరిమానా కట్టని ఎడల 15 రోజులు శిక్ష "సి" క్లాసులో చేర్చబడెను. (స్వ. వి.)

అమ్మనబ్రోలు సత్యాగ్రహికి శిక్ష

బంగోలు, జనవరి 21:—

అమ్మనబ్రోలులో నిన్నటిరోజు ఉదయము పేక్ బింగీపూరిగారు సత్యాగ్రహము జరిపిరి. బంగోలు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. నరసింహస్వామయ్యగారు అమ్మనబ్రోలు జెల్లి పై సత్యాగ్రహిని అరెస్టుగావించి విచారణనిమిత్తము యిచ్చటికి తీసికొనివచ్చిరి. బాయింటుమేజిస్ట్రేటు కె. ఇ. దాస్. ఐ. సి. ఎస్. నేడు కేసును విచారించి డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టముక్రింద ముద్దాయికి 3 మాసములు కఠినశిక్ష విధించి, "సి" క్లాసు నొసంగిరి.

పైదేలు గుంటూరుకు తీసికొనిపోబడుట

బింగీపూరిగారిని, వీరితోబాటు స్థానిక సబ్ జైలులోవున్న మరి యిరువురు సత్యాగ్రహ ఖయిదీలు పి. పద్మనాభరావు (పాన్నూరు) ఎం. దక్షిణామూర్తి (చీరాల) గార్లను గూడ నేటి మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో గుంటూరు తీసికొనివెళ్లిరి. వారిని అచ్చటినుండి మరికొందరు సత్యాగ్రహఖయిదీలతో కలిసి రాజమండ్రిజైలుకు గొనిపోగల రని తెలియుచున్నది. కల్లూరు వీరయ్యగారు (జూపూడి) సత్యాగ్రహఖయిదీని గూడ నేటిరాత్రి బండిలో రాయవేలూరుజైలుకు గొనిపోగలరు. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

శ్రీ ఏ. ఆర్. అయ్యంగారు

రాజమహేంద్రవరము, జనవరి 21:—

రాజమహేంద్రవరవాస్తవ్యులగు శ్రీ ఏ. ఆర్. అయ్యంగారు నేటి ఉదయము 9 గంటలకు హాలుచౌకులో సత్యాగ్రహ మొనరించిరి. పోలీసువారు వీరిని యెరస్టుచేసి జాయింటు మేజస్ట్రేటుగారి యెదుట హాజరుపెట్టిరి. ఇండియా రక్షణచట్టము రూల్సు క్రింద ముద్దాయి దోషియని మేజస్ట్రేటుగారు నిర్ణయించి 3 మాసముల కఠినశిక్షను విధించిరి. సి. క్లాసు యిచ్చిరి. మధ్యాహ్నము ప్యాసింజరులో రాయవెల్లూరు జయిలునకు తీసికొని వెళ్లిరి.

శ్రీ సాక్షి సత్యనారాయణమూర్తిగారు

రాజమహేంద్రవరము, జనవరి 21:—

ద్రాక్షారామ వాస్తవులగు శ్రీ సాక్షి సత్యనారాయణమూర్తిగారు నేటి ఉదయము ద్రాక్షారామగ్రామములో సత్యాగ్రహ మొనరించిరి. పోలీసువారు వారిని అరస్టుచేసినేటి మధ్యాహ్నము 3 గంటలకు రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారి ఎదుట హాజరు పెట్టిరి. ఇండియాచట్టము రూల్సుక్రింద ముద్దాయి దోషియని మేజస్ట్రేటుగారు అభిప్రాయపడి 4 మాసముల కఠినశిక్షను విధించిరి.

తణుకు

శ్రీమాన్ రామానుజాచార్యులు

తణుకు, జనవరి 21:—

తణుకు గ్రామానికి సమీపంలో తీపర్రు గ్రామ వాస్తవ్యులయిన శ్రీ రామానుజాచార్యులుగారు తమ స్వగ్రామంలో నిన్నటి రోజున సత్యాగ్రహం జరిపినారు. వెంటనే తణుకు స్టేషను సబు యిన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసి అత్తిలి గ్రామంలో మకాం చేస్తూన్న శ్రీ నర్సాపురం సబు కలెక్టరుగారివద్ద హాజరుపెట్టిరి. శ్రీ కలెక్టరుగారు విచారించి ఆచార్యులుగారికి ఆరువారములు కఠినశిక్షను విధిస్తూ "సి" క్లాసు నివ్వవలసినదిగా సిఫార్సు చేసినారు.

ఆచార్యులుగారు సుమారు పది సంవత్సరముల నుండి వేరుశనగకాయలు కొబ్బరికాయలు మున్నగు సాత్విక ఆహారమునే పుచ్చుకొంటూన్నామనియూ, అట్టి ఆహారమునే తాము జయిలులో ఉన్నంతకాలము యిప్పించవలసినట్లు కోరిరి. శ్రీ కలెక్టరు అట్టి ఆహారమునే యివ్వవలసినట్లు తాము కూడా వీలయినంతవరకు శిఫార్సు చేస్తామనిరి. (స్వ. వి)

దివితాలూకా సత్యాగ్రహులు

బందరు, జనవరి 20:—

దివి తాలూకాలో యీ రో జు న శ్రీ వేములపల్లి నాగయ్యగారు అవనిగడ్డలోను, శ్రీ మోదుకూరి రామారావుగారు రామచంద్రపురంలోను యుద్ధప్రతికూల కేకలు వేసి సత్యాగ్రహము చేయగా పోలీసువారు అరెస్టుచేసి బందరుకు ఈ రోజున తీసుకొని వచ్చి బందరు సబు డివిజనల్ మేజస్ట్రేటు గారివద్ద హాజరుపెట్టిరి. మేజస్ట్రేటు శ్రీ నాగయ్యగారికి మూడుమాసములు కఠినశిక్షను, రూ 200/- లు జరిమానా యివ్వని ఎడల 2 మాసములు కఠినశిక్ష, శ్రీ రామారావుగారికి మూడుమాసములు కఠినశిక్ష రూ50/- లు జరిమానా, జరిమానా యివ్వని ఎడల 15 రోజులు జైలును విధించిరి. వీరిద్దరిని "సి" క్లాసులో వేరే. రాయవేలూరుజైలుకు యీ సాయంత్రము జైలుకు పంపిరి. (స్వ. వి)

సత్యాగ్రహ ఖైదీలమార్పు

ఏలూరు, జనవరి 20:—

నేటిఉదయం పెదవేగిలో అరెస్టుచేయబడి శిక్షింపబడిన శ్రీ వేతే నారాయణరావుగారిని ఏలూరు సబుజైలులోనే యుంచియున్నారు. వీరినిన్ని, కొమ్మారెడ్డి సత్యనారాయణ పర ప్రసాదరావుగారినిన్నీ, పుత్రవారం ఆలీపూరు జైలుపన్న, 4 నెలలు మాత్రమే శిక్షింపబడిన ప్రియుతులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ, వల్లభనేని కోటేశ్వరరావుగార్లకు బుధవారంనాడు రాజమండ్రికిన్ని తీసుకొని వెళ్లెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

ఎ. నారాయణరెడ్డిగారు

కడప, జనవరి 21:—

నిన్నటిదినం వేముల గ్రామంలో ఎ. నారాయణరెడ్డిగారు సత్యాగ్రహ మొనర్చి అరెస్టు కాబడిరి. వీరు పులివెందల సబ్ జెయిలులో నుంచబడిరి. (స్వ. వి.)

కదిరి తాలూకా

3 వ సత్యాగ్రహి

కదిరి, జనవరి 21:—

జనవరి 20 వ తేదిన కుటింగుళ్ళ పై. నారాయణరెడ్డిగారు కదిరికి 15 మైళ్ల దూరమునన్నున్న తెలపుల గ్రామంలో మధ్యాహ్నము 3 గంటలకు సత్యాగ్రహ మొనర్చిరి. (ఒ. వి.)

మిల్లు యజమాని సత్యాగ్రహం

నాల్గునెలలు శిక్ష - 400 జరిమానా

తాడేపల్లిగూడెం, జనవరి 21:—

మిల్లుయజమాని పెసల సత్యనారాయణగారు యివ్వాళ పెంటపాడులో సత్యాగ్రహంచేయగా అరెస్టుచేసిరి. సబ్‌డివిజనలు మేజస్ట్రేటు 4 నెలలు కఠినశిక్షను, 400 రూపాయల జరిమానాను తప్పితే 4 నెలలు శిక్షను విధించిరి. బి. క్లాసు యిచ్చిరి. పెంటపాడు దుకాణాలు, తాడేపల్లిగూడెం మిల్లులు యివ్వాళ మూసివేసిరి.

శ్రీ గొట్టుముక్కల అప్పలరాజు

పాలకోడేరు వాస్తవ్యులు శ్రీ గొట్టుముక్కల అప్పలరాజుగారికి గూడ యీ రోజు నే సబ్ డివిజనలు మేజస్ట్రేటుగారు 6 నెలల కఠినశిక్ష 300 రూపాయల జరిమానా తప్పితే మరి మూడుమాసాలు కఠినశిక్ష విధించుచు తీర్పు చెప్పిరి. 'బి' క్లాసు యిచ్చిరి.

శ్రీ గొట్టుముక్కల సత్యనారాయణ రాజుగారు

వేంపాడు వాస్తవ్యులు శ్రీ గొట్టుముక్కల సత్యనారాయణరాజుగారికి ఆరునెల్లు కఠినశిక్ష, 50 రూపాయలు జరిమానా, యివ్వకుంటే మరియొకమాసములు కఠినశిక్ష విధించిరి. 'సి' క్లాసుయిచ్చిరి. (స్వ వి.)

నూజివీడులో సత్యాగ్రహము

15 దినాలు శిక్ష 5 రూపాయలు జరిమాన విధింపబడుట

నూజివీడు, జనవరి 21:—

నూజివీడు తాలూకాలో శ్రీ పల్లగాని గోపాలస్వామిగా రను ఇరువదేండ్ల యువకుడు 20 తేదీ ఉదయము నూజివీడు పెద్ద బజారు కూడలిలో సత్యాగ్రహముచేసిరి. నూజివీడు పోలీసు సబుఇన్స్పెక్టరుగారు సపరివారముగా వచ్చి శ్రీ గోపాలస్వామిగారిని అరెస్టుచేసిరి.

నూజివీడు సబుడివిజనలు మేజస్ట్రేటు జనాబ్ మహమ్మద్ హిమాయుతుల్లా ఖురాకీసాహెబు బహదూర్ బి.ఏ. (ఆనర్సు) గారి యెదుటకు ఈ సత్యాగ్రహి వెంటనే విచారణకు గొనిపోబడెను. వారు నేరము విచారించి డిఫెన్సు ఆఫ్ ఇండియారూలు 38 (5) క్రింద 15 రోజులు శిక్షయు, 5 రూపాయల జరిమానాయు, అది చెల్లింపనిచో మరి అయిదురోజుల శిక్షయు విధించిరి.

మాజిస్ట్రేటుగారు తీర్పుచెప్పుచు నిందితుడు 20 సంవత్సరముల బాలుడనియు, ఇట్టి వారిని సత్యాగ్రహ మొనర్చనియమించుచున్నదనియు, ఇతడు అపరాధి కాడనియు, ఇతనిని ఇందులకు ప్రోత్సహించినవారిదే నేరమనియు చెప్పిరి.

శిక్షాకాలము నెలకు మించకపోవుటచే శ్రీ గోపాలస్వామిగారు నూజివీడు సబుజైలులోనే యుంచబడిరి. (స్వ. వి.)

అమలాపురం సత్యాగ్రహులకు శిక్ష

అమలాపురం, జనవరి 21:—

శివకోడు వాస్తవ్యులైన శ్రీ నున్నా నారాయణరావుగారు రాజపోలులోను, క్రాపిచింతలపూడి వాస్తవ్యులయిన రామానుజం చిరంజీవిదాసుగారు వారి స్వగ్రామమందును నిన్నటిరోజున సత్యాగ్రహము చేయగా వారిని పోలీసువారు పట్టి ఇచటి డివిజనల్ మేజిస్ట్రేటుగారివద్దకు తీసుకు వచ్చిరి. వారు రుభయులును వారినేరములను ఒప్పుకొనగా వారికి యీదిగువశిక్షలు విధింపబడెను. శ్రీ నారాయణరావుగారికి 6మాసములు కఠినశిక్షయు రు800లు జరిమానాయున్ను, లేనిచో మరియొక 3 మాసములు కఠినశిక్షయు, బి. క్లాసునున్ను, చిరంజీవిదాసుగారికి 2 మాసములు కఠినశిక్షయు, రు100లు జరిమానాయు, లేనిచో మరియొక 2 మాసములు కఠినశిక్షయు, సి. క్లాసునున్ను విధించబడెను. నారాయణరావుగారిని 25 తారీకువరకు యిచ్చటి సబుజైలులోనే యుంచి, తరువాత పైకి తీసుకువెళ్లెదరని తెలియుచున్నది. దాసుగారిని రాజమండ్రి తీసుకొనివెళ్లిరి.

కడపజిల్లా

డి. చెంచురామరాజుగారు

ఉన్నగట్టుపోడు, జనవరి 21:—

యీదినం వుదయం శ్రీ డి. చెంచురామరాజుగారు, యీ గ్రామములో సత్యాగ్రహముచేసిరి.

కోడూరు సబ్-ఇన్‌స్పెక్టరువారు అరెస్టుచేసి రాజంపేట సబ్‌కలెక్టరుగారివద్దకు తీసుకొనిపోయిరి. సబ్‌కలెక్టరువారు శ్రీ డి. చెంచురామరాజుగారికి 9 మాసములు కఠినశిక్ష సి. క్లాసు యొసంగిరి. (ఒ. వి.)

బీహారు, ఆసాములనుండి సత్యాగ్రహుల రెండవ పట్టిక

గాంధిజీ అనుమతికై పంపబడుట

ఆసాంలో ఒక సత్యాగ్రహిని పోలీసు అరెస్టుచేయలేదు

వర్ధా, జనవరి 21:—

400 మంది సత్యాగ్రహుల పేర్లుగల పట్టిక మహాత్మా గాంధిగారి అనుమతికై బీహారునుండి పంపబడెను. ఈ జాబితాను గాంధీజీ ఆలోచించుచున్నాడు.

డా॥ రాజేంద్రప్రసాద్‌గారు యీదినం మధ్యాహ్నం మహాత్మా గాంధిగారితో మాట్లాడారు.

ఆసామునుండి రెండవజాబితా

సిబ్సాగరు, (ఆసాము) జనవరి 21:—

సిబ్సాగరు జిల్లా కాంగ్రెసు కమిటీచే పంపబడ్డ 88 సత్యాగ్రహుల పేర్లుగల పట్టిక మహాత్ముని అనుమతి బడసినందున, యిపుడు రెండవ జాబితా గాంధిగారి అనుమతికై పంపబడినది.

సత్యాగ్రహానేరము చేసిన శ్రీ శశిధర్ పూకన్, శ్రీ సుచంద్ గోగాయి, శ్రీ ఆదిరామ బారువాగార్లకు కోర్టు ముగిసే వరకు శిక్ష విధింపబడెను.

ఏ. ఐ. సి. సి. సభ్యుని అరెస్టు చేయక పోవుట

బెంగాలు ఏ. ఐ. సి. సి. సభ్యుడు శ్రీ సీతారామ సాస్త్రీయూగారు నిన్న నేడు, కమరపోలు, నెయపారా, రామరామపూరు గ్రామాల్లో సత్యాగ్రహం సాగించారు. వీరిక ప్రతిరోజు యీలాగే సత్యాగ్రహం చేస్తారు.

వినోబా భావే

ఈవాళ ప్రొద్దున అరెస్టు చేయబడిరి

వార్ధాగంజ్, జనవరి 22:—

వార్ధాజిల్లాలో యుద్ధప్రతికూల ప్రసంగాలు చేస్తుండిన మహాత్మాగాంధిగారి మొదటి సత్యాగ్రహి శ్రీ వినోబాభావే గారివేళ ప్రొద్దున 6-30 గం వర్ధాకు 20 మైళ్ల దూరమునన్నున్న లోనిగ్రామంలో అరెస్టు చేయబడ్డారు. (యు. ప్రె.)

స్థానికసంస్థలలో కాంగ్రెసువాదు లుండవలెను

గాంధీజీకి విన్నపం

పాట్నా, జనవరి 21:—

స్థానికసంస్థలలోని కాంగ్రెసు సభ్యులు రాజీనామాలుపెట్టుటమందిది కాదని న్నీ, కాంగ్రెసువాదులకు యే సంస్థలలో అధిక సంఖ్యాకబలమున్నదో అట్టిస్థలాల్లో వారు తమ ఉద్యోగములు వదలు కోరాదని న్నీ కోరుచూ బీహారు రాష్ట్రీయ మునిసిపలు సంఘం ఒక విన్నపాన్ని గాంధీజీకి అందజేసినట్లు తెలుస్తున్నది.

బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు సభ్యుల అరెస్టు

బొంబాయి, జనవరి 22:—

బొంబాయి రాష్ట్ర కాంగ్రెసుసభ్యులు శ్రీ కాశీప్రసాద్ సింగు, శ్రీ జగదేవ శర్మాగార్లు యీవాళ ఉదయం దేశరక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడ్డారు. వారీవాళ సాయంత్రం సత్యాగ్రహం చేయవలసి యుండిరి.

శ్రీ ఎ. చిదంబరరెడ్డి జరిమానా వసూలు చేయబడుట

పెనుకొండ, జనవరి 20:—

శ్రీ ఎ. చిదంబరరెడ్డిగారు యీ నెల 6 వ తేదీ సత్యాగ్రహము చేసినందున, 9 నెలలు కఠినశిక్షయు, 500 రూ॥ లు జరిమానాయున్ను, జరిమానా చెల్లించని యెడల మరి 2 నెలలు కఠినశిక్ష యని తీర్పు చెప్పబడి యుండెను. సదరి జరిమానా మొత్తము వసూలు చేయుటకు బుక్కపట్టణము పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారు, పెడపల్లి గ్రామమునకు నిన్నటిదినం వెళ్లి జరిమానా వారంటు చూపి, మొత్తము యివ్వుమని అడుగగా, శ్రీ చిదంబర రెడ్డిగారి బావ అన శ్రీ యం. సి. నరసింహారెడ్డిగారు జరిమానా మొత్తము 500 రూ॥ లు యిచ్చిరి. (స్వ. వి.)

గెలవండి! గెలవండి!!

రూ 20,000 లు బహుమానాలు!

యీ. కంపెనీ గవర్నమెంటులో రిజిష్టరు అయినది. రిజిష్టర్డు నెం. 374

గ్యారంటి ప్రైజులు. పోటీ నెం. 13

నీలుచేసిన ఆన్సరు మద్రాసు ఏషియాటిక్ బ్యాంకు లిమిటెడ్‌లో వుంచితిమి. నీలు ఆన్సరుతో సరిగా పంపిన ప్రతి ఆన్సరుకు రు 600 లు ప్రయిజా యివ్వబడును. నీలు ఆన్సరు బ్యాంకు మేనేజరుగారి సమక్షమున విప్పబడును.

గ్యారంటి ప్రైజులు. పోటీ నెం. 13

బహుమతులు :-రు 12,000 లు మా నీలుఆన్సరుతో సరిగా పంపినవారికి రు 5000 లు మా నీలుఆన్సరుతో 2 వరుసలు రైటుగావున్నవారికి, రు 1,500లు మా నీలు ఆన్సరుతో 1 వరుస రైటుగా వున్నవారికి, రు 500 లు హెచ్చు ఆన్సర్లు పంపినవారికిన్నీ యివ్వబడును.

82

నెం. 12 నీలు ఆన్సరు.

20	25	15	18
19	14	24	21
26	23	17	12
13	16	22	27

ప్రవేశరుసుము 2 చతురములకు రూపాయి
మొగింపుదినము 31-1-41 ఫలితములు 10-2-41.

ఈచతురములో 18 మొదలు 28 వరకుగల సంఖ్యలు వాడి, అడ్డము, నిలవు, మూలగాను వేసి కూడినచో 82 మొత్తం రావలెను. ఒకసారి వేసినసంఖ్య తిరిగి వేయరాదు. తెల్ల కాగితముమీద తొన్ని చతురములయినను వేసి పంపుకోవచ్చును. 2 చతురములకు ప్రవేశ రుసుము రు 1-0-0 చొ॥ మనియార్డరుద్వారా పంపి అట్లు కట్టిన మనియార్డరు రశీదు చతురములతో పంపవలెను. ప్రవేశ రుసుములనుబట్టి బహుమానములు మార్చబడును. ప్రయిజు లిస్టుకొరకు అణాకానికవరు పంపవలెను. ఈచతురములు 8.వేసి రు 3 లకు, 8 పైన చతురము 1-8 0-6-0 లు చొ॥ ఎన్నియయినా పంపుకోవచ్చును. సొమ్ము పంపకుండా చతురములు పంపినయెడల అవి కేన్సల్ చేయబడును. ముగింపురోజున కూడా మీ వూరిలో సొమ్ము M O చేసి చతురములు పంపుకోవచ్చును.

ఈ కాంపిటీషనుకు సంబంధించిన అన్ని విషయాలకు మేనేజరుగారి నిర్ధారణే కడపటిది.

ఆన్సర్లు మనిఆర్డర్లు ఈక్రింది అడ్రసుకు పంపండి.

Manager,
THE INDIAN DISTRIBUTING CO., (A. P.)
9, Francis Joseph St., G. T. MADRAS.

ఆర్. వెంకటప్పగారికి శిక్ష

3 నెలలు 250 రూపాయలు జరిమానా

మదరాసు, జనవరి 22:—

ఆర్. వెంకటప్పగారికేసు నిన్న ప్రధాన మేజిస్ట్రేటు అబ్బాసాలిగారు విచారించి నేటికి వాయిదావేసిరి. ఇట్లువాయిదా వేయుటకు సత్యాగ్రహం కేసులలో యిదే మొదటిది.

ప్రాసిక్యూషను తరపున ఇన్‌స్పెక్టరు సయ్యదుగారు నేరము తెల్పుచు తొలిరోజు సాయంత్రం వెంకటప్పగారుమైలాపూరునీచిలో 50మంది ఎదురుగ ముందు తెలుపగన, తరువాత ఇంగ్లీషున యుద్ధప్రతికూలంకేకలు వేసెననియు, అందుచే ఇండియా రక్షణనిబంధనలప్రకారం అరెస్టుచేసితిననియు చెప్పి వారు మదరాసు జిల్లాకాంగ్రెసుసంఘం కోశాధికారియనియు ఆంధ్రమహాసభ ఆర్గనైజరుగ నెలకురూ 75లు జీతం యిస్తున్నారనియు, మైలాపూరు తెలుగు స్కూలు కార్యదర్శియనియు తెలిపిరి.

మేజిస్ట్రేటుగారు 38 (5) 34 (6) కె, 38 ఎ, నిబంధనల ప్రకారం నేరంమోపి, నేరమంగీకరింతురా యని ముద్దాయి నడుగ అంగీకరించుటకుగాని నిరాకరించుటకుగాని ఒప్పుకోలేదు. 'కోర్టులో పాల్గొనవనెను. అందుచే కేసు నేటికి వాయిదావేసిరి.

నేడు మరల విచారించి ముద్దాయి అదే అభిప్రాయంతో నున్నందున 3 నెలల కఠినశిక్ష రూ 250 జరిమానా యివ్వనిచో మరి 3 నెలలు జైదువిధించిరి.

త్యాగరాయ పిళ్లెగారు

త్యాగరాయపిళ్లెగారు (69 సం॥ లు) సత్యాగ్రహం చేసినందుకు విచారింపబడిరి. వాజ్మూలం ఒసంగుచు, బ్రిటిషువారి పరిపాలనలో తాము అశక్తులమైతిమి, స్వతంత్రంగా ఉప్పుచేసుకొనుటకు వీలులేదని చెప్పి, బ్రిటిషు లా ప్రకారం నేరం చేసినట్లు అంగీకరించిరి. వీరికిని 3 నెలలు విడిజైదు, రూ 250 జరిమానా యివ్వనిచో మరి 3 నెలలు శిక్షవిధించిరి బి. తరగతి నొసంగిరి.

త్రిపురసుందరిఅమ్మాళు

శ్రీమతి త్రిపురసుందరి అమ్మాళు గారు (టి. జి. లక్ష్మణస్వామి, కార్పొరేషను కౌన్సిలరు భార్య) నింతాద్రిపేటలో దేవాలయం ఎదుట సత్యాగ్రహ మొనరించినందుకు 3 నెలలు విడిజైదు, విధించిరి.

ఎన్. సుబ్రహ్మణ్యంగారు, (ఆంధ్ర) తిరువళ్ళేశ్వరం పేటలో నేడుదయం 8 గంటలకు సత్యాగ్రహ మొనరించినందున 6 నెలలు కఠినశిక్ష, బి. తరగతి ఒసంగబడిరి.

పి. కృష్ణమూర్తిగారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘం కార్యాలయోద్యోగి నేడు సాయంకాలం 5 గంటలకు పీపిల్సుపార్కునందు, ఆంధ్రసభ చేరువను సత్యాగ్రహ మొనరించిరి,

బి. లక్ష్మీనారాయణగారు, మైలాపూరు తెలుగు పాఠశాలలో అదివరకు ఉపాధ్యాయులు, వినయాశ్రమం సభ్యులు 24 తే. 9-30 గం మైలాపూరు లజ్జుజంక్షనులో సత్యాగ్రహం చేయుదురు. 15 నిముషములు ముందుగ నూలువడకుదు అచట నుందురు.

సహజమైన ఖనిజములు లోపించుటచే
మీరు చిక్కుచున్నట్లు
బలహీనతగాను, అలసినట్లు ఉందురు.
ప్రకృతి, మీకు సప్లయిచేయుచున్న ముఖ్యమైన ఖనిజములు మరియు విటమిన్సు మీ శరీరములో త్వరగా ఉపయోగింపబడుచున్నవి. మరియు మీరు నీరసముగాను చిక్కినట్లు, మరియు అలసినట్లు యుండినచో వాటిని